
# వెలమ వైజయంతి

సంపుటి : 32 సంచిక : 8 నవంబర్ 2021 - ఫిబ్రవరి 2022 వెల : రూ.5/-



జననం : 27.11.1938

మరణం : 15.11.2021


## కీర్తిశేషులు
## తిరుపతి పోతన్‌రావు గారు



శ్రీ తానిపర్తి
భానుప్రసాద్‌రావు గారు
ఎమ్మెల్సీ



శ్రీమతి కల్వకుంట్ల
కవిత గారు
ఎమ్మెల్సీ



శ్రీ తక్కళ్లపల్లి
రవీందర్‌రావు గారు
ఎమ్మెల్సీ

# IN LOVING MEMORY

## 25th Vardhanthi



**Sri Kalvakuntla Anantha Laxmikantha Rao** B.com., L.L.B.

Special Public Prosecutor & Legal Adviser (ACB) Retd.

(D.O.B.: 25-06-1932 D.O.B.: 28-01-1997)

*Unflinching in your principles*
*Untiring in your devotion to work*
*Uncompromising in your ideals*
*You stood tall in the world of achievers*
*Caring loving father your memory will live on forever*

**Professor Kalvakuntla Jeevan Rao & Family Members**
KALVAKUNTLA
Villa 12 A, Giridhari Villa Onyx, Kismatpur,
Rajendranagar, Hyderabad - 500 086
9652596105 / 9948043048 / 040-29888277

Email : allindiavelamaassociation@gmail.com/ allindiavelamaassociation@yahoo.in
Website : www.aiva.org.in

సంపుటి : 32 సంచిక : 8 నవంబర్ 2021 - ఫిబ్రవరి 2022


## సంపాదక మండలి

| | | |
|---|---|---|
| శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు | : ప్రధాన కార్యదర్శి | 9581781234 |
| శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | : కో-ఆర్డినేటర్ | 9394546767 |
| శ్రీ జువ్వాడి అశోక్‌కుమార్ రావు | : కన్వీనర్ | 8341658311 |
| శ్రీ అర్రాడి దివాకర్ రావు | : ఎడిటర్ | 9391372407 |
| శ్రీ బోయినపల్లి ఆనంద్ రావు | : సభ్యులు | 9440927917 |

## కార్యాచరణ కమిటీ

| | |
|---|---|
| శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ఎమ్మెల్సీ | : అధ్యక్షులు |
| శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ గోన రవీందర్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు | : ప్రధాన కార్యదర్శి |
| శ్రీ తన్నీరు బాపు రావు | : కోశాధికారి |
| శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీమతి పుల్లూరు పద్మ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ చల్మెడ లక్ష్మీనర్సింహా రావు | : మాజీ అధ్యక్షులు |

## కార్యవర్గ సభ్యులు

1. శ్రీ రామడుగు సీతారామా రావు
2. శ్రీ వడ్డేపల్లి కొండల్ రావు
3. శ్రీ సురభి రవీందర్ రావు
4. శ్రీ మణికొండ కేశవ రావు
5. శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావు
6. శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు
7. శ్రీ సురభి చలపతి రావు
8. శ్రీమతి పొనుగోటి జ్యోతి
9. శ్రీమతి కోట్ల వీణ
10. శ్రీ పీచర రామ్మోహన్ రావు
11. శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు
12. శ్రీ బల్మూరి ఆనంద్ రావు
13. శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు
14. శ్రీ చీటి అశోక్ రావు
15. శ్రీ కొత్త భూపతి రావు
16. శ్రీ అయిలేని నర్సింహా రావు
17. శ్రీమతి గోన శ్రీలత
18. శ్రీ పుల్లయ్యగారి జలపతి రావు



### ఈ పత్రికలో వ్యాపార ప్రకటనల రేట్లు :

**వెనుక కవర్ :** రూ. 9,450/1; 2,3 **లోపలి కవర్లు:** రూ. 7,350/1;
**సెంటర్ పేజీలు 4 పేజీలు :** రూ. 16,800/-: (సెంటర్ పిన్నింగ్ ప్రకటనకు తప్పకుండా 4 పేజీలు బుక్ చేసుకోవాలి)
**లోపలి 1 పేజీ :** రూ. 4,200/-: **అరపేజీ :** రూ. 2,100/-;
**పావుపేజీ :** రూ. 1050/-; జిఎస్‌టి 5%తో కలుపుకొని.



### ముద్రణ మరియు ప్రచురణ కర్త

అఖిల భారత వెలమ సంఘం, రిజిస్టర్డ్ నెం. 367/74, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029 వారి కొరకు మరియు వారి తరపున ప్రధాన కార్యదర్శి ఈ 'వెలమ వైజయంతి' సంచికను ముద్రించారు మరియు ప్రచురించారు.

**ముద్రించిన వారు : సూర్యా గ్రాఫిక్స్**, హైదరాబాద్
ఫోన్ : 9849022838, 040-2760 3339

**చిరునామా : 'వెలమ వైజయంతి'**
అఖిల భారత వెలమ సంఘం, 3-6-432, హిమాయత్‌నగర్, హైదరాబాద్-29. ఫోన్ : 040-27637694


## విషయ సూచిక


| | |
|---|---|
| అధ్యక్షుల వారి అభిలాష | 4 |
| కార్యదర్శి గారి ఆకాంక్ష | 5 |
| శ్రీ తిరుపతి పోతన్‌రావు గారి పరమపదము | 6 |
| జీవన గమనంలో... | 7 |
| శాసనమండలికి మూడవసారి ఎన్నికైన శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారు | 9 |
| కల్వకుంట్ల కవిత గారి విజయ యాత్ర | 12 |
| మన వెలమ బిడ్డ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు | 16 |
| కావేటి లా ఫరమ్ | 19 |
| డా॥ అమరేందర్ రావు గారికి గౌరవ పురస్కారం | 21 |
| కీ॥శే॥ చింతలపల్లి రాఘవరావు గారి వర్ధంతి | 22 |
| శ్రీమతి రంజితా రావు కాట్రగడ్డ | 22 |
| పోలాడికి ఘన సన్మానం | 23 |
| వెలమ మైత్రీ సంఘం నూతన క్యాలండర్ ఆవిష్కరణ. | 23 |
| యాదిలో సిబ్బాడి లక్ష్మీదేవి-మాధవరావు దంపతులు | 25 |
| పారేపల్లి కమలాదేవి పరమపదం | 29 |
| సాహితీ సేవలో జువ్వాడి నర్సమ్మ-యశ్వంతరావు ఫౌండేషన్ | 30 |
| కాకులమర్రి శ్రావ్య ; 'గన్నమనేని సంజన' | 33 |
| చీటి వంశము వారి ఆత్మీయ కలయిక | 34 |
| ఐవా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు | 35 |
| రాజన్న సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలి | 37 |
| పోతుగల్ ట్రెడిషనల్ & హెరిటేజ్ స్వీట్స్ | 38 |
| వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా | 43 |
| అసాధ్యాలను సుసాధ్యం చేసే మానసిక శక్తి ఇదే! | 46 |
| చిన్న వయసులో పెద్ద సంపాదనతో సాయిహర్ష | 47 |
| 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు | 48 |
| విదేశీ చదువుల కొరకు i2ofever సంస్థ | 49 |
| గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ జన్మదినం | 51 |
| పద్మనాయక సంక్షేమ మండలి, మంచిర్యాల | 52 |
| వివిఎన్ఆర్ వృద్ధాశ్రమానికి విరాళం | 54 |
| పాటిమీది జగన్ మోహన్‌రావు | 54 |
| సిమ్స్(శారదాంబ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) | 55 |
| బడి బాగుకు 3 లక్షల విరాళం | 56 |
| 'డల్లాస్ వెలమ కమ్యూనిటీ' దసరా వేడుకలు | 57 |
| వెలమ సంఘం మహబూబ్‌నగర్ కార్తీక వనభోజనాలు | 61 |
| ఐవా ఈసీ మెంబర్ కొత్త భూపతిరావు కుమార్తె వివాహం | 62 |
| మలక్‌పేట పాఠశాల అభివృద్ధికి కోటిన్నర విరాళం | 63 |
| మహబూబ్‌నగర్‌లో 'సురభి నానీలు' పుస్తకావిష్కరణ | 64 |
| 'వాన' నార్త్ కరోలినా కార్తీక వనభోజనాల ఉత్సవాలు | 65 |
| వెలమ అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా-సిడ్నీ వనభోజనాలు | 68 |
| పద్మనాయకులు (వెలమ) | 69 |
| అఖిల భారత వెలమ సంఘం నూతన సభ్యత్వం జాబితా | 75 |

# అధ్యక్షులవారి అభిలాష



రాష్ట్ర శాసన మండలికి కరీంనగర్ స్థానిక సంస్థల అభ్యర్థిగా రెండుసార్లు ఎమ్ఎల్సి గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడి, నియోజకవర్గంలో నిర్దిష్టమైన అభివృద్ధి పనులతోపాటు పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టి, నిర్వహించి ప్రభుత్వ మెప్పు పొందగలిగానని భావిస్తున్నాను. నాయొక్క బాధ్యతా నిర్వహణ, చిత్తశుద్ధి, ప్రజాభిమానాన్ని గుర్తించిన గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు మరోసారి ప్రభుత్వంలో ఉండి సేవలందించేందుకు ఎమ్.ఎల్.సి గా అవకాశమిచ్చినందుకు వారికి ఎల్లవేళలా కృతజ్ఞుడ్ని. అదేవిధంగా మూడవసారి నాపై ఉన్న ప్రేమాభిమానాలతో నాయొక్క ఈ గెలుపుకు కృషి చేసిన బంధుమిత్రులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు ఈ సంచిక ద్వారా తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా నాతోపాటు ఎమ్మెల్సీలుగా ఎన్నుకోబడిన శ్రీమతి కల్వకుంట్ల కవిత గారికి, మరియు శ్రీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు గారికి నా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

'కోవిడ్–ఒమిక్రాన్' ప్రభావం వలన (శ్రీశైలం, వేములవాడలో ఉన్న మన చౌల్ట్రీలకు భక్తుల లోటు జరిగింది. అయితే హైదరాబాద్‌లోని ఓల్డేజ్ హోం, బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్ ఆవెంటనే ప్రారంభమై వార్డెన్స్‌తో నడుపబడుచున్నవి. ఇక 'ఐవా' అభివృద్ధి పనులకు కొంతమేర ఆటంకం కలిగినా, హకీంపేట్‌లోని టి.ఆర్.ఆర్. కల్చరల్ సెంటర్‌ను అన్ని వసతులతో అందంగా తీర్చిదిద్దడం జరిగింది. అందులో విలాసవంతమైన గదులతో పాటు, 500 మందికి సరిపడు రెండు బాంకెట్ హాల్స్ పూర్తిగావించబడి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. అతి త్వరలో ప్రారంభోత్సవ రోజును సభ్యులకు తెలియజేయగలము. అదేవిధంగా ఖానామెట్ లోని 'ఐవా' కు సంబంధించిన స్థలంలో మార్చి నెలలో భూమిపూజా కార్యక్రమాన్ని చేపట్టాలని కూడా నిర్ణయించడం జరిగింది.

మీకంతా తెలుసు ఈ సంఘంలో ఒక సీనియర్ సభ్యుడుగానే కాకుండా, కార్యాలయ వ్యవహార నిర్వహణాధికారిగా మరియు పెళ్ళి సంబంధాల సహాయ కమిటీ చైర్మన్‌గా ఎంతో కాలంగా నిబద్ధతతో పనిచేసి మంచి పేరు గడించిన శ్రీ తిరుపతి పోతన్ రావు గారు స్వర్గస్తులైనందున ఈ సంఘం ఒక గొప్ప సంఘ సేవకుడిని కోల్పోయిందని చింతిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

**మీ తానిపర్తి భానుప్రసాద్ రావు**
అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం

# కార్యదర్శిగారి ఆకాంక్ష

అఖిలభారత వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాదరావు గారు రాష్ట్ర శాసన మండలికి ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్సీగా ఎన్నుకోబడి హ్యాట్రిక్ సాధించినందుకు వారికి నా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా రెండవసారి ఎమ్మెల్సీగా ఎన్నుకోబడిన శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు మరియు కొత్తగా మరో ఎమ్మెల్సీగా శాసనమండలిలో కనిపించబోతున్న తక్కెళ్ళపల్లి రవీందర్ రావుగారికి నాయొక్క శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర సమీకరణలో మరో యువ నాయకుడిగా ఎదిగిన నా మిత్రులు పాటిమీది జగన్‌మోహన్ రావు ఈ మధ్యనే తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ నూతన చైర్మన్‌గా ఎంపిక చేయబడి, భాద్యతలు చేపట్టినందుకు వారికి ఈ పత్రిక ద్వారా నా శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

'ఐవా'లో చాలాకాలంగా కార్యాలయ నిర్వహణ అధికారిగా మరియు వివాహ సంబంధ ఉప కమిటీ చైర్మన్‌గా 20 సంవత్సరాలకు పైగా పనిచేస్తూ ఉన్న శ్రీ తిరుపతి పోతన్‌రావు గారు ఈ మధ్యనే పరమపదించారు. ముఖ్యంగా పెళ్ళి సంబంధాల విషయమై వారి సేవలను గుర్తుచేసుకోవడమే కాకుండా, వారి స్థానాన్ని ఎవరు ఆక్రమించినా... వారి స్థానానికి వారే స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతారని భావిస్తూ వారి లేని లోటు సంఘానికి తీరని నష్టంగా చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.


శ్రీశైలంలో నిర్మాణంలోనున్న నూతన భవనంలో 24 గదుల కొరకు పనులు శరవేగంగా నడుస్తున్నవి. ఇక ఖానామెట్‌లోని 'ఐవా'కు సంబంధించిన భూమి చుట్టూ ప్రహరీ గోడ పూర్తిగావింపబడినది. ప్రస్తుతము అందులో నిర్మించదలచిన వాణిజ్య సముదాయము ఖర్చు అంచనాకు సంబంధించి రావలసిన సమాచారమునకు కొంత జాప్యం జరిగింది. అది వచ్చిన తదుపరి చర్య చేపట్టడం జరుగుతుంది.

పేద విద్యార్థుల కోసం సంఘం చేపట్టి, నిర్వహిస్తున్న 'దత్త విద్యార్థి' క్రింద ఇచ్చే ఉపకార వేతనాలు అన్నీ సిద్ధం చేయబడి ఫిబ్రవరి నెలలో విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

*సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలతో*



సదా సంఘసేవలో.... మీ



**పూస్కూరు శ్రీకాంత్ రావు**
ప్రధాన కార్యదర్శి

# శ్రీ తిరుపతి పోతన్‌రావు గారి పరమపదము

## ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ మ్యారేజ్ బ్యూరో ఛైర్మన్



నిబద్ధత, నిరాడంబరత, సేవాభావం, సాటివారికి సాయం చేయాలన్న తపనతో జీవించిన వ్యక్తి తిరుపతి పోతన్ రావు గారు. చాలామంది సంఘం సభ్యులకు చిరపరిచితులు. అటువంటి గొప్ప వ్యక్తి 15.11.2021 తర్వాత 'ఇక లేరు' అన్న వార్త కొంతవరకు సంఘం సభ్యులను దిగ్భ్రాంతికి గురిచేసిందనడంలో సందేహం లేదు.

వీరు నిర్మల్ జిల్లాలోని అంబకంటి గ్రామంలో 1938 నవంబర్ 27న జన్మించారు. పాఠశాల విద్య తరువాత ఉన్నత చదువులకై 1950లోనే హైదరాబాద్‌కు రావడం, అక్కడే డిగ్రీ పూర్తియైన తర్వాత ఒక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరారు. అక్కడ కొంతకాలం పనిచేశారు. ఆ సమయంలోనే లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ఉద్యోగం రావడంతో అందులో చేరి జనగామలో బాధ్యతలు చేపట్టారు. కొంతకాలం అక్కడ పనిచేసి, ఆ తరువాత బదిలీపై హైదరాబాద్ వచ్చి ఇక్కడే చాలా కాలం పనిచేసి 30 ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా అనుభవం గడించి, ఎల్ఐసి డెవలప్‌మెంట్ అధికారిగా 1996లో పదవీ విరమణ పొందారు.

ఆ తరువాత రాష్ట్ర వెలమ సంఘం కార్యాలయ వ్యవహారాల నిర్వహణా అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అందులో ఉండగానే వెలమలకంటూ ఒక మ్యారేజ్ బ్యూరో ఉండాలని 2009 సంవత్సరంలో మ్యారేజ్ బ్యూరో సబ్ కమిటీని ఏర్పాటు గావించి తానే ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆతర్వాత దానిద్వారా కొన్ని వందల పెళ్ళిళ్ళు కుదిర్చి బంధువుల మెప్పును పొందగలిగారు. దాదాపు 20 సంవత్సరాలు సంఘం ద్వారా తన సేవలందించిన పోతన్‌రావు గారు పేద పిల్లలకు ఏదోరకంగా సహకారం అందించాలని, తపనపడేవారు. "మీ జీవితం మీకు మాత్రమే కాకుండా ఇతరులకు కూడా ఉపయుక్తంగా ఉండాలి. అందుకు మీరు ఈ సమాజానికి ఏదో ఒకటి చేయాలి" అని అనేవారు.

వీరికి ఇరువురు కుమారులు. పెద్ద కుమారుడు రఘునందన్ రావు తండ్రికి తగ్గ తనయుడుగా ఎల్ఐసిలో చేరి ప్రస్తుతం నల్లగొండలో తన కుటుంబంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తుండగా, చిన్న కుమారుడు అరవింద రావు తన కుటుంబ సమేతంగా అమెరికాలో ఉంటున్నారు. వీరికి నలుగురు మనుమలు, మనవరాళ్లు మరియు ఒక ముని మనవడు ఉన్నాడు. ❖

జీవన గమనంలో ...

# నిన్ను నీవు తెలుసుకుని మసలుకో



రేమద్దుల దివాకర్ రావు
ఫోన్: 9391372407

యువతకు అరుదైన ప్రశ్నలు- నేను ఎవరు? ఎక్కడి నుంచి, ఎటువంటి కుటుంబం నుంచి వచ్చాను? ప్రస్తుతం ఉన్న స్థితిలో నా బాధ్యత ఏమిటి? ఉన్నత స్థితికి చేరాలంటే నా లక్ష్యం ఎలా ఉండాలి? సమాజానికి ఉపయోగ పడ గలనా? అందుకొరకు సరియైన పంథాలోనే నడుస్తున్నానా? అని ఎవరికి వారు ఎప్పటికప్పుడు ప్రశ్నించుకొని సమాధా నాలను వెతుక్కుంటూపోతే ఎన్ని సమస్యలెదురైనా అవలీలగా అధిగమించవచ్చు. ఎందుకంటే జవాబుల కొరకై కొంతైనా ఆలోచించక తప్పదు. ఆ ఆలోచన వలన మంచి-చెడు, సాధ్య-అసాధ్యాలు కనిపించకమానవు. అలా కాకుండా అసాధ్యమైన కోరికలతో అందనివాటికి అనాలోచితంగా ఆశపడటము, ఆ ప్రయత్నంలో భంగపడటము, అంతే కాకుండా తమ విలువైన సమయాన్ని వృథా చేయడం జరుగుతుంటుంది. అయితే ఒకసారి అలా జరిగిందని తిరిగి ఏది మొదలుపెట్టాలన్నా ఓ రకమైన ఆందోళన, అనుమా నాలతో మరికొంత కాలం ఆగి ప్రయత్నిద్దామనుకుంటూ వాయిదాలు వేసి గడిపేవాళ్ళూ ఉన్నారు. అటువంటి వారు తిరిగి యథాస్థితిని ఆశ్రయించి నట్లవుతుంది.

ముఖ్యంగా మనిషి ఫెయిల్యూర్స్‌కు మంచి-చెడు అన్న ఆలోచనలేని నిర్ణయాలే కారణమవుతాయని అంటరు. అందులో సరైన టైముకు సరిపోవు నిర్ణయం తీసుకొనక పోవడము, రేపటి గురించి ఈరోజు ఏమాత్రం ఆలోచించ కుండా అప్పటికప్పుడు తీసుకునే నిర్ణయాలు అనాలోచితంగా ఉండి, తలపెట్టిన కార్యానికి అవరోధాలు ఎదురై అపజయాన్ని మిగల్చవచ్చు. అయినంతమాత్రాన మనకు ఇంతే రాసిపెట్టి ఉందని మానుకోవడమంటే మరో ఓటమికి ఆహ్వానం పలికినట్లవుతుంది. కాబట్టి ఎప్పటికప్పుడు పైన చెప్పిన విధంగా ప్రశ్నించుకుంటే అందులో పుట్టిన జవాబు గమ్యానికి దారి చూపినట్లవుతుంది.

ఎదుటివారితో మాట్లాడేప్పుడు నీవు చెప్పేది పాటిస్తున్నావా? గమనించు. అందుకే నిన్ను నీవు తెలుసుకొని మాట్లాడాలి. వాదనకు ప్రాముఖ్యతనీయరాదు. సంభాషణలో గౌరవ మర్యాదలు ఉట్టి పడాలి. నీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటూ ప్రవర్తించు. ఎంత ఎదిగినా, గత స్మృతులు కొన్ని మంచివనులు చేయమని ప్రేరేపిస్తాయి. అందులో బాధ్యత కని పిస్తుంది. ఆ బాధ్యతలో ఏదోఒక శ్రమ ఉంటుంది. ఆ శ్రమ నీ వ్యక్తిత్వాన్ని పదునుపెడుతుంది. అంతేకాకుండా ఆత్మస్థైర్యానికి తోడై ప్రోత్సహిస్తూ లక్ష్య సాధనవైపు పయనింపజేస్తుంది.

ఆస్తి-అంతస్తులు, పేరు-ప్రఖ్యాతులు, కీర్తి- ప్రతి ష్ఠలు.. ఈ మూడింటిలో ఏవి గొప్పవి అంటే 'కీర్తి ప్రతిష్ఠలు' అనే చెప్పాలి. మొదటి రెండూ అశాస్వతాలు. మనిషి ఉ న్నా, పోయినా మిగిలిపోయేవి కీర్తిప్రతిష్ఠలు మాత్రమే. అవి దక్కించుకోవాలంటే సమాజం గురించి ఆలోచించాలి. అందులో భాగస్వాములు కావాలి. ఒక మంచి లక్ష్యంతో బ్రతకాలంటే సాటి మనుషులతో సత్సంబంధాలు కలిగి ఉ ండాలి. ఎంచుకున్న లక్ష్యాన్ని సార్థకం చేయాలి. చికాగో మహాసభలో స్వామి వివేకానందుడు ప్రసంగిస్తూ "మానవులు అమృత పుత్రులు" అంటాడు. అంటే 'దైవ సృష్టి' అని అతని ఉద్దేశం. కాబట్టి దేవుళ్ళకుండే అమృత గుణం మానవులు పొందగలగాలని ఆయన ఆశయం. అమృత గుణం అంటే మానవత్వం. మనము, మన కుటుంబం అంటూ మనకు మాత్రమే ఉపయోగంగా ఉంటే అది స్వార్థం అనిపించు కుంటుంది. అవసరమైనప్పుడు ఇతరులకు సహాయపడితే అది ఆదర్శం అవుతుంది. ముఖ్యంగా ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నప్పుడు, మన సహకారాన్ని ఆశించిన వారికి అందించగలిగినప్పుడు పొందే తృప్తి అన్నింటికంటే మించి ఉంటుంది.

కాబట్టి ఎవరికి వారు ప్రశ్నకు జవాబుదారియై సంస్కారవంతులుగా తమను తాము తీర్చిదిద్దుకుంటే కొంతవరకైనా మార్గదర్శకులుగా మిగిలి ఉండగలరు.

"సర్వేజనా: సుఖినో భవంతు" ❖



**శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారు**
ఎమ్మెల్సీగా హ్యాట్రిక్ విజేత



**శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు**
ఎమ్మెల్సీగా రెండవసారి విజయం



**శ్రీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు గారు**
ఎమ్మెల్సీగా మొదటిసారి విజయం



**శ్రీ చల్మెడ లక్ష్మి నరసింహా రావు గారు**
చైర్మన్, CAIMS
(చల్మెడ ఆనంద్‌రావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్
మెడికల్ సైన్సెస్) కరీంనగర్
టీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా





**శ్రీ తన్నీరు బాపురావు గారు**
పోతుగల్ సింగిల్ విండో చైర్మన్‌గా
రెండవసారి విజయం సందర్భంగా

## అందరికి హార్థిక శుభాకాంక్షలతో..

**మెట్‌పల్లి కిరణ్ కుమార్**
సురభి గ్రూఫ్ ఆఫ్ హొటల్స్
**అశోక్ కుమార్ జువ్వాడి**
ఈసీ మెంబర్, ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్

మా వద్ద డోర్ డెలివరీ సౌకర్యం కలదు
అన్ని రకాల కార్యాలకు, ఫంక్షన్స్‌కు
ఆర్డర్‌పై అన్ని రకాల పిండి వంటకాలు
తయారు చేయబడును.




20 కిలోలపై ఆర్డర్ చేసిన
జంటనగర వాసులకు
ఉచిత డోర్ డెలివరీ సౌకర్యం కలదు.
విదేశాలకు కూడా ఆర్డర్‌పై
సప్లయ్ చేయబడును
ఫోన్ : 8341658311, 9381814707

## జువ్వాడి తెలంగాణ పిండివంటకాల షాప్

ఎస్‌బిఐ రామంతపూర్ బ్రాంచ్ ఎదురుగా, గణేష్ నగర్, రామంతపూర్, హైద్రాబాద్

## శాసనమండలికి మూడవసారి ఎన్నికైన

# శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు



తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన మన కరీంనగర్ స్థానిక సంస్థల అభివృద్ధికై ఎమ్మెల్సీగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించిన శ్రీ తానిపర్తి భానుప్రసాద రావు గారు మన అందరికీ గర్వకారణం. ముఖ్యమంత్రి శ్రీ కె.సి.ఆర్ ప్రేరణ, ఆశీస్సులతోనే బంగారు తెలంగాణ కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న ప్రియతమ నాయకుడు శ్రీ భానుప్రసాద రావు గారు ప్రజల ప్రశాంతత కోసం, వారి కనీస అవసరాల కోసం ప్రజల మధ్యనే ఉంటూ అనేక అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తుండటం ఆయన గొప్పతనానికి నిదర్శనం.

శ్రీ భానుప్రసాద్ రావు గారు ఎల్లవేళలా నైతిక విలువలను పాటిస్తూ, ప్రజాసేవ చేయడం మహద్భాగ్యమని భావించే వ్యక్తియే కానీ, పొగడ్తలకు-పదవులనాశించి గానీ రాజకీయాలలోకి రాలేదు. ప్రజా సేవకోసం పనిచేయాలని నిర్ణయించుకొని రాజకీయాలలో ప్రవేశించారు. శ్రీ భానుప్రసాద్



రావు గారు ప్రజలకొరకై చేయుచున్న అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి ఆయనకు మూడోసారి ఎమ్మెల్సీ అవకాశము కల్పించారు. ఎమ్మెల్సీగా కూడా ఎంతో భాద్యతాయుతంగా తనకు అప్పచెప్పిన పనులను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ ప్రజాభిమానాన్ని పొందగలిగారు. వీరి సేవా నిరతికి, నిరంతర కృషికి అనేక దృష్టాంతాలు మనముందున్నవి. నిగర్వి, నిరాడంబరుడు, మృదుభాషి, రాజకీయ విశ్లేషకులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారు కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుండి జరిగిన ఎన్నికలలో కొన్ని శక్తులు వీరికి వ్యతిరేకంగా అసత్య ప్రచారాలలో కొంత గందరగోళ వాతావరణం సృష్టించే ప్రయత్నం చేసినప్పటికీ, ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై వీరిపై యుద్ధం ప్రకటించినా, స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధుల మద్దతుతో భారీ మెజార్టీతో విజయం సాధించారు.

శ్రీ భానుప్రసాద్ రావు గారు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం, లోకపేట గ్రామ వాస్తవ్యులు శ్రీమతి ప్రేమలత–కీ॥శే॥ ప్రభాకర్ రావు దంపతుల పెద్ద కుమారుడు. కీ॥శే॥ ప్రభాకర్ రావు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటవీ శాఖలో ఉన్నత పదవిలో పనిచేసి, పదవీ విరమణ పొందారు.

శ్రీ భానుప్రసాద్ రావు గారు 1966, మే 3న జన్మించారు. వీరి హైస్కూల్ మరియు ఇంటర్ విద్యాభ్యాసం వరంగల్‌లో జరిగింది. వీరు ఔరంగాబాద్‌లో ఎంఐటి నందు ఆర్కిటెక్చర్‌లో ఇంజనీరింగ్ పూర్తిచేశారు. ఆతర్వాత ఉన్నత చదువులకై యుఎస్ఎ వెళ్ళి బెల్‌షోరు యూనివర్సిటీలో కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ ఆఫ్ పిహెచ్‌డి చేశారు. భవన నిర్మాణ రంగంలో ప్రవేశించి అంచలంచెలుగా ఎదుగుతూ ఎన్నో ప్రతిష్టాత్మక నిర్మాణాలు చేపట్టి, భవన నిర్మాణ రంగంలో అనుభవజ్ఞులైనవారి మెప్పు పొందుతూ ఆ రంగంలో తనకంటూ పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు.

1994, జనవరి 17న వీరి వివాహం కరీంనగర్ జిల్లా వెలిచాల గ్రామ వాస్తవ్యులు శ్రీమతి సులోచన–శ్రీ వేణుగోపాల్ రావు దంపతుల పుత్రిక మంజుల గారితో జరిగింది. శ్రీమతి మంజుల గారు ఎంఏ లిటరేచర్ చదివారు. మంజుల– భాను ప్రసాద్ దంపతులకు 'శ్రియ, త్రిష' ఇద్దరు కుమార్తెలు. భాను ప్రసాద్ రావు గారి సతీమణి శ్రీమతి మంజుల గారు "మంజుల జ్యూవెలర్స్" పేరుతో జ్యూవెలరీ వ్యాపార రంగంలో ఉన్నారు.

శ్రీ భానుప్రసాద్ రావు గారు మొదటిసారిగా శాసనమండలికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరీంనగర్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెరాస




అభ్యర్థిగా రెండవసారి కరీంనగర్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి ఏకగ్రీవంగా శాసనమండలికి ఎన్నికయ్యారు. శాసనమండలి ప్రభుత్వ విప్‌గా పనిచేశారు. టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. కరీంనగర్ జిల్లాలోని స్థానిక సంస్థలను బలోపేతం చేయడం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, అన్ని వర్గాలను కలుపుకుపోవడం వీరి ఏకగ్రీవ ఎన్నికకు కారణం. జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఎమ్మెల్సీ నిధుల నుండి డ్రైనేజీల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి గ్రామీణాభివృద్ధిలో తనవంతు కృషి చేశారు. ఆ కృషి ఫలితమే మూడవసారి కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నియోజక వర్గం నుండి హోరాహోరీ పోటీలో విజయం సాధించారు. ఇది వారి హ్యాట్రిక్ విజయం.

30 డిసెంబర్, 2021 రోజున ఐవా ప్రాంగణంలో ఈసి కార్యవర్గ సభ్యులందరూ కలిసి ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ప్రెసిడెంట్ & ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ గారిని ఘనంగా సన్మానించారు.

శ్రీ భానుప్రసాద్ రావు గారు 2013-2015 మధ్యకాలంలో మొదటిసారిగా ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ (ఐవా)లో అధ్యక్షులుగా విశిష్ట సేవలందించారు. ఆ సమయంలో వెలమ కమ్యూనిటీలోని పేద విద్యార్థులకు చదువుకోవడానికి సంఘం నుండి ఎక్కువమంది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపేణా అందేట్టు చేశారు. రెండవసారి 2018-2021 కాలానికి వెలమ సంఘంలో జరిగిన పోటీలో అత్యధిక మెజారిటీతో వారి ప్యానెల్‌ను గెలిపించుకున్నారు.

**హ్యాట్రిక్ విజేత ప్రమాణస్వీకారం:**

కరీంనగర్ స్థానిక సంస్థల నుండి మూడవసారి విజయం సాధించిన శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారు తేదీ: 2022, ఫిబ్రవరి 21 రోజున సాయంకాలం లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి బంధువులు, ఆత్మీయులతో పాటు, ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కొందరు హాజరయ్యారు.

ప్రభుత్వము వీరి సేవలకు గుర్తింపుగా మరిన్ని ఉన్నత పదవులు కల్పించడం ద్వారా ఆయన ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం ఇవ్వాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుకుంటున్నారు. ప్రజలు ఎల్లవేళలా శ్రీ భానుప్రసాద్ రావు గారికి వారి తోడ్పాటు అందించాలని మనసారా మిమ్ములందరినీ కోరుకుంటున్నాను. ❖

# కల్వకుంట్ల కవితగారి విజయ యాత్ర



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, శోభల కూతురే కల్వకుంట్ల కవిత. వారికి ఒక అన్న కెటిఆర్ గారు. కెటిఆర్ గారు రాజన్న సిరిసిల్ల నియోజకవర్గం నుండి ఎమ్ఎల్ఏ గా ఉన్నారు.

**కల్వకుంట్ల కవిత రాజకీయ ప్రస్థానం:**

కల్వకుంట్ల కవిత సిద్దిపేటలో 2వ తరగతి వరకు చదివి, హైదరాబాద్‌లోని స్టాన్లీ గర్ల్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను కొనసాగించింది. హైదరాబాద్‌లోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల నుంచి బీటెక్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత 2001లో కంప్యూటర్ సైన్స్‌లో ఎం.ఎస్ (మాస్టర్స్ డిగ్రీ) చదువును అమెరికాలోని దక్షిణ మిసిసిపీ రాష్ట్రంలో పూర్తిచేశారు. కొంతకాలం పాటు అక్కడే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గాచేసి, 2004లో భారత్‌కు తిరిగి వచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ గారి పాత్ర అందరికీ తెలిసిందే. తెలంగాణ ప్రజల కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతో, తండ్రికి ఉద్యమంలో సాయపడాలనే తలంపుతో ఆమె ఇక్కడికి వచ్చారు.

**వ్యక్తిగత జీవితం:**

కవిత దేవునిపల్లి అనిల్ కుమార్, ఇంజనీర్ మరియు వ్యాపారవేత్తను వివాహం చేసుకుంది. కవితకు ఆదిత్య, ఆర్య అనే ఇద్దరు కుమారులు ఉన్నారు.

**జీవిత విశేషాలు:**

**సామాజిక కార్యకర్తగా :**

రాజకీయ జీవితంలోకి ప్రవేశించే ముందు, ఆమె 2006 సంవత్సరంలో నల్గొండ జిల్లా నుండి కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని సామాజిక కార్యకర్తగా తన కొత్త జీవితాన్ని ప్రారంభించి, పేద పిల్లలకు ఉచిత విద్యను అందించింది. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు హామీపై వెనక్కి తగ్గినందుకు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర అసమ్మతిని వ్యక్తం

చేసేందుకు కేంద్ర మంత్రివర్గం నుంచి అధినేత కే చంద్రశేఖర్ రావు రాజీనామా చేయడంతో తెలంగాణ ఉద్యమం కొత్త ఊపును సంతరించుకుంది. ఈ ఉద్యమంలో చేరడానికి తమ వృత్తిని విడిచిపెట్టిన లక్షలాది మంది తెలంగాణ ప్రజలను ప్రేరేపించింది. ఉద్యమ నాయకుడితో పాటు ఉద్యమంలో చేరిన ఇతరులు చేసిన నిబద్ధత, త్యాగాల స్ఫూర్తితో కవిత ప్రజా ఉద్యమంలో కూరుకుపోయారు.

ప్రజలను ప్రభావితం చేసే సమస్యలపై ప్రత్యక్ష అవగాహన పొందడానికి కవిత తెలంగాణలోని మారుమూల గ్రామాల్లో పర్యటించారు. ఈ ప్రయాణం సాధారణంగా సమాజంపై ముఖ్యంగా తెలంగాణపై అవగాహనతో ఒక నమూనా మార్పుకు దారితీసింది. పేదరికం, విద్యుత్, తాగునీరు మరియు సాగునీరు వంటి ప్రాథమిక అవసరాల కొరత, నిరుద్యోగం... సంబంధిత దోపిడీ ఆమెను కదిలించింది.

**తెలంగాణ జాగృతి:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమం నుండి ప్రేరణ పొందడం మరియు ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలనే బలమైన కోరిక, కవిత ఆగస్టు 2006లో తెలంగాణ జాగృతి ఏర్పాటుకు దారితీసింది. **'జాగృతి'** అంటే **'మేల్కొలుపు'** అని అర్థం. తెలంగాణ సమాజాన్ని పునరుజ్జీవింప జేసి, ఐక్యతతో మేల్కొల్పడమే లక్ష్యంగా జాగృతి పేరును సూచించినట్లుగా తెలిపారు. తెలంగాణ ప్రాంతం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని గర్వంగా కొనసాగించాలనే తలంపుతో తెలంగాణ మహిళా యువతను ఏకతాటిపైకి తీసుకు రావాలని కవిత విశ్వసించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శాంతియుత మరియు అహింసాయుత పోరాటంలో శక్తి గుణకారిగా పనిచేసిన మహిళలు మరియు యువత మరియు సమాజంలోని పెద్ద వర్గాల మద్దతును సమీకరించడంలో తెలంగాణ జాగృతి కీలక పాత్ర పోషించింది.

తెలంగాణ యువత ఉపాధి పొందేందుకు వారిని సమాయత్తం చేసి, వారిని నైపుణ్యవంతులుగా చేసేందుకు చొరవ తీసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ జాగృతి తెలంగాణ వ్యాప్తంగా 3500 మంది విద్యార్థులకు స్కిల్ సెంటర్లలో శిక్షణ ఇస్తున్నాయి మరియు ప్లేస్‌మెంట్‌లలో వారికి సహాయం చేస్తున్నది.

**బతుకమ్మ:**

తెలంగాణ ప్రజల హృదయాలను కలిపే ప్రత్యేకమైన



పండుగలలో బతుకమ్మ ఒకటి. బతుకమ్మను పెద్ద ఎత్తున జరుపుకోవడం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడం ద్వారా, సంస్కృతిలో గర్వించదగిన భావాన్ని అందరిలో కలిగించాలని ఆమె లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ జాగృతి ద్వారా కవిత తెలంగాణ మరియు ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను ఏర్పాటు చేసి నిర్వహించారు. 2007 నుండి గత కొన్ని సంవత్సరాలుగా, బతుకమ్మను పునరుద్ధరించడానికి కవిత ప్రపంచవ్యాప్తంగా పర్యటించారు. ఇప్పుడు 30కి పైగా దేశాల్లో బతుకమ్మ పండుగను ఎంతో సంతోష, సంబరాలతో జరుపుకుంటూ, మన తెలంగాణ సంస్కృతిని నలుదిశలా చాటిచెపుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్రంగా నిర్లక్ష్యానికి గురైన బతుకమ్మ పండుగ ఔన్నత్యాన్ని, తెలంగాణ జాగృతి సంస్థ ద్వారా నలుదిశలా చాటారు. రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించిన మాజీ ఎంపీ కవిత, వివిధ దేశాల్లో ఉ



న్న తెలంగాణ వాసులకు సైతం బతుకమ్మ విశేషాలు తెలియజేసేలా ట్విట్టర్ ను ఒక మాధ్యమంగా ఉపయోగించారు. మాజీ ఎంపీ కవిత ప్రత్యేక చొరవతో ప్రపంచ ప్రఖ్యాత "ఆక్స్ ఫర్డ్" డిక్షనరీలో బతుకమ్మ పదానికి చోటు లభించింది.

**లేబర్ మరియు ట్రేడ్ యూనియన్లు :**

కల్వకుంట్ల కవిత కార్మిక, కార్మిక సంఘాలలో చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రస్తుతం ఆమె ఈ క్రింది లేబర్ అండ్ ట్రేడ్ యూనియన్లలో పనిచేస్తున్నారు.

గౌరవాధ్యక్షురాలు: తెలంగాణ బొగ్గు గనుల కార్మిక సంఘం (TBGKS) సింగరేణి బొగ్గు గనులు.

గౌరవ అధ్యక్షురాలు - తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం,( TRVKS - )

గౌరవాధ్యక్షురాలు - తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (TAWHA)

**భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్:**

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బీఎస్ జీ) అసోసియేషన్ తెలంగాణ చాప్టర్ తొలి రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా కె. కవిత ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కమిషనర్‌గా నియమితులైన కవిత దేశంలోనే అత్యంత పిన్న వయస్కురాలిగా ఈ పదవిని అలంకరించారు. ఆమె భారతదేశంలోనే రెండవ మహిళా రాష్ట్ర ప్రధాన కమిషనర్ కూడా. దోమల్‌గూడలోని బిఎస్‌జి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

**రాజకీయ వృత్తి:**

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, కవిత నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి సాధారణ ఎన్నికల్లో పోటీ చేసి 1,70,000 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎంపీగా, పార్లమెంట్‌లో, ప్రజా జీవితంలో తెలంగాణతో పాటు ఇతర జాతీయ సమస్యలపై కవిత ఉద్వేగభరితంగా ఉద్యమించారు.

**పార్లమెంటరీ కమిటీ:**

పార్లమెంటులో, కవిత ఎస్టిమేట్స్ కమిటీ, వాణిజ్యంపై స్టాండింగ్ కమిటీ మరియు కన్సల్టేటివ్ కమిటీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మరియు తాగునీరు మరియు పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖలో కూడా సభ్యురాలిగా ఉన్నారు.

**కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్:**

ఇటీవల, కవిత కల్వకుంట్ల కామన్వెల్త్ మహిళా పార్లమెంటేరియన్స్ (CWP) ఇండియా రీజియన్ స్టీరింగ్ కమిటీకి నామినేట్ చేయబడింది. కామన్వెల్త్ మహిళా పార్లమెంటేరియన్లు పార్లమెంటులలో మహిళా ప్రతినిధులను పెంచడానికి కృషి చేస్తారు.

ఆమె తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్రను 2009 నుండి 2014 వరకు పోషించారు. 2014లో ఆమె 16 వ లోక్ సభకు నిజామాబాదు లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ పై ఓడిపోయారు. ఆమె అక్టోబర్ 2020లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో పోటీ చేసి 672 ఓట్ల



ప్రజాప్రతినిధిగా సుపరిచితురాలు. రాజకీయ, సామాజిక వ్యవహార శైలి పరంగా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసిన మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత, తాజాగా ట్విట్టర్ లోనూ సరికొత్త ట్రెండ్ సృష్టించారు. దశాబ్దకాలం క్రితం 2010 సంవత్సరంలో మాజీ ఎంపీ కవిత ట్విట్టర్ లో ఖాతా ప్రారంభించారు. ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో, కీలక అంశాలైన పసుపు బోర్డు, బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, బీడీ కార్మికుల సంక్షేమంపై చట్టసభలతో పాటు, ట్విట్టర్ లో సైతం నిరంతరం ప్రస్తావించారు. ట్విట్టర్‌లో ఒక మిలియన్ ఫాలోవర్స్ పొందిన దక్షిణ భారతదేశ తొలి మహిళా రాజకీయ నాయకురాలిగా నిలిచారు. ఒక ప్రాంతీయ పార్టీ నాయకురాలు ఇంత పెద్దఎత్తున ఫాలోవర్లను పొందడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఒక్క తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా, ఇతర రాష్ట్రాలు, విదేశాల నుండి కూడా కవితకు ట్విట్టర్ లో ఫాలోవర్స్ ఉన్నారు. ❖

మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిచింది. కవిత అక్టోబర్ 29, 2020న ఎమ్మెల్సీగా ప్రమాణం స్వీకారం చేసింది. ఆమె ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా 18 మార్చి 2021న మండలి సమావేశాలకు హాజరైంది. కవిత శాసనమండలిలో ఎమ్మెల్సీగా తొలిసారిగా 27 సెప్టెంబర్ 2021న స్థానిక సంస్థల సమస్యలపైన మాట్లాడింది.

### స్కౌట్స్ అండ్ గైడ్స్

కల్వకుంట్ల కవిత స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా 2015లో తొలిసారి, ఏప్రిల్ 2, 2021న రెండవసారి ఎన్నికయింది.

కల్వకుంట్ల కవిత అరుదైన రికార్డు.. సౌత్‌లోనే తొలి మహిళగా ప్రత్యేక గుర్తింపు

ఆమె తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కార్యక్రమాల కోసం తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలుగా ప్రసిద్ధి చెందింది. ఆమె తెలంగాణ రాష్ట్రం నుండి మొదటి మహిళా MP (పార్లమెంటు సభ్యురాలు) గా నిలిచారు.

కల్వకుంట్ల కవిత. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజాక్షేత్రంలోకి అడుగిడి, బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసిన మహిళా నాయకురాలుగా, తెలంగాణ ఉద్యమంలో మహిళా గొంతును ఎలుగెత్తి చాటిన నేతగా.. ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచి, తక్కువ సమయంలోనే ఉత్తమ పార్లమెంటేరియన్‌గా నిలిచిన



## విద్యా.. ఉద్యమ.. రాజకీయ.. మహోన్నత శిఖరం..

# మన వెలమ బిడ్డ తక్కెళ్ళపల్లి

ఆయన పుట్టుక సాధారణమే కావచ్చు... కానీ ఆతని జీవితం అందరికీ ఆదర్శం. భవిష్యత్తును మార్చేది చదువు ఒక్కటే అని.. విద్యా సంస్థలను స్థాపించి..ఎంతోమంది నిరుపేదలకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత చదువులతో జాతి గర్వించదగ్గ పౌరులను తీర్చిదిద్ది.. ఆ కుటుంబాల్లో విద్యా కుసుమాలు విరబూయించి, వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి ఆయన.

అక్షరాల కవాతుతో తరగతి గదిలో భావిభారత సమాజాన్ని తీర్చిదిద్దుతూనే.. మలిదశ తెలంగాణ ఉద్యమంలో మర్లబడ్డ మానుకోట రాళ్ళకు కేంద్రబిందువై..అలుపెరగని పోరుసల్లి..అకుంఠిత దీక్షతో రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన తెలంగాణ ఉద్యమ దివిటీ ఆయన.



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మమడలం విస్సంపల్లి గ్రామంలో సెప్టెంబర్ 9, 1964 రోజున తక్కెళ్ళపల్లి సుగుణమ్మ-అప్పారావు పుణ్య దంపతులకు రెండో సంతానంగా జన్మించిన కారణజన్ముడు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు గారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టనష్టాలకోర్చి, పుట్టిన ఊరిలో 4వ తరగతి వరకూ చదివి, 5వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఎల్లంపేటలో విద్యనభ్యసించారు. అనంతరం ఇంటర్మీడియట్ కోసం మహబూబాబాద్‌లో అడుగుపెట్టారు. ఆ తరువాత జీవితంలో ఎదుర్కొన్న పేదరికం, సవాళ్ళతో కసితో డిగ్రీ పూర్తి చేయాలనే సంకల్పం విప్లవాల గడ్డ సూర్యాపేటకు బాటలు వేసింది. విద్యార్థి దశలోనే పీడీఎస్‌యూలో చురుకైన పాత్ర పోషించారు. అంతేగాక ఇంటర్మీడియట్‌లోనే విద్యార్థి సంఘ నేతగా గెలుపొంది, సమస్యలపై ఉద్యమించి, తన నాయకత్వ లక్షణాలను చాటుకున్నారు.

1985లో మహబూబాబాద్ కేంద్రంగా విద్యాభారతి గురుకుల పాఠశాలను జమాండ్లపల్లిలో ప్రారంభించారు. విద్యను వ్యాపార దృష్టితో చూడకుండా ఒక సేవా రంగంగా భావించి మహబూబాబాద్ జిల్లాలో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి, వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారు. దూర ప్రాంతాలకు వెళ్ళి ఉన్నత విద్యను అభ్యసించలేని ఎంతోమంది పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం విజ్ఞానభారతి డిగ్రీ కాలేజీ, పీజీ కాలేజీ, గౌతమి జూనియర్ కాలేజీ, మార్గదర్శి బిఇడి కాలేజీ, మార్గదర్శి ఐటిఐ కళాశాలలను ఏర్పాటు చేశారు. అంతేగాక పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం అందుబాటులో ఉండే విధంగా



నామమాత్రపు ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నారు.

ఏప్రియల్ 4, 1986లో సంధ్యారాణితో వివాహం జరిగింది. ఆయనకు ఇద్దరు కుమారులైన యశ్వంత్ రావు, ఐ.ఆర్.యస్., డాక్టర్ దుశ్యంత్ రావు, ఆర్థో చేశారు.

**పెనుమార్పుల కోసమే రాజకీయంలోకి.....**

ఎన్టీఆర్ అభిమానిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో 1983లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. స్వర్గీయ యతిరాజారావు గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరి, 1997లో ప్రత్యక్ష రాజకీయాలలోకి అడుగుపెట్టారు. రాజకీయాల్లో పెనుమార్పులు చేయడం కోసం నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షుడిగా, నెల్లికుదురు మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగారు. అంతేగాక ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. 1997-1999 వరకు పరకాల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా సేవలందించారు 1999-2002 ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం ఇన్‌చార్జిగా పనిచేశారు. 2004లో టీడీపీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేశారు. జనవరి 29, 2007లో కేసీఆర్ గారి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) లో చేరారు.

2007లో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా, 2008లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2009-2011 వరకు పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిగా, 2011-2017 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా మరియు పోలిట్‌బ్యూరో మెంబర్‌గా కొనసాగారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఆమరణ దీక్షతో తెలంగాణ యావత్తు ఉద్యమ పోరులో సాగుతున్న క్రమంలో టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన మానుకోట రాళ్ళ ఘటనలో తక్కెళ్ళపల్లి రవీందర్ రావు గారు ముఖ్యభూమిక పోషించారు. సీమాంధ్ర సంపన్న వర్గాల ప్రతినిధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓదార్పు యాత్ర పేరుతో తెలంగాణ తల్లి గుండెల మీద కాలు పెట్టడానికి ప్రయత్నించిన సమయంలో అడ్డుకోవడానికి చేసిన వ్యూహాచరణకు 'తక్కెళపల్లి' విద్యాసంస్థలు కేంద్రబిందువైనాయి. లాఠీలకు, తూటాలకు వెరవకుండా మొక్కవోని ధైర్యంతో తెలంగాణ ఉద్యమ సాధనలో ముందుండి పోరాటం చేశారు. ప్రతి ఉద్యమకారుడికీ నేనున్నానంటూ మనోధైర్యాన్ని కల్పిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత కీలక భూమిక పోషించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సుదీర్ఘకాలం పాటు పనిచేయడమే కాకుండా ప్రత్యక్ష ఎన్నికల్లో సైతం ముందుండి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారు. 2017-2018 వరకు ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవులు చేపట్టారు. 2018 నుమడి ప్రస్తుతం టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, నల్గొండ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు మన వెలమ బిడ్డ తక్కెళ్ళపల్లి రవీందర్ రావుగారు. ❖


కొత్త మరియు
విజ్జిని వారి
వివాహ మహోత్సవం
చి॥ ల॥ సౌ॥ కావ్యశ్రీ
(శ్రీమతి కొత్త సుజాత - శ్రీ కొత్త భూపతిరావు)
చి॥ యుగేందర్ రావు
(శ్రీమతి విజ్జిని వరలక్ష్మి - శ్రీ ఈశ్వర్ రావు)

# కావేటి లా ఫరమ్

కావేటి లా & అసోసియేట్స్ అంతర్జాతీయ న్యాయ సంస్థ. మా కంపెనీ సహచరులు ఇండియా, యు.ఎస్.ఎ, యు.కె. మరియు ఇతర దేశాలలో విస్తరించి ఉన్నారు. లా ప్రాక్టీసులో 50 సంవత్సరాల అనుభవం కలిగిన లాయర్ స్వర్గీయ శ్రీ సుధాకర్ రావు గారిచే స్థాపించబడినది.

ఆ తరువాత శ్రీ కావేటి శ్రీనివాస్‌రావు గారు సంస్థని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్ళడం జరిగినది. శ్రీ కావేటి శ్రీనివాస్‌రావు గారు న్యాయవాద వృత్తిలో అపారమైన అనుభవం కలిగినవారు. అనేకమైన డిగ్రీలు (బి.ఏ ఇంగ్లీషు లిటరేచర్, సైకాలజీ, ఈస్టర్న్ మరియు వెస్టర్న్ ఫిలాసఫీ - నిజామ్ కాలేజీ, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాదు, ఎల్.ఎల్.బి. (సింబయోసిన్ లా కాలేజి, పూనా) లలో డిగ్రీలు పొంది, తమ వృత్తిలో అగ్రస్థానంలో ఉన్నారు.

లా విద్యార్థిగా వారు గోల్డ్ మెడల్ పొందడం గమనార్హం. లా విద్యార్థిగా ఉన్నప్పుడే మేనేజ్‌మెంట్ స్టడీస్ - ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ నుండి అత్యుత్తమ మార్కులతో మొదటి స్థానంలో ఎం.బి.ఏ. పూర్తి చేశారు. వీటితోపాటు సింబయోసిన్ జర్నలిజం స్కూలు నుండి కమ్యూనికేషన్ మరియు జర్నలిజంలో మాస్టర్స్ డిగ్రీ, సింబయోసిన్ లా కాలేజి నుండి టాక్సేషన్ లా నందు డిప్లమా మాస్టర్సు పూర్తి చేశారు.

ఐదు సంవత్సరాల డిగ్రీ పూర్తి చేసిన అనంతరం స్వర్గీయ శ్రీ సుధాకర్ రావు గారితో కలిసి లా ప్రాక్టీసు ఆరంభించడం జరిగింది. 1990 సంవత్సరంలో జస్టిస్ కొమ్మెరయ్య కాలేజీలో ప్రోసీజరల్ మరియు సబ్‌స్టాంటివ్ లా వంటి అంశాలపైన పాఠాలు ఇచ్చేవారు. తరువాత సింగం & దువా అసోసియేట్స్, ఢిల్లీలో ప్రముఖ లా సంస్థలో ఉద్యోగం చేయడం జరిగింది.

క్వీన్స్‌లాండ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఆస్ట్రేలియా నుండి ఎల్.ఎల్.ఎం. పూర్తి చేశారు. ఆ తరువాత నికోల్ కిడ్ సొలిసిటర్స్, బ్రిస్‌బేన్, ఆస్ట్రేలియా సంస్థలో పనిచేశారు. శ్రీ కావేటి శ్రీనివాస్ గారు క్వాలిఫైడ్ లాయర్స్ ప్రాక్టీస్ కోర్స్ పూర్తిచేసిన తరువాత ఇంగ్లాండ్ & వేల్స్ హైకోర్టులో సొలిసిటర్‌గా నియమించబడ్డారు. తరువాత బ్రూక్లిన్ లా స్కూల్,



న్యూయార్క్ నుండి జ్యూరిస్ డాక్టర్‌గా కోర్సు పూర్తిచేయడం జరిగింది. వారు నోటరీ పబ్లిక్‌గా కూడా న్యూయార్క్‌లో అర్హత కలిగిఉన్నారు.

**ప్రస్తుతం వారు అంతర్జాతీయ న్యాయవాది.**

లా ఫరమ్ ఆఫ్ రాంసేయర్ & అసోసియేట్స్, పిసి మరియు కావేటి & అసోసియేట్స్ యు.ఎస్.ఏ., యు.కె.లలో ప్రముఖ భాగస్వాములు.

**ప్రాక్టీసు ఏరియా:**

**డొమెస్టిక్ లా - ఇండియన్ జ్యూరిస్‌డిక్షన్**

- కంపెనీ లా / లేబర్ లా / వర్కర్స్ కాంపెన్‌సేషన్
- ట్రేడ్ మార్క్ లా, రిట్ పిటిషన్స్, హైకోర్టు & సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా
- సివిల్ లా, డెబ్ట్ రికవరీ
- క్రిమినల్ లా కన్జ్యూమర్ లా
- ఫ్యామిలీ లా స్పెషల్ లీవ్ పిటిషన్స్, రియల్ ఎస్టేట్ లా

**అంతర్జాతీయ లా - యు.ఎస్.ఏ. జ్యూరిస్‌డిక్షన్**

- ఇమ్మిగ్రేషన్ లా గ్రీన్ కార్డు / సిటిజన్‌షిప్ / పాస్‌పోర్టు రెన్యువల్
- కార్పొరేషన్ లా
- ఫ్యామిలీ లా సివిల్ లిటిగేషన్,
- ఇంటర్నేషనల్ డివోర్సులు క్రాస్ కంట్రీ జ్యూరిస్‌డిక్షన్

**యు.కె. జ్యూరిస్‌డిక్షన్ - ఇంగ్లాండ్ అండ్ వేల్స్**

- ఇమ్మిగ్రేషన్ లా పర్మనెంట్ రెసిడెన్సీ / సిటిజన్‌షిప్
- సివిల్ లిటిగేషన్ ఫ్యామిలీ లా

**మిడిల్ ఈస్ట్**

- ఎంప్లాయిమెంట్ సమస్యలు వర్కర్స్ కాంపన్‌సేషన్
- కాంట్రాక్టు అక్షన్స్

**ఇతర దేశాలు - పోలాండ్ / యూరోప్**

- ఫ్యామిలీ సెటిల్‌మెంట్, గ్రీన్ కార్డులు



**సంప్రదించండి**

+1 (917) 324-7803

srikaveti@hotmail.com ❖




# డాక్టర్ అమరేందర్ రావు గారికి గౌరవ పురస్కారం



కరీంనగర్ లోని బొమ్మకల్ ప్రకృతి చికిత్సాలయ వ్యవస్థాపకులు, నిర్వాహకులు అయిన డాక్టర్ తంగెడ అమరేందర్ రావు గారికి ప్రకృతి వైద్య విధానంలో వారు సలిపిన కృషికి, అందించిన సేవలకు గుర్తింపుగా "డా॥వెంకట్రావు" అవార్డు ప్రధానం చేసి గౌరవించారు.

ఐఎన్ఓ (ఇంటర్నేషనల్ నేచురోపతీ ఆర్గనైజేషన్), సూర్య ఫౌండేషన్, న్యూ ఢిల్లీ వారు మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో (నిర్వహించిన) నవంబర్ 18న నిర్వహించిన 4వ నేచురోపతీ డే సందర్భంగా డాక్టర్ అమరేందర్ రావు గారికి ఆయుష్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి ఈ అవార్డును ఢిల్లీలో ప్రధానం చేశారు.

డాక్టర్ అమరేందర్ రావు గారు 45 సంవత్సరాల తమ సుదీర్ఘ అనుభవంలో ప్రకృతి వైద్య విధానం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో చాలా కృషి చేశారు. తమకున్న అపారమైన అనుభవంతో 42 మాన్యువల్, 8 ఎలక్ట్రికల్ పరికరాలను రూపకల్పన చేసి, పూర్తిస్థాయిలో ఫిజియో థెరపీ సెంటర్ (రిహాబిలిటేటివ్ సెంటర్)ను ఏర్పాటు చేసి తద్వారా ఎంతోమందికి తమ సేవలను అందించారు. గడిచిన 20 సంవత్సరాలలోనే దాదాపు 2000 మందికి పైగా పక్షవాతం వచ్చిన రోగులను బాగు చేశారు. కాళ్ళు చేతులు పనిచేయని బీదవారైన ఎంతోమంది చిన్నారులకు ఉచిత చికిత్స అందించారు.

వృద్ధులకు, మధ్య వయస్కులకు వారి అనారోగ్య పరమైన ఇబ్బందులకు, వారి వయసుకు సరిపడే విధంగా శరీరంలోని అన్ని కీళ్ళకు, కండరాలకు వ్యాయామం అందించేటటువంటి 132 ఆసనాలకు రూపకల్పన చేసి దానిని "అమర్ యోగ" పేరున ప్రత్యేకమైన యోగాను ఏర్పాటు చేసి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.

అలాగే రోగులకు అవసరమైన పోషక విలువలు కలిగి, సహజమైన, రుచికరమైనటువంటి ఎన్నో వంటకాలను రూపొందించి "అమర్ డైట్" పేరున ప్రవేశపెట్టారు. వారి చేసేదే పదిమందికీ చెప్పడం, చెప్పిందే వారు ఆచరించడం డాక్టర్ అమరేందర్ రావు గారి ప్రత్యేకత. ప్రకృతి వైద్య సూత్రాలను సంపూర్ణంగా నమ్మి, ఆచరిస్తూ ప్రకృతి వైద్య రంగంలో అందరికీ ఉదాహరణంగా, స్ఫూర్తిదాయకమగా నిలుస్తున్నారు. ఇన్ని రకాల ప్రత్యేకతలు ఉన్నాయి కాబట్టే "డా॥ వెంకట్రావు" అవార్డు వారిని వెతుక్కుంటూ వచ్చింది.

ప్రకృతి, ప్రశాంత వాతావరణంలో అధునాతనమైన అన్ని చికిత్స సదుపాయాలతో 100 పడకల చికిత్సాలయాన్ని ఏర్పాటు చేసి తన అనుభవంతో మెరుగైన చికిత్సలను అందిస్తూ, ఎంతోమంది రోగులకు స్వాంతన కలిగిస్తున్న డా॥ అమరేందర్ రావు గారికి ఈ అవార్డు రావడం ఆనందకరం, అభినందనీయం. ❖

# కీ.శే. చింతలపల్లి రాఘవరావు గారి వర్ధంతి

మహబూబ్‌నగర్ జిల్లా వెలమ సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనమునందు కీ.శే. చింతలపల్లి రాఘవరావు గారి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు, జిల్లా వెలమ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ సి.ఆర్.భగవంతరావు గారు, సంఘం ప్రస్తుత అధ్యక్షులు శ్రీ పానుగంటి సతీష్ కుమార్ గారు, కోశాధికారి శ్రీ నాగేశ్వర రావు గారు, ఉపాధ్యక్షులు శ్రీ రామ్‌మోహన్ రావు గారు, భూపాల్ రావు గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ వై.వి.రావు గారు, శ్రీ మురళీధర రావు గారు, శ్రీ టి.వి. రావు గారు తదితరులు పాల్గొన్నారు. ❖



## అంతర్ జిల్లా స్విమ్మింగ్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున

# శ్రీమతి రంజితా రావు కాట్రగడ్డ

అంతర్ జిల్లా స్విమ్మింగ్ పోటీలో తెలంగాణ రాష్ట్రం తరపున మా గ్రూప్ మెంబర్ శ్రీమతి రంజితా రావు కాట్రగడ్డ, వయస్సు 63, పాల్గొని 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్, 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్, 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో రజత పతకాలను గెలుచుకున్నారు.

నవంబర్ 28, 2021న 17వ నేషనల్ మాస్టర్స్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ ఇండియా, మంగళూరులో శ్రీమతి రంజితా రావు కాట్రగడ్డ తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రజత పతకాన్ని మరియు 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో 2 కాంస్య పతకాలను మరియు 100మీటర్ల ఫ్రీస్టైల్‌లో రజత పతకాలను (వయస్సు వర్గం 61-65) గెలుచుకోవడం ప్రేరణ మరియు స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది.

**-అశోక్ కుమార్ జువ్వాడి, ఈసి మెంబర్, ఐవా** ❖



# పోలాడికి ఘన సన్మానం

## పోలాడి రామారావును సన్మానించిన ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు



ఓసీల సంక్షేమానికి, హక్కుల సాధనకు నిర్విరామంగా కృషి చేస్తున్న ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావును ఆల్ ఇండియా వెలమ సంఘం అధ్యక్షుడు ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు గారి సమక్షంలో జిల్లా వెలమ సంఘం అధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించి, మెంమెంటో అందజేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా వెలమ సంక్షేమ మండలికి ఓసి జేఏసీ తరఫున 75,000/– ఆర్థిక సహాయాన్ని పోలాడి రామారావు ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు జూపల్లి పృథ్వీధర్ రావు, సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్నమనేని పురుషోత్తమ రావు, నాయకులు చేకూరి అశోక్, బాణాపురం రంగారెడ్డి, పోకల సాయికుమార్, జోగినిపల్లి హన్మంతరావు, ఆవునూరి ప్రభాకర్ రెడ్డి, సాయికుమార్, పాశం కుమార్, నాయిని కమలాకర్ రావు, రాజగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణంలో సోమవారం నిర్వహించిన పద్మనాయక వెలమ సంక్షేమ మండలి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా వెలమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎం.ఎల్.సి. భానుప్రసాద్‌రావు సమక్షంలో ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావును పలువురు నాయకులు ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించి, దుశ్శాలువతో సత్కరించి, మెంమెంటోను అందజేశారు. ❖

### వెలమ మైత్రి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్ సరూర్‌నగర్‌లో ఉన్న వెలమ మైత్రి సంఘం 2022 సం॥నకు సంబంధించిన క్యాలెండర్‌ను ఆకర్షణీయంగా ముద్రింపజేసి అఖిల భారత వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారిచే 'ఐవా' ప్రాంగణంలో ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి సంఘ ప్రధాన కార్యదర్శి సురభి వాసుదేవరావు, కార్యనిర్వాహక కార్యదర్శి పి.రామారావు, సంయుక్త కార్యదర్శి సి.చంద్రశేఖర్ రావు ఐవా పాలక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ❖



# స్మృత్యాంజలి



జననం :
15-08-1948

మరణం :
01-02-2001

## స్వర్గీయ కాసుగంటి విజయ రామారావు గారు

నిజామాబాద్ జిల్లా, బాద్గున వాస్తవ్యులు

**భార్య : కాసుగంటి సువర్ణ**

కొడుకు - కోడలు :
**కాసుగంటి కళ్యాణ్ రావు - లక్ష్మి**

కూతుర్లు - అల్లుళ్ళు :
**మెసినేని లత - శ్రీనివాసరావు**
**చెప్యాల లావణ్య - రాధాకిషన్ రావు**

మనుమళ్లు, మనుమరాండ్లు : కాసుగంటి గ్రీష్మ, కాసుగంటి అర్జున్ విజయ రామారావు, మెసినేని కీర్తన, మెసినేని ధర్శని, చెప్యాల వేద, చెప్యాల వరుణ్



# యాదిలో

# సిబ్బాడి లక్ష్మీదేవి-మాధవరావు దంపతులు

"సామాన్యుడు మాన్యుడిగా ఎదిగాడు" అన్న నానుడి సిబ్బాడి దంపతులు కీ॥శే॥ లక్ష్మీదేవి-మాధవరావు దంపతులకు సరిగ్గా సరిపోతుంది. వారు మాన్యులైనారు. మంచివారై మనముందు నిలిచారు, మార్గదర్శకులై ఆదర్శవంతంగా వెలిగారు. తేదీ: 14-03-2021 నాడు రాత్రి 12-15 గంటలకు దంపతులు ఇద్దరూ 5 నిమిషాల వ్యవధిలోనే పరమపదించారు. మాధవరావుగారు మన ఎఐవిఎ ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్‌లో సీనియర్ మెంబరుగా ఉంటూ వచ్చారు. మన వారన్నా, మన కార్యకలాపాలన్నా వీరికి కడు ప్రీతి.

మనకు స్వాతంత్ర్యం రాక పూర్వము తేదీ: 01-01-1941న మాధవరావుగారు నాటి మెదక్ జిల్లా, రామాయంపేట మండలం చలిమెడ గ్రామములో స్వర్గీయ హన్మంతరావు గార్లకు జన్మించారు. ఆ కాలములో విద్యా సౌకర్యములు అంతగా లేకుండెను. అయినా మాధవరావుగారు కష్టపడి హెచ్ఎస్‌సి వరకు చదివి, అప్పుడప్పుడే ప్రారంభమైన నిజామాబాదు ఐటిఐ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొంది, మెకానిక్ విభాగంలో ఉత్తీర్ణులైనారు. ఆ సమయంలో మెదక్ జిల్లా రామచంద్రాపురంలో బిహెచ్ఇఎల్ (భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ సంస్థ) అప్పుడప్పుడే ఏర్పాటు

అయినది. ఆ సంస్థలో మాధవరావు ఉద్యోగం సంపాదించారు. మాధవరావుగారి స్నేహితుడు, సహచరుడు, ప్రస్తుత బిహెచ్ఇఎల్ కార్మిక నాయకుడు యెల్లయ్య వీరి గ్రామం దగ్గర గల నివాసి మాధవరావు గారితో స్నేహం ఏర్పడింది. వారిద్దరూ చాలా సంవత్సరములు కార్మిక నాయకులై ఓ వెలుగు వెలిగారు. వారి హవా చూపించుకున్నారు. ప్రముఖ కార్మిక నాయకులు మహదేవ్‌సింగ్, వెంకటస్వామి, సంజీవరెడ్డి గారులతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. కార్మికుల సంక్షేమానికై, బాగుకై, మంచికై ఎన్నో పోరాటాలు చేసి అంతటా ముందుండేవారు అని విన్నాము.

ఆ తర్వాత మాధవరావు గారు ఎన్.టి.యు.సి. జనరల్ సెక్రటరీగా తమ సేవలను అందించారు. సిలికా ప్యాండ్ ఫౌండరీ పెట్టి ఆంధ్రా నుండి ప్రత్యేకంగా చీరాల నుండి పనికివచ్చే ఇసుకను తెచ్చి హెచ్.టి.ఎమ్.ఎల్, బి.హెచ్.ఇ.ఎల్. కు సప్లయి చేసేవారు. ఆ తరువాత 1970లో లక్ష్మీ ఇంజనీరింగ్ స్థాపించారు. అది ఇప్పటికీ నడుస్తూనే ఉంది.

ఈ ఆరాట పోరాటాల మధ్యలో మహబూబ్‌నగర్ జిల్లా, కొల్హాపూర్ తాలుకా, ఎనమెట్లు గ్రామమునకు చెందిన వాలా చూడమ్మ, రాఘవరావుదంపతుల కనిష్ట పుత్రిక లక్ష్మీదేవి గారితో మాధవరావుగారి వివాహము జరిగింది. లక్ష్మీదేవిగారిలో గర్వము, ఈర్ష్య, అసూయ, ద్వేష భావమూ, పక్షపాతమూ అన్న విషయాలు లేకుండెను. భర్త మాధవరావుగారితో ప్రశాంతంగా, నిండుగ, పరస్పర అవగాహనతో వారి జీవితం ఆదర్శంగా కొనసాగింది. లక్ష్మీదేవిగారిది వానాకాలం చదువైనా, తెలివితేటలు, గ్రాహక శక్తి, జ్ఞాపకశక్తి అపారము. బంధువులు గూడా ఈ కుటుంబానికి ఎక్కువ. ఆ కాలములోబంధువుల రాకపోకలు ఎక్కువే. ప్రతిదినమూ దాదాపు 20 మందికి భోజన సౌకర్యాలు అమర్చేవారు ఆ దంపతులు.

లక్ష్మీదేవి, మాధవరావు దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు పూర్ణ చందర్‌రావు (శ్రీధర్), చిన్న కుమారుడు ప్రతాపరావు (శశిధర్). ఇద్దరికీ మంచి చదువులు, విద్యాబుద్ధులు నేర్పించి సమాజ ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. ఆ దంపతులు ఎందరో బీద, పేద విద్యార్థులకు వారి చదువులకై ఫీజులు కట్టి ఆర్థికంగా ఆదుకుని, పుస్తకాలు, బట్టలకు సహాయం అందించి ఆదుకన్నారు. వారి బాగోగులను శ్రద్ధగా చూసిన ఉదారులు. ఇద్దరు కుమారులను 'పెద్దోడా', 'చిన్నోడా' అని పిలుచుకునేవారు.

మాధవరావు-లక్ష్మీదేవి దంపతుల పెద్ద కుమారుడు పూర్ణచందర్‌రావు మెకానికల్ ఇంజనీరింగ్ చేసి, ఉన్నత చదువులకై అమెరికా వెళ్ళి ఎం.ఎస్. చేసి దాదాపు 30 ఏండ్లకు పైగా అక్కడే మ్యాచుషెట్స్ స్టేటు బోస్టన్‌లో అమెరికా పౌరసత్వం పొంది దాదాపు అక్కడే స్థిరపడదామనే తలంపుతో ఉన్నారు. పూర్ణచందర్‌రావు గారికి నాటి కరీంనగర్ జిల్లా, నేటి జగిత్యాల జిల్లా, ధర్మపురి మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన తవ్వాడి వసుమతీ దేవి రాంచందర్ రావు దంపతుల చిన్న కుమార్తె ల॥సౌ॥ శ్రీకుమారితో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు కూతుర్లు. పెద్ద కూతురు యశస్విని, ఎంబిబిఎస్ పూర్తిచేసి పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కై ప్రయత్నం చేస్తున్నది. చిన్న కూతురు 'సన్నిధి' అమెరికాలో అకౌంటెంట్ కోర్సు పూర్తి చేస్తున్నది.

మాధవరావు దంపతుల చిన్న కుమారుడు ప్రతాప్ గారు కరీంనగర్ వాస్తవ్యులు రిటైర్డ్ అటవీ శాఖాధికారి.కీ॥శే॥ ముకుందరావు గారి కూతురు జయలక్ష్మి గారితో వివాహం జరిగింది. ప్రతాపరావు-జయలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు. వీరిద్దరూ ఇంజనీరింగ్ చేశారు. పెద్ద కుమారుడు 'భావిక్' తన మేనమామ కూతురు రోషన్‌ను వివాహం చేసుకుని దంపతులిద్దరూ ప్రస్తుతం కెనడాలో ఉంటున్నారు. చిన్న కుమారుడు 'భవిష్య' ఆస్ట్రేలియాలో ఎం.ఎస్. చేసి ఇటీవలే ఇండియా వచ్చి తండ్రి వ్యవహారాలలో సహాయపడుతున్నారు.

లక్ష్మీదేవి-మాధవరావు దంపతులు దయ, జాలి, కనికరం, ప్రేమ, సాన్నిహిత్యం కోరుకుని అమలు జరిపేవాళ్ళు. బోరంపేటలో గల మన 'సీనియర్ సిటిజన్ హోం' కై స్థలము వెదుకుటలో మన మాజీ అధ్యక్షులు, దాత అయిన కీ॥శే॥ వడ్డేపల్లి నర్సింగరావు గారికి మాధవరావుగారి కుటుంబం, వారి కుమారుడు ప్రతాప్ గారు అండగా ఉండి ఆ స్థల సేకరణ గావించినారు. ఆ తర్వాత మాధవరావుగారి చిన్న కుమారుడు ప్రతాప్ గారు తాను కూడా స్థలం కొనుక్కుని అక్కడ ఇల్లు కట్టినారు. వారి బోరుబావిలోనుండే దాదాపు 12 ఏండ్లు మన సీనియర్ సిటిజన్ హోంకు పుష్కలంగా నీరు సప్లయి చేయడం జరిగింది. అదొక పుణ్య కార్యముగా భావించినారు ఆ కుటుంబ సభ్యులు. మన సీనియర్ సిటిజన్ హోంలో ఓ కాటేజ్ నిర్మాణానికై ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ కు విరాళం ఇచ్చిన పుణ్యమూర్తులు. ఆకుటుంబ సభ్యుడు, మాధవరావుగారి చిన్న



కొడుకు ప్రతాప్ గారు మన వసతిగృహ విద్యార్థులకు ఉపకార వేతనాలు మరియు ఆర్థికంగా విద్యార్థులను ఆదుకోవడం లాంటివి చేస్తూ వస్తున్నారు.

మాధవరావుగారు ఎవరో చెప్పగా విని, వారి వంశ మూలాలు వెతికి, మాజీ అధ్యక్షులు శ్రీ లక్ష్మీనర్సింహ గారి తండ్రిగారు ప్రముఖ న్యాయవాది మాజీ మంత్రివర్యులైన శ్రీ సి. ఆనందరావుగారు వీరికి చెందిన వారే అని ఆరా తీసి వీరి ముత్తాత, వారి ముత్తాత ఒకరే అని తెలుసుకుని అందరూ కలిసి ఆ ప్రాంతపు అప్పటి ఎంఎల్ఏ గారైన శ్రీ ఎ. విఠల్‌రెడ్డి గారిని వెంటబెట్టుకుని చలిమెడ గ్రామం సందర్శించారు. ఈ విషయం తెలిసి గ్రామస్తులంతా చాలా ఉత్సాహంగా చప్పుళ్ళతో వీరిని ఎదుర్కొని గ్రామ సావిడిలో ఓ పెద్ద సమావేశం ఏర్పర్చినారు. గ్రామంలో వయసు మళ్ళినవారు కొందరు ముందుకువచ్చి ఆనందరావు, మాధవరావుగార్ల పూర్వీకులను తలుచుకుని ముచ్చట్లు చెప్పుకున్నారు.

ఆ తర్వాత గ్రామస్తులు ఆనందరావు గారిని 'మీరు మా దగ్గరకు వచ్చిన గుర్తుగా ఏమైనా చేయండి' అనగా ఆనందరావుగారు మధ్యలో గల గుడిని పునరుద్ధరించండి అని అడుగగా ఆనందరావుగారు మాధవరావుగారి సహాయంతో రామడుగు నుండి విగ్రహాలు తెప్పించి ఘనంగా దేవాలయం మళ్ళీ నిర్మించారు.

సౌమ్యుడు, మృదు స్వభావి అయిన మాధవరావు గారు, పరోపకారిణి, ఉత్తమురాలు అయిన లక్ష్మీదేవిగారు ఒకేరోజు, ఒకేసారి మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటు. ఆ హఠాత్ సంఘటన వారికి సంబంధించిన వారందరినీ కలచివేసింది. "పుట్టిన వారు గిట్టక తప్పదు కదా!" అన్నది సత్యము. వారిద్దరూ అకస్మాత్తుగా ఒకే సమయంలోజంటగా మరణించడం అన్నదే వింత. అదొక వెలితి. కాలచక్రం తిరుగుతూనే ఉంది. వారి యాదిలో ......

– అశోక్ కుమార్ జువ్వాడి

ఈసి మెంబర్ ❖



# జాతస్య మరణం ధృవం

మీ దివ్య స్మృతులతో, అశృతప్త నయనాలతో...

**కుమారులు**

సిబ్బాడి పూర్ణచందర్ రావు - శ్రీమతి సిబ్బాడి శ్రీకుమారి

సిబ్బాడి ప్రతాపరావు - శ్రీమతి సిబ్బాడి జయలక్ష్మి

**మనుమలు - మనుమరాండ్రు**

1. సిబ్బాడి భావిక్-శ్రీమతి రోషన 2. సిబ్బాడి భవిష్య, 1. డా॥ సిబ్బాడి శ్రీయస్విని, 2. సిబ్బాడి సన్నిధి

## ప్రముఖ నేత్ర వైద్యులు డా॥వేంకటేశ్వరరావు సతీమణి

# పారేపల్లి కమలాదేవి పరమపదం



ఐవా సీనియర్ సభ్యుడు, ప్రముఖ నేత్ర వైద్యులు డా॥ పారేపల్లి వేంకటేశ్వరరావు గారి సతీమణి శ్రీమతి కమలాదేవిగారు 8 ఫిబ్రవరి 2022 మంగళవారం నాడు పరమపదించారు. అవిభక్త నల్గొండ జిల్లా సూర్యపేట తాలూకాలో ప్రస్తుతం మండల కేంద్రంగా ఉన్న చివ్వెంల గ్రామానికి చెందిన డా॥వేంకటేశ్వరరావుగారు 1950వ దశకంలోనే లక్డీకాపూల్, హైదరాబాదులో స్థిరపడి ప్రముఖ నేత్రవైద్యులుగా ప్రసిద్ధిచెందారు. డా॥రావుగారు సరోజనీ దేవి కంటి ఆసుపత్రి మరియు గాంధీ ఆసుపత్రిలలో పనిచేసి సివిల్ సర్జన్‌గా ప్రమోషన్ పొందినప్పుడు సరోజనీ దేవి కంటి ఆసుపత్రిలో సూపరెంటెండెంట్‌గా అవకాశం రాక కర్నూలు జనరల్ ఆసుపత్రి సూపరెంటెండెంట్‌గా ట్రాన్స్‌ఫర్ కావడంతో 10సం॥రాలకు పైగా సర్వీసు ఉన్నప్పటికీ స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసి, బర్కత్‌పుర, హైదరాబాదులో ప్రాక్టీసు కొనసాగించారు. ఆ రోజుల్లో వీరి దగ్గరకి తెలంగాణాలోని అన్ని జిల్లాల నుంచి ఎందరో పేషెంట్స్ వచ్చేవారు. డా॥వేంకటేశ్వరరావుగారు-కమలాదేవి గారికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. ఉన్నత చదువులతో చిత్రకారిణిగా పేరున్న అనంతలక్ష్మి పెద్ద కూతురు. వారి భర్త జువ్వాడి దేవీప్రసాద్, గత రెండు దశాబ్దాలుగా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌లో డైరెక్టర్‌గా ఉంటూ కూడా ఐవాకు వివిధ హోదాల్లో సేవలందించిన విషయం మనకు తెలుసు. యల్.యల్.బి చదివిన రెండవ కూతురు విజయలక్ష్మి భర్త గంగవెల్లి హనుమంతరావు ఫార్మా రంగంలో స్థిరపడ్డారు. మూడవ కూతురు వినోదిని అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. వీరి భర్త గోన కిషన్‌రావు నార్త్ కరోలినాలో వ్యాపార రంగంలో ఉన్నారు. కుమారుడు శ్రీనివాసరావు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. అతని భార్య సుచిత (మందమర్రి లక్ష్మణరావు పెద్ద కుమార్తె) కూడా అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. కమలాదేవిగారి తండ్రి కీ॥శే॥ పిన్నెంటి మాధవరావు (పంతిని గ్రామం) 4 దశాబ్దాల క్రితం ఐవా బాలుర వసతి గృహానికి లక్ష రూపాయల విరాళం ఇచ్చారు. ఉత్తమ ఇల్లాలుగా ప్రేమానురాగాలు పంచిన కమలాదేవిగారు ఎందరో బంధువులకు ఇతోధికంగా సహాయం చేసేవారు. మరణం మరణించిన వారికి ఐహిక భాదల నుండి విముక్తిని ప్రసాదించే ఒక వరం కావచ్చు, కానీ వారి కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు మాత్రం తీరని లోటు. భగవంతుడు కమలాదేవిగారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఐవా కోరుతోంది.

**- అశోక్ కుమార్ జువ్వాడి**

**ఈసి మెంబర్, ఐవా** ❖

# సాహితీ సేవలో...

# జువ్వాడి నర్సమ్మ - యశ్వంతరావు ఫౌండేషన్

## శ్రీ పాతూరి కొండలరెడ్డికి విశిష్ట ప్రతిభా పురస్కారం..

## శ్రీ జువ్వాడి రాంచందర్‌రావు గారు వ్రాసిన "జ్ఞాపక సుమాలు" పుస్తక ఆవిష్కరణ

గ్రామీణ ప్రాంతాలలో సమాజాభివృద్ధికి ఆర్థిక, రాజకీయ, వ్యవసాయ, పారిశ్రామిక, సాహితీ, సాంస్కృతిక, కళారంగాలలో కృషి చేస్తున్నవారికి జువ్వాడి నర్సమ్మ-యశ్వంతరావు ఫౌండేషన్ ప్రతి సంవత్సరం విశిష్ట ప్రతిభా పురస్కారంలో నగదు బహుమతితో పాటు ప్రత్యేకంగా రూపొందించిన జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరిస్తుంది. మన ఎదుగుదలలో కీలకపాత్ర పోషించిన సమాజానికి తిరిగి సేవచేయాల్సిన బాధ్యత అందరిదీ. సుమారు 3 సంవత్సరాల క్రితం శ్రీ జువ్వాడి దేవీప్రసాద్ మరియు వారి కుటుంబ సభ్యులు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సమాజసేవకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా తమవంతు బాధ్యతగా ఈ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. విద్య, ఉపాధి, సంస్కృతి ప్రధాన అంశాలుగా ఈ ఫౌండేషన్ సేవలందిస్తోంది. కీ॥శే॥ జువ్వాడి నర్సమ్మ, యశ్వంతరావు దంపతులు కరీంనగర్ జిల్లా, ధర్మపురి మండలం, తిమ్మాపురం గ్రామానికి చెందినవారు. ఆ కాలంలో యశ్వంతరావుగారు గ్రామంలో ప్రతినిత్యం గొంతెత్తుతూ ఎన్నో పద్యాలు చదివేవారు. 19వ శతాబ్దం మొదట్లో వారి తల్లి కాంతమ్మ గారు కూడా రామాయణ, భారత, భాగవతాలను శ్రావ్యంగా గొంతెత్తి చదువుతూ ప్రతి సాయంత్రం గ్రామస్తులకు వినిపించేవారట. నర్సమ్మ గారు కరీంనగర్‌లో పుట్టి పెరిగినారు. వివాహం తరువాత తిమ్మాపురం వచ్చి 80 ఏండ్ల క్రితం ఆంధ్రప్రభ వారపత్రికకు వార్షిక చందా కట్టి తెప్పించుకునేవారు.

11 డిసెంబరు 2021 రోజున సికింద్రాబాద్ B.H.E.L కమ్యూనిటీ హాలులో "జువ్వాడి నర్సమ్మ-యశ్వంతరావు ఫౌండేషన్" వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ పాతూరి కొండల్‌రెడ్డి గారికి జువ్వాడి నర్సమ్మ-యశ్వంతరావు విశిష్ట ప్రతిభా పురస్కారం అందజేశారు మరియు జువ్వాడి రాంచందర్‌రావు గారి కవితా సంకలనం "జ్ఞాపక సుమాలు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ తంగెడ కిషన్‌రావు గారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ అకాడమీ అధ్యక్షులు, ప్రముఖ కవి శ్రీ జూలూరు గౌరీశంకర్ గారు, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటి ప్రొఫెసర్ శ్రీ పిల్లలమర్రి రాములుగారు, ప్రముఖ కవి కాళోజీ పురస్కార గ్రహీత శ్రీ కోట్ల వెంకటేశ్వరరెడ్డి గారు, సన్మాన గ్రహీత, పద్య పరిమళం సారథి శ్రీ పాతూరి కొండల్ రెడ్డి గారు, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీమతి గుండి వారిజరాణి గారు పాల్గొన్నారు. ఐవా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవీప్రసాద్ గారు ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

గుండి వారిజరాణి గారు తనదైన శైలిలో జువ్వాడి రాంచందర్‌రావు గారు రాసిన "జ్ఞాపక సుమాలు" కవితా సంకలనాన్ని సభకు పరిచయం చేశారు. వారిజరాణి గారు ధర్మపురి కీర్తి కిరీటంలోని కలికి తురాయి, ప్రముఖ పండితుడు



ఎందరితోనో ఆరాధించబడిన కీ॥శే॥ గుండి రాజన్నశాస్త్రులగారి మనమరాలు. వారిజ గారు జ్ఞాపక సుమాలులో కొన్ని కవితలు "నాటి నా జ్ఞాపకాలు" "వెలుగుతున్న తెలంగాణ" "నాన్నకు ప్రేమతో"లను విశదీకరించారు.

శ్రీ జూలూరు గౌరీశంకర్ గారు మాట్లాడుతూ దేవి ప్రసాద్ గారు వారి సోదరులు తమ తల్లిదండ్రుల పేరున ఓ ట్రస్టు ప్రారంభించి మంచి పనులను నిర్వర్తించడం చాలా హర్షించతగ్గ విషయమైన, సమైక్య జీవనాన్ని కోరే సంస్కృతి, సెక్యులర్ భావాల పురిటి గడ్డ మన తెలంగాణ అని అన్నారు. శ్రీ రాంచందర్‌రావు గారు వారి అనుభవాలను రంగరించి, కొత్త-పాత మేలు కలయికతో "జ్ఞాపక సుమాలు" రాసి తమ ఆలోచనలు మనతో పంచుకున్నారు అని చెప్పారు. తెలంగాణా సంస్కృతిని కొంత మనకు జ్ఞాపకం చేశారని, మత భావాలను, అనుభవాలను ఈ పుస్తకం ద్వారా పాఠకులకు తెలిపారని అన్నారు. దేవీప్రసాద్ సోదరులు తమ తల్లిదండ్రుల పేరిట ప్రతి సంవత్సరం విశిష్ట ప్రతిభా పురస్కారాన్ని అందజేసి సత్కరించడం హర్షించదగ్గ విషయమన్నారు.

హైద్రాబాదు సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు విభాగం ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు గారు నాటి సమావేశమునకు అధ్యక్షత వహించారు. వారు గ్రంథాన్ని విశ్లేషిస్తూ మొదటిసారైనా "రచయిత వారి భావాలను చక్కగా వ్యక్తీకరించారని, పాత-కొత్తల మేలి కలయికలు చేసారని, వీరి కుటుంబం ఓ మంచి పనికి శ్రీకారం చుట్టారని, రాంచందర్‌రావు గారు తెలంగాణా తల్లికి నీరాజనాలు సమర్పించారని, దేవిప్రసాద్‌గారి సోదరులు తమ తల్లితండ్రులకు సముచిత గౌరవం ఇచ్చి ప్రతి ఏటా ఓ పండగలా జరుపుకుని వారలకు స్మృత్యంజలి ఘటించడం చాలా మంచి విషయం అన్నారు. ప్రతి సంవత్సరం ఓ ప్రతిభావంతున్ని సముచితంగా సత్కరించడం ఆహ్వానించదగిన విషయమని అన్నారు. జువ్వాడి వంశం కీర్తి 'జవ్వాది సుగంధ ద్రవ్యం' పరిమళంగా విస్తరించాలని ఆకాంక్షించారు.

ప్రముఖ కవి కాళోజి పురస్కార గ్రహీత శ్రీ కోట్ల వెంకటేశ్వరరెడ్డి గారు మాట్లాడుతూ నేటి టి.విలు, ఆడియోలు, వీడియోల కాలంలో ప్రత్యక్ష్యంగా పసందైన ఇలాంటి కార్యక్రమం జరుపడం ఆహ్వానించదగిన విషయమని, అనుభవం అంతగా లేకున్నా "జ్ఞాపక సుమాలు" పుస్తకంలో అర్థవంతమైన అనుభవాలున్నాయని, ఇది ఇప్పుడిప్పుడే వికసిస్తున్న పుష్పమని, నేటి కాలములో పుస్తకాలు చదవడం చాలా తక్కువని, చదివే అభిరుచి యువకులలో అంతగా లేదని నేటి యువత పుస్తకాలు చదవడం అలవరచుకోవాలని అన్నారు. మిత్రుడు దేవిప్రసాద్ కుటుంబం వారికి తోచిన రీతిలో సాహితీ రంగానికి సేవలు చేస్తున్నారని, వారి తల్లిదండ్రుల పేరుపైన



తెలుగు యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొ॥ తంగెడ కిషన్ రావు గారితో దేవీప్రసాద్ జువ్వాడి, అశోక్ జువ్వాడి

ఓ ఫౌండేషన్‌ను స్థాపించి ఈ విధంగా కార్యకలాపాలు జరుపడం చాలా హర్షనీయమని, ఒకవైపు కవులను గుర్తించి వారికి సాధరంగా సన్మానం చేసి మరోవైపు ఆర్థికంగా ఆదుకోవడం అపురూపమైన విషయమని ఇది నాణేనికి బొమ్మ బొరుసువంటిదని అని అన్నారు.

ముఖ్య అతిథి తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీ తంగెడ కిషన్‌రావుగారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను విద్యావంతులు, కవులు ప్రోత్సహించాలని, రాంచందర్‌రావుగారు ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ అయిన తర్వాత ఈ సాహసానికి పూనుకున్నారని అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సముచిత గౌరవం దక్కడం తెలుగు సమాజంలో ఉందని, మన సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నతమైనవని, విశిష్టమైనవని వాటికి అంత వైభవముందని, కవుల కవిత, వారి కావ్యాలలో జీవన యానం చేస్తుందని, బ్రహ్మనాయుడు కాలం నుంచే ఉన్నత సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన చరిత్ర మనకు తెలుసని, జువ్వాడి సోదరులు ఇలాంటి పనులు ఇంకా ఎన్నో నిర్వహించాలని కోరుకుంటున్నానని అన్నారు.

పద్యపరిమళం సారథి శ్రీ పాతూరి కొండల్‌రెడ్డిగారికి జరిగిన ప్రతిభా పురస్కార సన్మానంలో శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి, సన్మానపత్రం సమర్పించి, రూ॥10,116/- అందజేసారు. సన్మాన గ్రహీత శ్రీ పాతూరి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ జీవితంలో తనకు సన్మానం జరగడం మొదటిసారి అని అందుకు జువ్వాడి నర్సమ్మ- యశ్వంతరావు ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పద్య ప్రాసస్త్యానికి కృషి ఇప్పుడిప్పుడే ప్రారంభమైందని, తాను వేరే ఏ ఇతర కార్యకలాపాలు పెట్టుకోక రోజుకు 10-12 గంటలు ఈ బృహత్తర కార్యక్రమానికి అంకితమైనానని, తాను చేస్తున్న రామాయణ, భారత ప్రాజెక్టుల గురించి కూడా వివరించారు. దేవీప్రసాద్ సోదరులు వచ్చిన పెద్దలను, కవులను శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు.

వందన సమర్పణ తర్వాత విందు భోజనాలతో ముగిసిన ఈ సమావేశంలో శ్రీయుతులు జోగినపల్లి చంద్రశేఖర్‌రావు, కల్లెపు జశ్వంతరావు, చెన్నాడి బాలకిషన్‌రావు, సుద్దాల సత్యనారాయణరావు, జువ్వాడి అశోక్ కుమార్, మరియు ఎంతోమంది వెలమ బంధువులు పాల్గొన్నారు. ❖

# కాకులమర్రి శ్రావ్య






అమెరికాలోని సియాటిల్ నగరంలో స్థిరపడి మైక్రోసాఫ్ట్ సంస్థలో పనిచేస్తున్న కాకులమర్రి లక్ష్మీనరసింహారావు, ఆరతి గార్ల కుమార్తె శ్రావ్య చిన్నతనం నుండి చదువులో ప్రతిభ కనబరిచి రైస్ యూనివర్సిటీ, జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ మరియు ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన విశ్వవిద్యాలయాల్లో అర్హత సాధించింది. రైస్ యూనివర్సిటీని ఎన్నుకొని 18 సంవత్సరాల చిరు ప్రాయంలోనే బ్రెజిల్ దేశానికి యూనివర్సిటీ తరఫున ప్రాతినిధ్యం వహించి అక్కడి డాక్టర్ల ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో కూడుకున్న వైద్య పరికరాల మీద పరిశోధన చేసింది. ఈ పరిశోధనను రైస్ విద్యాలయంలో కొనసాగించి, రైస్ యూనివర్సిటీ డిస్టింక్షన్ ఇన్ రీసెర్చ్, గిల్బర్ట్ హర్మన్స్ అవార్డ్ మరియు ఎన్నో పురస్కారాలు సాధించింది. చిన్నతనం నుండే సేవాభావం, నాయకత్వ లక్షణాలు అలవరుచుకొని TEDX, వరల్డ్ గ్లోబల్ హెల్త్ కాన్ఫరెన్స్ మరియు ఎన్నో సమావేశాల్లో ప్రసంగించింది. రైస్ యూనివర్సిటీ నుంచి పట్టభద్రురాలై, ఎన్నో వైద్య కళాశాలలో అర్హత సాధించింది. ప్రస్తుతం డల్లాస్ నగరంలో యూటీ సౌత్ వెస్టర్న్ మెడికల్ సెంటర్‌లో మొదటి సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తూ ఉంది. ఆర్థోపెడిక్ సర్జన్ అయి, శాయశక్తులా సమాజానికి సేవ చేయాలనేది తన కోరిక.

ఏటూరునాగారం వాస్తవ్యులైన కీర్తిశేషులు కాకులమర్రి రామారావు, అనసూయాదేవి – తాతయ్య, నానమ్మలు మరియు మాక్లూర్ వాస్తవ్యులైన బోయినపల్లి పురుషోత్తం రావు, లక్ష్మీదేవి – తాతయ్య, అమ్మమ్మల దీవెనలతో శ్రావ్య ఎంతో ప్రగతి సాధించి సమాజానికి సేవ చేయాలని కోరుకుంటున్నాము. ❖

## ఎంబిబిఎస్‌లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన 'సంజన'



ముస్తాబాద్ మండలంలోని మారుమూల ప్రాంతం రాంరెడ్డిపల్లె గ్రామానికి చెందిన గన్నమనేని వెంకటేశ్వరరావు, సరిత దంపతుల కుమార్తె సంజన ఎంబిబిఎస్‌లో ఆల్ ఇండియా ర్యాంకు సాధించింది. డాక్టర్ కావాలనే ఆశయంతో విద్యార్థి దశ నుండి ఎంతో పట్టుదలతో కష్టపడి చదివి ఆల్ ఇండియా లెవెల్‌లో ఎంబిబిఎస్‌లో ర్యాంకు సాధించింది.

ఈ సందర్భంగా సంజన మాట్లాడుతూ తల్లిదండ్రుల కల నెరవేర్చాలి అన్న నాయొక్క సంకల్పం, మారుమూల ప్రజలకు సేవలు అందించాలనే నాయొక్క లక్ష్యం ఎంబిబిఎస్‌లో ఆల్ ఇండియా లెవెల్‌లో ర్యాంకు సాధించేలా చేసింది అని అన్నారు. సంజనను అభినందిస్తూ రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాంపల్లి పోచయ్య, మాజీ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు, వ్యాపారవేత్త జూకంటి హనుమంతరావు, భారతి, నారాయణ రావు, వజ్రమ్మ, గ్రామస్తులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ❖

# చీటి వంశము వారి ఆత్మీయ కలయిక





నేటి పోటీ ప్రపంచములో మనుషులు సంపాదనపై దృష్టి సారించి యాంత్రికంగా మారుతున్నారు. ప్రొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరకూ ఎన్నో ఒడిదుడుకుల జీవన ప్రమాణాన్ని సాగిస్తున్నారు.

పెద్ద పేరున్న చీటి వంశము వారందరం ఒకరికి ఒకరు కలవ లేక ఎక్కడెక్కడో ఉండి అందరమూ ఒకేసారి కలవ లేకపోతున్నాము. ఇట్టి ఉరుకుల, పరుగుల జీవన యాత్రలో అలసి, సొలసిన మన చీటి వంశము వారందరము కలసి ఆనందాన్ని పంచుకుంటూ, ఐకమత్యాన్ని పెంపొందించుకొనే ఉద్దేశ్యముతో ఆత్మీయ కలయికతో అందరి కుటుంబాలు మాట్లాడుకోవాలని కరీంనగర్‌లో బ్రహ్మాండమయిన సమావేశము జరుపుకున్నాము. పెద్దలు, పిల్లలు అనే భేదము లేక చాలా దూరములో ఉన్నవాళ్ళందరూ ఆత్మీయ కలయికలో కలిసి అధిక ఆనందాన్ని పంచుకొన్నాము.

ఈ కలయిక సమావేశము చీటి విజయ, ప్రమీల, ప్రహ్లాద్‌రావు, రమేష్‌రావు, ప్రకాశ్‌రావు, ప్రతాప్‌రావు, ప్రసాద్‌రావు, హన్మంతరావు, శ్రీనివాసరావు, అజిత్‌రావు, వేణుగోపాల్‌రావు, విజయ్....వీరి ఆధ్వర్యంలో అందరి కుటుంబాలను ఆహ్వానించి "చీటి వంశము వారి ఆత్మీయ కలయిక' ఘనముగా జరిపించినారు.

–శ్రవణ్‌రావు, కరీంనగర్




# ఐవా ఆధ్వర్యంలో మకర సంక్రాంతి సంబరాలు

మకర సంక్రాంతి రోజున సూర్య భగవానుడు మకరరాశిలో ప్రవేశిస్తాడు. ప్రతి ఏటా మకర సంక్రాంతి పర్వదినాన్ని జరుపుకోవడం మన తెలుగువారి సాంప్రదాయం. ఈ పండుగను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో సంక్రాంతి గానూ, తమిళనాడులో పొంగల్‌గా జరుపుకుంటారు. అన్నదాతలకు ఇష్టమైన పండుగ. రైతన్నలకు సిరులు కురిపించే పంట చేతికి వచ్చే తరుణమిది. సంక్రాంతికి ముందు వచ్చేది భోగి. తరువాత కనుమ పండుగ. ఈ మూడు రోజులు కుటుంబ సంభ్యులందరు రకరకాల పిండివంటలతో ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు.

ఐవా ఆధ్వర్యంలో మహిళా కమిటీ నేతృత్వంలో ఈ పర్వదిన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు.

సంక్రాంతి పండుగకు ఒక విశిష్టత ఉన్నది. నూతన సంవత్సరం ఆరంభానికి నెల రోజుల ముందునుండే పండుగ హడావుడి ప్రారంభమవుతుంది. ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో అలంకరించి సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలుకుతారు. హరినామ కీర్తనలతో హరిదాసులు వేకువ ఝాము నుండే ప్రతి ఇంటి గడప తడతారు. గంగిరెద్దులు, కోడి పందాలు, ఎడ్ల పందాలు గాలి పటాలు ఎగురవేయటం.... ఈ పండుగకు కొత్త శోభనిస్తాయి. ఇంటిల్లిపాది తమ జీవనయానంలో ఎక్కడున్నా పండుగ నాటికి స్వంత ఊరు చేరుకుంటారు. పిండి వంటల తయారీకి నెల రోజుల ముందే హడావిడి మొదలవుతుంది. అరిసెలు, సకినాలు ఈ పండుగలో ప్రాముఖ్యం సంతరించుకుంటాయి. పిల్లా-పాపలు పతంగులు ఎగురవేస్తూ కేరింతలు కొడు తుంటారు. ఒకరకంగా మన తెలుగు రాష్ట్రాలలో పతంగుల



పండుగ అని కూడా అంటారు. సంక్రాంతి రోజు వేకువ ఝామున లేచి, తలంటు స్నానం చేసి తెలుగింటి ఆడపడుచులు ఇంటి ముంగిట ముగ్గులు పెడుతుంటే, పెద్దవాళ్ళు ఇండ్లను మామిడి తోరణాలతో అలంకరిస్తారు. కొత్త అల్లుళ్ళకు ఈ పండుగ మరీ ప్రత్యేకం. భార్యతో అత్తవారింటికి వెళ్ళడం ఆనవాయితీ. పితృ దేవతలకు పితృతర్పణాలు కూడా సమర్పిస్తారు. పల్లెటూర్లలో గోవులను అలంకరించి పూజించటం ఆనవాయితీ.

**భోగభాగ్యాల భోగి:** భోగ భాగ్యాలను ఇచ్చే పండుగ కనుక దీనిని భోగి అంటారు. మన దేశం వ్యవసాయం మీద ఆధార పడిన దేశం. ఈ పండుగ సమయానికి రైతు పండించిన పంట (కొత్త ధాన్యం) ఇంటికి చేరుతుంది. రైతన్నలకు డబ్బు సమకూరుతుంది. దీంతో ఆరుగాలం శ్రమించిన రైతులు ఆనం దోత్సాహాలతో సంక్రాంతి సంబురాలను జరుపుకుంటారు. పూర్వకాలం నుండి వస్తున్న ఆచారాలలో భోగిమంటలు, బొమ్మల కొలువులు, చిన్నపిల్లలకు భోగిపళ్ళు పోయటం, గాలి పటాలు ఎగురవేయటం.. ఇలా ప్రతిదానికి ఒక ప్రత్యేకత ఉంది.



ఐవా ఆధ్వర్యంలో అఖిల భారత వెలమ సంఘం, మహిళా సబ్ కమిటీ సంయుక్తంగా ప్రతిఏటా ఐవా ప్రాంగణంలో సంక్రాంతి సంబురాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఐవా ప్రాంగణంలో భోగిపళ్ళతో చిన్నారులను ఆశీర్వదించడమే కాకుండా, పాలు పొంగించటం లాంటి కార్యక్రమాలను ఆనందోత్సాహాల మధ్య జరిపారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఐవా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. గంగిరెద్దుల వాళ్ళ ఆటలతో పల్లెటూరి వాతావరణం కనిపించింది. ఈ పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీ, మ్యూజికల్ చైర్(పిల్లలకు, పెద్దలకు), పతంగులు ఎగురవేయటం లాంటి ఆటపాటలతో అందరూ సంతోషంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలిచినవారికి బహుమతులు అందించారు. మ్యూజికల్ చైర్ పోటీలో శ్రీమతి నీలగిరి దీప్తి వెంకటేశ్వర రావు ప్రథమ బహుమతి, శ్రీమతి మెటుపల్లి అర్పిత కిరణ్ కుమార్ గారు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. అలాగే ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందజేసారు.

ఈ కార్యక్రమంలో శ్రీమతులు పుల్లూరు పద్మ, పొనుగోటి జ్యోతి, కోట్ల వీణలతో పాటు, శ్రీయుతులు మెటుపల్లి కిరణ్‌కుమార్ దంపతులు, నీలగిరి వెంకటేశ్వర రావు దంపతులు, మణికొండ కేశవరావు దంపతులు, ఘన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు దంపతులు, వీరితోపాటు పూస్కూరు శ్రీకాంత్ రావు, చెన్నమనేని రామ్మోహన్ రావు, జువ్వాడి అశోక్ కుమార్, సురభి వాసుదేవ రావు.... తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీమతి పుల్లూరు పద్మగారు, మహిళా కమిటీ కన్వీనర్ ఈసీ మెంబర్ శ్రీమతి పొనుగోటి జ్యోతి, ఈసీ మెంబర్ శ్రీమతి కోట్ల వీణ గారు ఈ కార్యక్రమం విజయవంతం చేసినం దుకు అందరికీ కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమం విజయ వంతం కావడానికి ఆఫీసు సిబ్బంది ఎంతో కృషి చేశారు. ❖














# రాజన్న సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలి

## నూతన కార్యవర్గం

**వ్యవస్థాపక అధ్యక్షులు:** చిక్కాల రామారావు, తండ్రి చంద్రశేఖర్ రావు వీరు తంగళ్ళపల్లి మండలం కట్కూర్ గ్రామానికి చెందిన వాస్తవ్యులు. గతంలో సిరిసిల్ల సెస్ చైర్మన్ గా పని చేసినారు. రెండవ సారి వెలమ సంఘం అధ్యక్షుడిగా గెలుపొందినారు

**ప్రధాన కార్యదర్శి:** గుజ్జునేని. వేణుగోపాల్ రావు, తండ్రి సత్యనారాయణ రావు దేశాయి పల్లె గ్రామస్తులు తంగళ్ళపల్లి మండలం . ప్రస్తుతం వెలమ సంక్షేమ మండలి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా గెలుపొందినారు.

**జిల్లా ఉపాధ్యక్షులు:** సురభి దశరథ్ రావు, తండ్రి నారాయణ రావు, వెంకట్రావుపల్లి గ్రామము, ముస్తాబాద్ మండలం. వీరు గతంలో ఉపాధ్యక్షుడిగా పనిచేశారు .ప్రస్తుతం ఉపాధ్యక్షునిగా గెలుపొందినారు

**జిల్లా ఉపాధ్యక్షులు:** చీటీ నర్సింగరావు (టీచర్), తండ్రి విద్యాసాగర్ రావు, గూడూరు గ్రామం, ముస్తాబాద్ మండలం. వీరు ఉపాధ్యక్షునిగా గెలుపొందినారు.

**కోశాధికారి:** బొంత వేణుగోపాల్ రావు, తండ్రి భాస్కర్ రావు, సనుగుల గ్రామం, చందుర్తి మండలం. వీరు గతంలో కోశాధికారిగా పని చేసినారు. ప్రస్తుతం కోశాధికారిగా గెలుపొందినారు

**ఆర్గనైజింగ్ కార్యదర్శి:** అయిల్నేని పాపారావు, తండ్రి వెంకట్ రావు, మర్తన పేట్ గ్రామం, కోనారావుపేట్ మండలం. వీరు గతంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పనిచేశారు. ప్రస్తుతం ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గెలుపొందినారు

**సంయుక్త కార్యదర్శి:** కడపత్రి అనిల్ కుమార్, తండ్రి గోపాల్ రావు, నేరెళ్ల గ్రామం, తంగళ్ళపల్లి మండలం. వీరు సంయుక్త కార్యదర్శిగా గెలుపొందినారు

**సంయుక్త కార్యదర్శి:** నాయిని కిరణ్ రావు, తండ్రి రవీందర్ రావు, నాయినివురు పల్లి, గ్రామం తంగళ్ళపల్లి మండలం. ప్రస్తుతం సంయుక్త కార్యదర్శిగా గెలుపొందినారు.

**కార్యవర్గ సభ్యులు:**

కారంగుల వెంకట్రావు, తండ్రి నారాయణరావు పోతుగల్ గ్రామం ముస్తాబాద్ మండలం వీరు గతంలో కార్యవర్గ సభ్యునిగా పనిచేసినారు. ప్రస్తుతం కార్యవర్గ సభ్యునిగా గెలుపొందినారు

సురభి ప్రదీప్ రావు, తండ్రి ధర్మారావు కోరుట్ల పేట గ్రామం ఎల్లారెడ్డి పేట్ మండలం ప్రస్తుతం కార్యవర్గ సభ్యునిగా గెలుపొందినారు.

సంకినేని సందీప్ రావు, తండ్రి అంజల్ రావు కొలనూర్ గ్రామం కోనారావు పేట్ మండలం కార్యవర్గ సభ్యునిగా గెలుపొందారు.

మట్టపెల్లి భూపతి రావు, తండ్రి ఆగమ రావు పోతుగల్ గ్రామం ముస్తాబాద్ మండలం వీరు గతంలో కార్యవర్గ సభ్యునిగా పనిచేసిననారు. ప్రస్తుతం కార్యవర్గ సభ్యులుగా గెలుపొందారు. ❖

# పోతుగల్

## ట్రెడిషనల్ & హెరిటేజ్ స్వీట్స్










రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం, పోతుగల్ గ్రామమునకు చెందిన శ్రీ దొంతినేని మాధవరావు-దొంతినేని శ్యామల దంపతుల కుమారుడైన దొంతినేని బాలకృష్ణా రావు గారు హైదరాబాద్, సరూర్‌నగర్ లోని నారాయణపురి కాలనీలో 'పోత్గాల్ ట్రెడిషనల్ అండ్ హెరిటేజ్ స్వీట్స్" పేరుతో షాప్‌ను 15.10.2021 నాడు నెలకొల్పారు. అభిమానం అనేది ఒక మనిషి పైనో లేక ఒక వస్తువు పైనో కాదు. మనం జన్మించిన ఊరిపైన కూడా ఉండాలి అనే భావంతో తన జన్మస్థలమైన "పోతుగల్" ఊరి పేరునే "పోత్గాల్ స్వీట్ షాప్"గా నామకరణం చేశారు.

'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అని ఎలా అనుకుంటామో, స్వీట్స్ (మిఠాయిలు) కూడా ఒక పవిత్రమైన పదార్థంగా భావిస్తాము. ఎందుకంటే స్వీట్స్ ఎక్కువగా శుభకార్యాలు, సంతోషకరమైన సమయాలలో మరియు పూజా మందిరంలో దేవుడికి నైవేద్యంగా సమర్పిస్తాము. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎంతో శుచి, శుభ్రతలు పాటిస్తూ స్వచ్ఛమైన నేతితో స్వీట్స్, కారా తయారు చేస్తున్న సంస్థ పోత్గాల్ స్వీట్స్. అలాగే ఇందులో పనిచేస్తున్న సిబ్బంది ఎందరికో ఈ సంస్థ జీవనోపాధిని కల్పిస్తున్నది.

హైద్రాబాద్‌లో ఎన్నో రకాల స్వీట్ షాపులు ఉన్నా, ఇండస్ట్రీలోకి రావటం, ఒక గుర్తింపుతో నిలబడటం అనేది ఎంతో కృషి, లక్ష్యం ఉంటే కానీ సాధ్యం కాదు. 'పోత్గాల్ స్వీట్ షాపు' తెలంగాణలో ఉన్న అన్ని సంస్కృతి- సంప్రదాయాలకు తగిన స్వీట్స్ అందిస్తున్నది.

మనకు నచ్చిన స్వీట్స్ తింటుంటే కలిగే ఆనందం, తృప్తి మాటలలో చెప్పలేము. మీరు 'పోత్గాల్ స్వీట్స్'కు విచ్చేసి మీ మనసుకు నచ్చిన, మెచ్చిన, ఎంతో రుచికరమైన స్వచ్ఛమైన నేతి మిఠాయిలను పొందవచ్చు. ❖

Pothgaal Tradetional & Heritage Sweets,H.No: 3-1-20, Plot No: 58/2/1,
East Part, Narayanapuri Colony, Saroornagar, Telangana-500 036,
Ph: 9652326666, 9652327386, Land No: 040-48578769,
website: www.pothgaal.com



# బల్మూరి - మారికంటి వారి
# వివాహ మహోత్సవం



**చి॥ సాయి కిరణ్**

(శ్రీమతి బల్మూరి సుప్రజ - జగన్మోహన్‌రావు గార్ల ప్రథమ పుత్రుడు - బీర్‌పూర్)

**చి॥ సౌ॥ నేహా**

(శ్రీమతి మారికంటి లత - శ్రీ పండిత్ రావుగారి ప్రథమ పుత్రిక)

నూతన దంపతలను ఆశీర్వదిస్తున్న తాత-నాయనమ్మ, అమ్మమ్మ - తాత,
వధువు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు



# పూస్కూరు మరియు కొలుగూరి వారి
# వివాహ మహోత్సవం

**చి॥ అభిషేక్ - చి॥సౌ॥ అముక్త**





వధువు తల్లిదండ్రులు
శ్రీమతి పూస్కూరు గోదాదేవి
- శ్రీ కిషోర్ రావు
(HighCourt Advocate)
దీవెనలతో...



వరుడు తల్లిదండ్రులు
శ్రీమతి కొలుగూరి సునీత
- శ్రీ కృష్ణారావు
(A.K.Engineering Company)
దీవెనలతో...



పూస్కూరు శ్రీకాంత్‌రావు,
జనరల్ సెక్రటరీ, ఐవా
మరియు
బంధు మిత్రుల
దీవెనలతో...







కీ॥శే॥ పూస్కూరు ఆనంద - కీ॥శే॥ పూస్కూరు దామోదర్‌రావు, ధర్మారం
కొలుగూరి శ్రీరంగబాయి, కీ॥శే॥ కొలుగూరి మురళీధరరావు, అక్కపల్లి
మరియు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆశీర్వచనములతో...




# వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో

## కార్తీక వనభోజనాలు

వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నవంబర్ 28వ తేదీ సాగర్ రోడ్డులో గల ఆరోగ్య సంజీవని వనం నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్తీక వన భోజన మహోత్సవం కార్యక్రమం భారీ సంఖ్యలో దాదాపు 4000 ఆత్మీయ వెలమ బంధువుల నడుమ ఆటపాటలతో, కోలాట ధ్వనుల మధ్య, పసందైన భోజన ఏర్పాట్లతో అట్టహాసంగా జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జడ్పీ ఛైర్మన్ శ్రీమతి శ్రీ గుజ్జ దీపికా యుగంధర్ రావు గారు, విశిష్ట అతిథులుగా మాజీ శాసన సభ్యులు శ్రీ ఉజ్జిని యాదగిరి రావు గారు, ఐవా వ్యవస్థాపక సభ్యులు శ్రీ మాధవరం రంగారావు గారు, వివేకానంద నగర్ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి శ్రీ మాధవరం రోజా రంగారావు గారు, ఐవా కార్యనిర్వాహక సభ్యులు సురభి చలపతి రావు గారు, వెలమ వైజయంతి ఎడిటర్ దివాకర్ రావు గారు, నాంపల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహా రావు గారు, ఆమనగల్ మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు గారు పాల్గొన్నారు.



కార్తీక వన భోజన మహోత్సవంలో భాగంగా మొదట మహిళా బంధువులు ఉదయమే ప్రాంగణానికి చేరుకుని తులసి, ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. తదనంతరం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఆటపాటలతో ప్రాంగణం కోలాహలంగా మారింది... మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో ముఖ్య భూమిక పోషించారు.. వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నాట్య కళాకారులతో కోలాటం, దాండియా పాటలకు అందరి చేత నృత్యం చేయించి ఉర్రూతలూగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మధ్యాహ్నం పసందైన వంటలతో భోజన ఏర్పాట్లతో వచ్చిన బంధువులందరికి పచ్చని చెట్ల మధ్య భోజనం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పేదల అభ్యున్నతికి తన స్వంత ఆస్తిని సైతం దానం చేసిన వెలమ బంధువు కళ్ళూరి వెంకట్ రావు గారిని సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది.

తదనంతరం ప్రారంభమైన సమావేశంలో ముఖ్య అతిథులు బంధువులను ఉద్దేశించి మాట్లాడారు. వెలమ





అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు చెన్నమనేని మీనేందర్ రావు గారు గౌరవ అతిథులను ఉద్దేశించి వారు సాధించిన ఘనతలతో, వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లాకు అందిస్తున్న సహాయ సహకారాలతో సభకు పరిచయం చేసారు. ప్రస్తుత వార్షిక నివేదికను ప్రధాన కార్యదర్శి మాధవరం గోవర్ధన్ రావు సభాముఖంగా తెలియచేసారు... అనంతరం అధ్యక్షులు శ్రీ మునగాల రాఘవేందర్ రావు మాట్లాడుతూ గత సంవత్సరంన్నర కాలంలో వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా పేద ధనిక తేడా లేకుండా అందరికి ఎంతో దగ్గరైందని, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నిరంతరం అందరికి అందుబాటులో ఉందని తెలియచేసారు కోవిడ్ కేర్ లైన్స్ ద్వారా 243 మందికి వైద్యం అందించి ప్రాణాపాయం నుండి రక్షించగలిగాం అని తెలిపారు. అలాగే కరోనా వ్యాప్తి దృష్ట్యా దాదాపు 2500 మంది బంధువులకు మొదటి, రెండవ డోసు వ్యాక్సిన్ వేయించడం జరిగిందని తెలిపారు... కరోనా సమయంలో బంధువులకు కోవిడ్ సేవలు అందించిన డాక్టర్ వెన్నమనేని అరవింద్ రావు మరియు వీరమనేని చేతన్‌రావు లను వారి విశిష్ట సేవలను గుర్తు చేస్తూ, అభినందిస్తూ వారిని బంధువుల కరతాళ ధ్వనుల మధ్య ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవా అధ్యక్షులు, ఎమ్మెల్సీ అయిన శ్రీ తానిపర్తి భానుప్రసాద్‌రావు గారు సాధించిన ఘనత గురించి ప్రస్తావిస్తూ ఏ కులసంఘం కూడా సాధించనంత విలువైన 5 ఎకరాల భూమిని సాధించడం వెలమ బంధువులందరికి గర్వకారణం అని, అట్టి స్థలంద్వారా రాబోయే రోజుల్లో ఎంతో ఆదాయాన్ని సమకూర్చి దానిద్వారా పేద విద్యార్థులకు ఎంతో లబ్ధి చేకూర్చే విధంగా ప్రణాళిక చేసారని తెలియచేసారు.. అలాగే రంగారెడ్డి జిల్లా వేదికగా వెలమ బంధువులు మరింత సంఘటితం కావాలని, అందరిలోనూ చైతన్యం రావాల్సిన అవశ్యకత ఎంతో ఉందని గుర్తు చేసారు... వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కొన్ని లక్ష్యాలను పెట్టుకుని, సాధించడానికే ఏర్పడిందని తెలిపారు. ఇన్నిరోజులు ఈ ప్రాంతం ఎంతో నిర్లక్ష్యానికి, అసమానతకు గురైందని ఇకపై రంగారెడ్డి జిల్లా బంధువులు ఐక్యతను చాటి సమిష్టిగా మనకు కావలసినవి సాధించుకుందాం అని తెలిపారు... వెలమ బంధువు బిజినేపల్లి వెంకటేశ్వర్ రావు గారు మాట్లాడుతూ సంఘం అంటే అందరికీ ఒక మూస ధోరణి ఉండేది, అసలు మనకు సంఘం ఉందా, ఉంటే అవి మనకేం ఉపయోగ పడతాయిలే అనే భావన ఉండేది. నేనుకూడా అలాగే అనుకునేవాడిని. వెలమ అసోసియేషన్ రంగారెడ్డిజిల్లా ఏర్పాటు చేస్తున్న సమయంలో కూడా అన్ని సంఘాలలాగే ఇది కూడా అదే మూసపద్ధతిలో పోయే సంఘం అయుంటుంది అని, పెద్దగా పట్టించుకోలేదని తెలిపారు. ❖



# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీలు విజయవంతంగా జరిగాయి. వెలమ మహిళా సోదరీమణులు అత్యధికంగా పాల్గొని రంగురంగు ముగ్గులతో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వెలమ అసోసియేషన్ రంగారెడ్డిజిల్లా అధ్యక్షులు శ్రీ మునగాల రాఘువేందర్‌రావు గారు మాట్లాడుతూ వెలమల పటిష్ఠతకు, ఐక్యతకు వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా నిరంతరం కృషిచేస్తుందని, అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతీ కార్యక్రమాలను కేవలం బంధువుల ఐక్యతను పెంపొందించడం కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు.. సంఘంలో మహిళాశక్తి కీలక పాత్ర కావాలని, మహిళలు కూడా అన్ని రంగాలలో రాణిస్తున్నారని సంఘంలో కూడా వారి వంతు భాధ్యతగా ఐక్యతకు సహకరించాలని కోరారు. తదనంతరం విజేతలకు బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వెలమ బంధువులు రేతినేని ముత్యంరావు, పొనుగోటి కృష్ణారావు, పొనుగోటి అమరావతి, దొంతినేని దామోదర్ రావు, పొనుగోటి వెంకటేశ్వర్ రావు వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు - గౌరవ అధ్యక్షులు చెన్నమనేని మీనెందర్ రావు, అడ్వైజరి చీఫ్ పొనుగోటి దామోదర్ రావు, కోశాధికారి మాధవరం మురళీధర్ రావు, ఉపాధ్యక్షులు వెలగపుడి వెంకటేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీ నాగవరం వెంకటేశ్వర్ రావు, దొంతినేని మహేందర్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నాగుల వంచ వెంకటేశ్వర్ రావు, నాగవరం రవీందర్ రావు, పొనుగోటి రవీందర్ రావు, నాగులవంచ ముత్యం రావు, దివాకర్ రావు, బోయినపల్లి లక్ష్మణ్ రావు, అడ్వైజరి కమిటీ సభ్యులు తాళ్ళపల్లి ప్రభాకర్ రావు, పొనుగోటి దామోదర్ రావు మరియు మహిళా సోదరీమణులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ❖

## పద్మనాయక వెలమ అసోసియేషన్ కరీంనగర్ నూతన కార్యవర్గం

సెప్టెంబర్ 12, 2021లో పద్మనాయక వెలమ అసోసియేషన్, కరీంనగర్‌లో జరిగిన హెూరాహెూరీ పోటీ ఎన్నికల్లో ఎన్నుకోబడ్డ నూతన కార్యవర్గ సభ్యులు:

శ్రీయుతులు సుంకిశాల సంపత్ రావు, పీచర నరేందర్ రావు, జూపల్లి మాధవరావు, బోయినిపల్లి అశోక్ రావు, అయిల్నేని సుధాకర్ రావు, గండ్ర భాస్కర్ రావు, జువ్వాడి మారుతీ రావు, వంగపెల్లి వెంకట నారాయణరావు, చిట్నేని రఘురాం రావు, పోలాడి మాధవరావు, గండ్ర మంజుల, బొంపెల్లి ఉమామహేశ్వరి. వీరి పదవీకాలం రెండు సంవత్సరాలు. ❖

# అసాధ్యాలను సుసాధ్యం చేసే మానసిక శక్తి ఇదే!

డాక్టర్ దేశినేని వెంకటేశ్వర రావు,
కన్సల్టెంట్ సైకాలజిస్ట్

మనుషుల్లో 'స్ఫూర్తి'ని ఎలా నింపాలనే అంశం మొదలు, లక్ష్యం కోసం లక్షలాది మందిని లేదా కోట్లాది మందిని ఒక తాటిపైకి ఎలా తీసుకురావాలనే విషయం వరకు ఏది చర్చించాలన్నా, సమున్నత నాయకత్వానికి ప్రతీకగా ఎవరినైనా చూపాలన్నా "జాతి పిత" ను గుర్తుకు చేసుకోవాల్సిందే! భారత దేశానికి స్వాతంత్ర్యం అనేది కనుచూపు మేరలో కనిపించని సమయంలో మహాత్మా గాంధీ రంగప్రవేశంతో దేశ ప్రజల్లో నూతనోత్సాహం పెల్లుబికింది. "అహింసే ఆయుధం"గా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడలాడించిన మహాత్ముడి "నాయకత్వ శైలి" ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో పలు ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచింది. అమెరికాలో మార్టిన్ లూథర్ కింగ్ మొదలు దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా వరకు ఎంతో మంది అలా ప్రభావితులు అయినవారే!.. ఆ మాటకొస్తే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో టీఆర్ ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావుగారు ఉద్యమాన్ని నడిపిన తీరు, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన విధానం ఆధునిక నాయకత్వ పాఠాల్లో ఓ మచ్చు తునక.

మొదటి చూపులో అసాధ్యం అనిపించే పలు పనులను విజయవంతంగా పూర్తిచేసే అవకాశం గురించి తన చుట్టూ ఉన్న వ్యక్తులను ప్రేరేపించి, ఒప్పించగల నైపుణ్యంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపటమనేది నాయకత్వ శైలిలో అతి ప్రధానమైన లక్షణం. ఈ లక్షణం మహాత్ముడిలో నూటికి నూరుపాళ్లు కనిపించేది. అందుకే నేటికీ నాయకత్వ పాఠాల్లో మహాత్ముడి గురించిన ప్రస్తావన తరచుగా కనిపిస్తుంటుంది. పట్టుదల మరియు ఒప్పించే నైపుణ్యాల గురించి మాట్లాడాల్సి వచ్చినపుడు మహాత్ముడి గురించి మాట్లాడి తీరాల్సిందే! మనకు మనం స్ఫూర్తిని పొందాలన్నా, ఇతరుల్లో స్ఫూర్తిని నింపాలన్నా మనుషులను అమితంగా ప్రభావితం చేసేలా మహాత్ముడు సముపార్జించుకున్న శక్తి ఏమిటనేది, మహాత్ముడి "మైండ్ ఫ్రేమ్" ఏమిటనేది మనంకూడా తెలుసుకొని తీరాల్సిందే!

మొదటి చూపులో అతి కష్టమైనవిగా, అసాధ్యమైనవిగా కనిపించే విషయాలను తేలికగా, సాధించగలిగేవిగా చూపించడం ద్వారా, అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు రూపొందించి అమలుపరచటం అనే "మైండ్ ఫ్రేమ్" ద్వారా అసాధ్యాలను సైతం సుసాధ్యం చేయవచ్చంటారు సైకాలజిస్టులు. ఇలాంటి మానసిక వైఖరి లేదా మానసిక శక్తి లేదా "మైండ్ ఫ్రేమ్"ని ఉపయోగించటం "రియాలిటీ డిస్టార్షన్ ఫీల్డ్"గా ప్రాచుర్యం పొందింది. నాయకత్వ రంగంలో ఉండేవారు తమ మానసిక శక్తి లేదా "మైండ్ ఫ్రేమ్" ద్వారా ఒక కొత్త ప్రపంచాన్ని ఎలా సృష్టించగలరో వివరించడానికి "రియాలిటీ డిస్టార్షన్ ఫీల్" అనే భావన ఎంతగానో ఉపయోగపడుతుంది. మహాత్మా గాంధీ మొదలు ఆపిల్ కంపెనీ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ వరకు, ఆ మాటకొస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన టీఆర్ ఎస్ అధ్యక్షులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు వరకు ఉపయోగించిన మానసిక శక్తి లేదా "మైండ్ ఫ్రేమ్" ఇదే. సివిల్ సర్వీసెస్ (ఐఏఎస్, ఐపిఎస్ మొ॥) గ్రూప్-1, గ్రూప్-2, ఐ ఐ టి, నీట్, ఎంసెట్ తదితర కాంపిటీటివ్ పరీక్షల కోసం ప్రిపేరయ్యే విద్యార్థులందరూ తెలుసుకోదగిన శక్తివంతమైన మనోవైజ్ఞానిక సూత్రమిది!.

స్టీవ్ జాబ్స్ తనచుట్టూ ఉండే వ్యక్తులతో ఎన్నో కష్టతరమైన పనులను సైతం చేయించేవాడని చెబుతుంటారు. స్టీవ్ జాబ్స్ తను రచించుకున్న ప్రణాళికల ప్రకారం ఎంతో కష్టమైన పనులను సైతం విజయవంతంగా పూర్తి చేయవచ్చని ఉద్యోగులు నమ్మేలా చేసేవాడని 'బడ్ ట్రిబుల్'' వంటి ఆపిల్ ఉద్యోగులు చెబుతుంటారు.

ఇలాంటి విశిష్టమైన, ఎంతో ప్రభావవంతమైన మానసిక శక్తిని ఎవరు స్వంతం చేసుకున్నా జీవితంలో అద్భుత విజయాలు సాధించవచ్చు. వ్యక్తిగత జీవితంలో అయినా కెరీర్‌లో అయినా ఊహించిన దానికంటే చాలా ఎక్కువ సాధించవచ్చు. మరి ఇందుకోసం ఏం చేయాలని ప్రశ్నించుకుంటే, ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి పెట్టాలంటున్నారు నిపుణులు. అవేమిటంటే, ఒక సంఘటన మనకు ఎదురయినపుడు ఆ సంఘటనకంటే ఆ సంఘటన పట్ల మన దృష్టికోణం (అభిప్రాయాలు లేదా నమ్మకాలు లేదా విశ్వాసాలు) ఏమిటనేది చాలా ముఖ్యమైనదని అంగీకరించడం, అనేక రకాల ప్రతికూల బాహ్య శక్తులు మన దృష్టి కోణంపై నిరంతరం ఒత్తిడి తేవటం సహజం కనుక, మీరు మీ పరిస్థితులను ఎలా అర్థం చేసుకోవాలో అంతిమంగా

మీ చేతుల్లోనే ఉంటుందని గుర్తించటం. అందుకే ఈ ప్రపంచంలో "మంచి లేదా చెడు ఏమీ లేదు, అంతా మీ ఆలోచనలలోనే ఉంటుంది." అంటారు ప్రఖ్యాత రచయిత షేక్స్పియర్. ఒక విషయాన్నీ సాధించదలచుకున్నపుడు ఎవరయినా హెన్రీ ఫోర్డ్ మాటలను గుర్తు చేసుకోవాల్సిందే! "ఒక పనిని మీరు చేయగలరని అనుకుంటే చేయగలరు. చేయలేరని అనుకుంటే చేయలేరు! అంటారు హెన్రీఫోర్డ్. అంటే మీరు మనసులో ఏమి అనుకుంటున్నారనేది ఎంతో ప్రధానమైన విషయం. ఆలోచనలను వాస్తవరూపం దాల్చేలా చేయగలిగే శక్తి ప్రతీ వ్యక్తిలోనూ అంతర్లీనంగా దాగి ఉంటుంది.

విషయం ఏదయినా కావచ్చు, సంఘటన ఏదయినా కావచ్చు. "వాస్తవం" అనేది ఎంతో "సుతిమెత్తనిది", కానీ చాలా సందర్భాలలో అది అతి కఠినమైన ఓ కాంక్రీటుగా కనిపిస్తుంటుంది. అందుకే "వాస్తవికత అనేది కేవలం ఒక భ్రమ మాత్రమే, అయితే అది నిరంతరాయంగా కనిపిస్తూ ఉంటుంది!" అంటారు ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్.

బాహ్య "వాస్తవికత" ఏమైనా కావచ్చు. ఆ "వాస్తవికత" కంటే ఆలోచనలు అతి ముఖ్యమైనవి. మీ సానుకూల ఆలోచనలు బాహ్య "వాస్తవికత"ను అధిగమించగలవని విశ్వసించడం, తదనుగుణంగా పని చేసుకుంటూ పోవటం "రియాలిటీ డిస్టార్షన్ ఫీల్డ్"లోని అతి ముఖ్యమైన భావన. మనకు మనం స్ఫూర్తిని పొందాలన్నా, ఇతరుల్లో స్ఫూర్తిని నింపాలన్నా, సివిల్ సర్వీసెస్ (ఐ ఏ ఎస్ ,ఐ పి ఎస్ మొ॥) గ్రూప్-1,గ్రూప్-2, ఐఐటి, నీట్, ఎంసెట్ తదితర కాంపిటీటివ్ పరీక్షలలో విజయం సాధించాలన్నా, రేపటి భవిష్యత్తులో మీరు ప్రవేశించే రంగమేదైనా అందులో ఒక గొప్ప నాయకుడిగా ఎదగాలన్నా, సమున్నత విజయాలు సాధించాలన్నా "రియాలిటీ డిస్టార్షన్ ఫీల్డ్" కు సంబంధించిన ఈ ముఖ్యమైన అంశాలను మీరూ ప్రయ్నతించి చూడండి మరి! ❖

డాక్టర్ దేశినేని వెంకటేశ్వర రావు "స్మార్ట్ మైండ్స్" పేరుతో హైదరాబాద్‌లో ఫ్యామిలీ, మ్యారేజ్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కౌన్సిలింగ్ & ట్రైనింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. ఆందోళన, డిప్రెషన్, స్ట్రెస్ వంటి అన్ని రకాల మానసిక పరమైన సమస్యల కోసం నిపుణులైన సైకాలజిస్ట్‌లచే కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఎంసెట్, ఐఐటి,నీట్ వంటి అకాడమిక్ పరీక్షలతో పాటు గ్రూప్-1,గ్రూప్-2, ఐఏఎస్, ఐపిఎస్ తదితర సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం ప్రిపేరయ్యే అభ్యర్థుల కోసం స్టడీ స్కిల్స్, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచుకోవటం, టైం మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, ఇంటర్వ్యూ స్కిల్స్ కోసం వెలమ కమ్యూనిటీ విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ఉచిత కన్సల్టేషన్ అందిస్తున్నారు. 9912380754 ఫోన్ నెంబర్‌పై సంప్రదించవచ్చు.

# చిన్న వయసులో పెద్ద సంపాదనతో సాయి హర్ష

రంగారెడ్డి జిల్లా నాగోల్‌కు చెందిన ఎల్లేని శ్రీనివాసరావు -రజని గారికి 1998 ఏప్రిల్ 19న జన్మించిన ఎల్లేని సాయి హర్ష చిన్ననాటి నుంచి చురుకైన విద్యార్థిగానే కాకుండా, చదువుల్లో క్రమశిక్షణను పుణికిపుచ్చు కున్నాడు. అందుకేనేమో ఏ క్లాస్ మార్కులు చూసినా ముందు వరుసలో కనిపించేది. స్వతహాగా ఉపాధ్యాయ వృత్తిలో నున్న శ్రీనివాసరావు ఎంఎస్‌సీ, బి.ఈడీ తో రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొత్తపేట ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. అందుకే సాయిహర్ష చదువును తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో గమనిస్తూ ప్రోత్సహిస్తూ వచ్చారు. ఫలితంగా సాయిహర్ష ఈ స్థాయిలోకి రాగలిగాడు.



ఇక చదువు విషయానికొస్తే వనపర్తిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 10వ తరగతి చదివి, నార్సింగ్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తిచేశాడు. ఆతర్వాత తాడేపల్లిగూడెం లోని 'నిట్'లో బి.టెక్ చేసి, హైదరాబాద్ ఐఐటిలో ఎమ్‌టెక్‌లో ఉండగానే క్యాంపస్ సెలెక్షన్స్‌లో ఓ పెద్ద కంపెనీ పరీక్షించి వరించింది.

ప్రస్తుతం బెంగుళూరులోని క్వాల్‌కామ్ (Qualcomm) కంపెనీలో ఎమ్.ఎల్ ఇంజనీర్‌గా సంవత్సరానికి 31 లక్షల ప్యాకేజీగా పనిచేస్తున్నాడు. ఇతని తమ్ముడు సాయిచందన్ 'ప్రొ॥ జయశంకర్ విశ్వవిద్యాలయం'లో బి.ఎస్‌సి చదువుచున్నాడు. ❖











## 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఆలిండియా వెలమ అసోసియేషన్ భవన ప్రాంగణంలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రసంగించిన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ రంగినేని శ్రీనివాసరావు గారు, హాస్టల్ చైర్మన్ వెంకటేశ్వర్ రావు గారు మరియు EC సభ్యులు అశోక్ జువ్వాడి, కార్యక్రమంలో పాల్గొన్న శ్రీయుతులు గోన రవీందర్ రావు, పూస్కుర్ శ్రీకాంత్ రావు, నీలగిరి వెంకటేశ్వర్ రావు, చెన్నమనేని రామ్మోహన్ రావు, బల్మూరి జగన్మోహన్ రావు, అయిలినేని నరసింహా రావు, మణికొండ కేశవ రావు, సురభి వాసుదేవ రావు, JVR Boys హాస్టల్ విద్యార్థులు మరియు ఆఫీస్ సిబ్బంది. ❖



# విదేశీ చదువుల కొరకు నమ్మకమైనదిగా పేరొందిన ఉత్తమ సంస్థ

విదేశాల్లో 'ఉద్యోగం–సంపాదన' అని ఆశపడేవారికి ముఖ్యంగా కావల్సింది అక్కడి చదువు. అక్కడి యూనివర్సిటీలలో సీట్లు సంపాదించాలన్నా, అక్కడికి ఎలా వెళ్ళాలి అన్నా దానికి నిర్దిష్టమైన కార్యాచరణ క్రమపద్ధతిలో చేయాల్సి ఉంటుంది. అందుకు 'అర్హత పరీక్షల్లో సంబంధిత ధృవపత్రాలు 'వీసా' విధానము, లోన్స్‌తో పాటు అవసరమైనవన్నీ సమకూర్చుకోవడానికి విద్యార్థులకు ఒక సరైన మార్గదర్శకులు కావాలి. అందుకొరకు సంప్రదించడానికి మధ్యవర్తిత్వం వహించే సంస్థలు చాలా ఉన్నవి. వాటిలో అన్నిటికంటే నమ్మకమైన సంస్థగా పేరొందిన సంస్థ"i2ofever".

ఒకప్పుడు విదేశాల్లో చదువు" అంటే చాలా కష్టసాధ్యమైనదిగా ఉండేది. అయితే రానురానూ సులభతరం కావడంతో ప్రతిఏటా విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుచున్నది. అందులో యు.ఎస్, యు.కె, ఇతర యూరోపియన్ దేశాలతోపాటు, ఆస్ట్రేలియా, సింగపూర్, కెనడా లాంటి ప్రపంచంలోని ప్రముఖ యూనివర్శిటీల్లోనే కాకుండా మెడికల్ చదువులకై రష్యా, చైనాల వైపు చూస్తున్నారు. వీటి గురించి కలలుగనడంలో తప్పులేదు. కానీ, సంబంధించిన నిబంధనలను అధిగమించాలంటే తగిన కృషి కూడా ఉండాలి. ఇందులో ఎదురయ్యే ఇబ్బందులు, ఉద్యోగం కష్టమనకుండా చెయ్యవలసి ఉంటుంది. ఓ ఇరవై ఏళ్ళ క్రితం అక్కడ చదువుకునే నిమిత్తం వెళ్ళిన 'ఎత్తపు నవీన్' ఎన్నో సాధక బాధకాలు ఎదుర్కొనక తప్పలేదు. ఆనాడు సరైన సలహాలు, సూచనలు అందించే సంస్థలు కూడా అరుదు. ఎన్నో ఇబ్బందులను స్వయంగా ఎదుర్కొన్న నవీన్‌కు తానే ఒక 'కన్సల్‌టెంట్'గా, ఓ 'గైడ్'గా మారితే స్వదేశానికి కొంతవరకైనా మేలు చేసినట్లు అవుతుందన్న ఆలోచనతో అక్కడున్న ఉద్యోగాన్ని వదులుకొని ఇండియాకు రావడం జరిగింది.

చిన్న వయసులోనే పెద్ద ఆలోచనతో స్వదేశానికి వచ్చిన నవీన్ 2006లో మొట్టమొదట విద్యానగర్ సమీపంలో ఒక ఆరుగురి సిబ్బందితో "i2ofever" అనే పేరుతో కన్సల్‌టెన్సీ సంస్థను నెలకొల్పి, ప్రారంభించారు. అందులో విజయపరంపరలు కొనసాగిస్తూనే, అందరికీ అందుబాటులో ఉండే విధంగా మరికొన్ని ప్రాంతాల్లో అనగా అమీర్‌పేట్, ఎ.ఎస్.రావు నగర్, కె.పి.హెచ్.బి. కాలనీ, ఎల్‌బి నగర్, వరంగల్, వైజాగ్ మరియు విజయవాడలలో ప్రారంభించి విజయవంతంగా నడిపించగలుగుతున్నారు.

ఈ ప్రయాణంలో తనకు దాదాపు 100కు పైగా యూని




వర్శిటీలతో సంబంధాలు ఏర్పడ్డాయి. తనను సంప్రదించిన వారిని సాధ్యమైనంతవరకు సక్సెస్ బాటలోనే నడిపించాలన్నదే తన ముఖ్య ఉద్దేశ్యంగా విద్యార్థులకు సహకరిస్తున్నారు. 'స్టడీ ఇన్ యు.ఎస్.ఏ" అన్న నినాదంతో తెలుగు రాష్ట్రాల్లో నడుస్తున్న ఈ "i2ofever" సంస్థల ద్వారా ఇప్పటివరకు దాదాపు 22 వేలమందికి పైగా విద్యార్థులను వివిధ దేశాలకు పంపించి "సక్సెస్ కన్సల్టెంట్" అనిపించుకున్నారు. ఒక్క సంవత్సరంలోనే (2021) దాదాపు 2000 మంది విద్యార్థులను పంపించ గలిగారు.

ప్రతి విద్యార్థి విషయంలో దిశానిర్దేశం గురించి తగిన జాగ్రత్తలతో నమ్మకమైన భద్రతను కల్పిస్తూ ముందుకు వెళుతున్న ఈ సంస్థకు అమెరికాలో మంచి గుర్తింపు లభించింది. అందువలన ఈ "i2ofever" అమెరికన్ ఇంటర్నేషనల్ రిక్రూట్‌మెంట్ కౌన్సిల్ (AIRC) నుంచి గత సంవత్సరం సెప్టెంబర్, 2021 నుండి 2030 సెప్టెంబర్ వరకు అనుమతి పొందిన సంస్థగా సర్టిఫికెట్ పొందగలిగిన ఈ "i2ofever" సంస్థ మరిన్ని విజయాలతో నెంబర్ 1" కన్సల్టెన్సీగా కొనసాగాలని కోరుకుందాం. ❖

# స్మృతి పథంలో



జననం: 03.03.1958 మరణం: 09.02.2022

## కీ॥శే॥ జకనంపల్లి కిషన్ గారు

వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ

**బాధాతప్త హృదయాలతో**

తమ్ముడు: జకనంపల్లి వెంకటేశ్వరరావు

మేనల్లుడు: కాసుగంటి కళ్యాణ రావు

మరియు

కుటుంబ సభ్యులు

బాద్గుణ గ్రామము, నందిపేట మండలం

# గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా

### చౌటుప్పల్ (నల్లగొండ జిల్లా) లోని 'అమ్మ-నాన్న' అనాథ క్షేత్రంలో అన్నదానం



వివిధ పథకాల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నీటి కొరతను, విద్యుత్ కొరతను తీర్చి రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా తేది 17, ఫిబ్రవరి రోజున చౌటుప్పల్, నల్లగొండ జిల్లాలోని 'అమ్మ-నాన్న' అనాథ పుణ్యక్షేత్రంలో చంద్రశేఖర్ రావు గారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు వేదపండింతుల వేదోచ్చారణల మధ్య శివార్చనతో పాటు, మృత్యుంజయ హెూమం జరిపించడం జరిగింది. పూజా కార్యక్రమాల అనంతరం అమ్మ-నాన్న అనాథ పుణ్యక్షేత్రంలోని 540మంది అనాథ వృద్ధులకు, మానస వికలాంగులకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు గారు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావుగారు, కార్యవర్గ సభ్యులు శ్రీ బల్మూరి జగన్ మోహన్ రావు గారు పాల్గొన్నారు. ❖





# పద్మనాయక (వెలమ) సంక్షేమ మండలి, మంచిర్యాల



పద్మనాయక వెలమ సంక్షేమ మండలి మంచిర్యాల 2019-2021 సర్వసభ్య సమావేశము తేది: 03.10.2021 ఆదివారం రోజున నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో సంక్షేమ మండలి జమా ఖర్చుల వివరాలు సభ్యులకు తెలియపర్చడం జరిగింది. మరియు సంక్షేమ మండలి అభివృద్ధి గురించి సంఘ పెద్దలు కావలసిన సలహాలు, సూచనలు అందించడం జరిగింది. ఇట్టి సర్వసభ్య సమావేశంనకు స్థానిక శాసన సభ్యులు శ్రీ నడిపెల్లి దివాకర్ రావు గారు, మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు, మాజీ కోర్ కమిటీ సభ్యులు గోనె శ్యాం సుందర్ రావు గారు, అడ్వకేట్ శ్రీ మాధవరపు రవీందర్ రావు గారు మరియు మండలి మాజీ అధ్యక్షులు డాక్టర్ నడిపెల్లి సూర్యా రావు గారు, బల్మూరి కిషన్ రావు గారు, శ్రీ కలకుంట్ల విద్యాసాగర్ రావు గారు, మరియు ప్రస్తుత పాలకవర్గ అధ్యక్షులు శ్రీ యచమనేని కాశీ రావు గారు, ఉపాధ్యక్షులు శ్రీ చిట్నేని హన్మంత రావు గారు, కోశాధికారి శ్రీ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు గారు, సంయుక్త కార్యదర్శులు శ్రీ వంగపెల్లి వెంకట క్రిష్ణారావు గారు, శ్రీ పోలసాని సత్యనారాయణ రావు గారు, మరియు కార్యవర్గ సభ్యులు శ్రీ గోనె లక్ష్మీ మనోహర్ రావు గారు, శ్రీ మట్టపల్లి సుధాకర్ రావు గారు, శ్రీ సాగి రాజేశ్వర్ రావు గారు, శ్రీ పూస్కూరి మదన్ మోహన్ రావు గారు, శ్రీ మద్రాజు తిరుపతి రావు గారు, శ్రీ మేన్నేని రాజేంద్ర ప్రసాద్ గారు, శ్రీ వంగపల్లి రవీందర్ రావు గారు, శ్రీ మేచినేని రాం గోపాల్ రావు, శ్రీ సిరికొండ కొండల్ రావు గారు, శ్రీ గౌరవెల్లి అరవింద్ రావు గారు, శ్రీ నడిపెల్లి పద్మ లక్ష్మీకాంత రావు గార్లు, శ్రీ మాధవరపు రమ సునీత రావు గార్లు మరియు స్థానిక పరిసర ప్రాంత వెలమ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది. మరియు నవంబర్ మాసం నందు కార్తీక మాసం సందర్భంగా కార్తీకమాస వనభోజనాలు, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వెలమ మహిళలు మరియు స్థానిక వెలమ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ నడిపెల్లి దివాకర్ రావు గారు పాల్గొని కార్యక్రమంలో నిర్వహించిన ఆటలు, పాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

అక్టోబర్ మాసంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం తీర్మానాలను అనుసరించి పద్మనాయక వెలమ సంక్షేమ మండలి, మంచిర్యాల నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా శ్రీ మెట్టుపల్లి కిషన్ రావు గారు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ మద్రాజు రామా రావు గారు, కోశాధికారిగా శ్రీ బుద్దినేని సత్యనారాయణ రావు గారు, ఉపాధ్యక్షులుగా శ్రీ కొక్కిరాల మురళీధర్ రావు గారు, శ్రీ నాగినేని రామారావు గారు మరియు శ్రీమతి తాళ్ళపల్లి శ్రీదేవి వెంకట రమణా రావు గారు, సంయుక్త కార్యదర్శులు శ్రీ పానుగోటి రంగా రావు గారు, శ్రీ పోల్సాని సత్యనారాయణ రావు గారు మరియు శ్రీమతి యాచమనేని విజయలక్ష్మీ, కాశీ రావు గారు మరియు కార్యవర్గ సభ్యులు శ్రీ శ్రీ వంగపల్లి




భూమా రావు గారు, శ్రీ మట్టపల్లి సంపత్ రావు గారు, శ్రీ నాయిని సుదాకర్ రావు గారు, శ్రీ జనగామ జగన్‌మోహన్ రావు గారు, శ్రీ గుండవరపు మదుసూధన్ రావు గారు, శ్రీ బియ్యాల సతీష్ రావు గారు, శ్రీ మట్రాజు సునిల్ కుమార్ గారు, శ్రీ నడిపెల్లి శ్రీనివాస రావు గారు, శ్రీ మాసిపెద్ది కృష్ణా రావు గారు, శ్రీ అవిరినేని శ్రీనివాస రావు గారు, శ్రీ వాల వెంకటేశ్వర్ రావు గారు, శ్రీ కొక్కిరాల మోహన్ రావు గారు, శ్రీ మాధవరపు వెంకట రమణా రావు గారు, శ్రీమతి నడిపెల్లి సుముఖ రంగారావు గారు, శ్రీమతి సాయిని స్రవంతి కిషోర్ రావు గారు, శ్రీమతి వాల ప్రేమలత గారు, శ్రీమతి నడిపెల్లి కవిత దామోదర్ రావు గారు, శ్రీమతి మాధవరపు రేఖ రాజేశ్వర్ రావు గారు, శ్రీమతి జూపెల్లి సుచిత్ర ప్రభంజన్ రావు మరియు శ్రీమతి వంగపల్లి అనిత రవీమదర్ రావు గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మరియు నూతనంగా ఎన్నికైన పాలక వర్గం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీని పద్మనాయక కళ్యాణ మంటపము ఆవరణలోనిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాలుగా మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా రంగవల్లులు వేయడం జరిగింది. ఇట్టి పోటీలలో పాల్గొని గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతి రూ. 5,000/-లు, ద్వితీయ బహుమతి రూ. 3,000/-లు, తృతీయ బహుమతి రూ. 2,000/-లు మరియు ఇద్దరు పోటీదారులకు కన్సొలేషన్ క్రింద రూ. 1,000/-ల చొప్పున ఇవ్వడం జరిగింది. మరియు పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సంఘ పెద్దలు, వెలమ బంధువులు మరియు ప్రస్తుత మాజీ కమిటీ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ❖



# వి.ఎన్.ఆర్.

## సీనియర్ సిటిజెన్స్ హోమ్‌కు (వృద్ధాశ్రమానికి) విరాళం

రామవరం గ్రామం, జనగామ జిల్లా వాస్తవ్యులు శ్రీమతి కటారి శమిత-రమేష్ కుమార్ గారు వృత్తిరీత్యా గత 23 సం॥లుగా అమెరికాలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు సంతానం. ఒకరు ఎంబిబిఎస్, మరొకరు ఇంజనీరింగ్ విద్య నభ్యసిస్తున్నారు. శ్రీమతి కటారి శమిత తల్లితండ్రులు శ్రీమతి సువర్త-శ్రీ జగన్‌మోహన్‌రావు, అత్తమామలు శ్రీమతి సావిత్రి-కీ॥శే॥ నరేందర్ రావు. శమిత-రమేష్ కుమార్ కుటుంబానికి పుట్టిన దేశం మీద మమకారంతో ఇక్కడున్న వృద్ధులకు సహాయమందించాలనే మంచి ఆలోచనతో బౌరంపేటలోని ఐవా ఆధ్వర్యంలో నడుపబడుతున్న 'విఎన్ఆర్' సీనియర్ సిటిజన్స్ హోమ్‌కి 50,000 రూపాయల విరాళాన్ని అందించారు. ఈ విరాళంతో విఎన్ఆర్ సీనియర్ సిటిజన్ ఓల్డ్ ఏజ్ హోమ్ సబ్‌కమిటీ డబల్ డోర్ రిఫ్రిజిరేటర్ కొని



శ్రీమతి కటారి శమిత-రమేష్ కుమార్ గారి కుటుంబం

సీనియర్ సిటిజన్స్ హోమ్‌లోని భోజనశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీమతి శమిత రమేష్ కుమార్ దంపతులకు ఐవా కార్యవర్గసభ్యులు మరియు విఎన్ఆర్ సీనియర్ సిటిజన్ ఓల్డ్ ఏజ్ హోమ్ సబ్‌కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ❖

### రాష్ట్ర సాంకేతిక విజ్ఞాన సేవల సంస్థ చైర్మన్‌గా

# పాటిమీది జగన్‌మోహన్ రావు

తెలంగాణ రాష్ట్ర సమితిలో గత 12 సంవత్సరాల నుండి అంకిత భావంతో పనిచేస్తున్న పాటిమీది జగన్ మోహన్ రావును తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ చైర్మన్ పదవి వరించింది.



కూకట్‌పల్లి వాస్తవ్యులైన జగన్‌మోహన్ రావు తన ఎమ్.బి.ఎ పూర్తి అయిన తర్వాత 2009లో టి.ఆర్.ఎస్.లో చేరి క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ రాజకీయ పరిజ్ఞానాన్ని, తెలంగాణ చరిత్రను, అంతవరకూ తెలంగాణకు జరిగిన నష్టాన్ని క్షుణ్ణంగా గ్రహించగలిగారు. ఉద్యమ సమయంలో అనగా 2010లో శ్రీకృష్ణ కమిటీ ఆహ్వానం మేరకు ఢిల్లీ వెళ్ళి తెలంగాణకు దశాబ్దాల తరబడి జరుగుచున్న అన్యాయాన్ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విపులంగా తెలియజేసినందుకు టి.ఆర్.ఎస్. అధ్యక్షులు కె.సి.ఆర్. గారు మరియు కె.టి.ఆర్ గార్ల అభినందనలను అందుకున్నారు.

ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి గ్రేటర్ హైదరాబాద్‌లో 2012-2014 కాలానికి గాను యువతను ప్రోత్సహించేందుకు నాయకత్వ బాధ్యతను నిర్వహించారు. ఆ తర్వాత తనకున్న వీడియో పరిజ్ఞానంతో 'ప్రగతి నివేదన సభ' మీడియా కమిటీలో సభ్యులుగా పనిచేశారు. అంతేకాకుండా, 2020 అక్టోబర్ నుండి టి.ఆర్.ఎస్. పార్టీ సోషల్ మీడియాకు రాష్ట్ర కన్వీనర్‌గా ఉండి పార్టీ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలవద్దకు తీసుకువెళ్ళేందుకు కృషి చేశారు.

జగన్‌మోహన్ రావు గారి వివిధ రకాల సేవలను గుర్తించిన ప్రభుత్వం టి.ఎస్.టి.ఎస్. లిమిటెడ్ సంస్థ చైర్మన్‌గా నియమించగా, 2021 డిసెంబర్ 29న బాధ్యతలు చేపట్టారు. ❖

# SIMS (శారదాంబ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) విద్యానగర్




మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల కేంద్ర వాస్తవ్యులు కీ॥శే॥ పూస్కూరు చొక్కారావు-సావిత్రమ్మల మనుమడు, డా॥ వేంకటేశ్వర్ రావు ప్రమదల కుమారుడు డా॥ రఘురామ్ పూస్కూర్. తన విద్యాభ్యాసాన్ని హైద్రాబాద్ లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో 10వ తరగతి వరకూ, గుంటూరు వికాస్ కాలేజ్‌లో ఇంటర్ వరకూ, సిద్దార్ధ మెడికల్ కాలేజ్, విజయవాడలో ఎంబిబిఎస్, ఎంజిఎం మెడికల్ కాలేజీ ముంబయి నుండి ఎమ్‌డి పట్టా తీసుకున్నారు. ఆ తర్వాత శాలిని హాస్పిటల్-బర్కత్‌పుర నుండి తన వైద్య వృత్తిని ప్రారంభించారు. కొద్దిరోజులు మల్లారెడ్డి మెడికల్ కాలేజి, కామినేని మెడికల్ కాలేజిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తన సేవలనందించారు. తరువాత 2016లో "శారదాంబ" పేరుతో స్వంతంగా క్లినిక్ ప్రారంభించారు. 2018లో గాంధీనగర్, బేగంబజార్‌లో "రాహత్ క్రిటికల్ కేర్" పేరుతో హాస్పిటల్ ప్రారంభించి సేవలందిస్తున్నారు. 2021లో 'సిమ్స్' (శారదాంబ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) విత్ ఇంటెన్సివ్ కేర్ మోడ్రన్ థియేటర్‌తో ప్రారంభించి విద్యానగర్‌లో సేవలందిస్తున్నారు.

డా॥ రఘురామ్ గారి తండ్రి డా॥ పూస్కూరు వెంకటేశ్వర రావు గారు గత 35 సం॥ల నుండి పిల్లల డాక్టర్ గా తిలక్ నగర్‌లో సేవలందిస్తున్నారు. తల్లి శ్రీమతి ప్రమద గారు సుమారు 28 సం॥లు సిండికేట్ బ్యాంక్‌లో ఉద్యోగం చేశారు. డా॥ రఘురామ్ గారి సోదరి నమ్రత, బావ కార్తిక్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా యుఎస్ఏ లో స్థిరపడ్డారు. డా॥ రఘురామ్ తండ్రిగారు డా॥ వెంకటేశ్వరరావు గారు విద్యానగర్‌లో అభయ చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను స్థాపించి తమ సేవలందించారు. ఇప్పుడు అదే బిల్డింగ్ పై ఫ్లోర్‌లో "శారదాంబ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్"ను స్థాపించి తండ్రికి తగ్గ తనయుడు అని

అనిపించుకున్నారు డా॥ రఘురామ్ పూస్కూర్.

డా॥ రఘురామ్ తనతోపాటు తన జీవన సహచరి కూడా ఇదే మార్గంలో ఉంటే ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలందించవచ్చనే తన ఆలోచనలకు అనుగుణంగా గైనకాలజిస్ట్ లో విద్యనభ్యసించిన డా॥ హర్షిణిని వివాహం చేసుకున్నారు. డా॥ హర్షిణి, ఎంఎస్, గైనకాలజిస్ట్ - గైనకాలజిస్ట్‌గా తన సేవలనందిస్తున్నారు. హర్షిణి గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్, ప్రతిమ మెడికల్ కాలేజి, కరీంనగర్‌లో ఎం.ఎస్. గైనకాలజీ పట్టా తీసుకుని సిమ్స్ హాస్పిటల్‌లో సేవలందిస్తున్నారు.

డా॥ పూస్కూరు వెంకటేశ్వరరావు గారు 28 సం॥ల క్రితం 'ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ (ఐవా)' లో ఇసి మెంబర్‌గా (1993-95) సేవలందించారు. ఐవా ఈసి మెంబర్ అశోక్ కుమార్ జువ్వాడి ఒకసారి 'శారదాంబ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్' సందర్శించిన సందర్భంలో డా॥ రఘురామ్ మాట్లాడుతూ, వైద్యం కోసం మా హాస్పిటల్‌కు ఆర్థికంగా వెనుకబడిన పేదవారు ఎవరైనా వస్తే వారికి తక్కువ ఖర్చులతో వైద్య సేవలందిస్తామని చెప్పారు. (కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్యానికి ఖర్చు ఎక్కువ అవుతుందని, ఆర్థికంగా బాధపడేవారికి అలాంటి బాధ లేకుండా వైద్యం అందిస్తామని అన్నారు.) ఈ ఆసుపత్రిలో (24 x 7) నిరంతరం పేషంట్లకు ప్రత్యేక నిపుణులైన డాక్టర్లు, ఇతర సిబ్బంది సేవలందిస్తున్నారు. డా॥ రఘురామ్ మాట్లాడుతూ, వైద్యపరంగా పేషంట్లకు మేమెంత ట్రీట్‌మెంట్ చేసినా, పేషెంట్లు వారిలోని బలాలను గుర్తించి వాటినే పునాదిగా చేసుకుని రోజువారీ కార్యక్రమాలను డిజైన్ చేసుకుంటే ఎక్కువ సంతోషంగా ఉండటమే కాకుండా, శారీరకంగా, మానసికంగా ఎక్కువ ఆరోగ్యంగా ఉండగలరని తెలిపారు.

- అశోక్ కుమార్ జువ్వాడి
ఈసి మెంబర్ ❖

# బడి బాగుకు 3 లక్షల విరాళం అందజేసిన

## మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీ బెజ్జంకి హరిప్రసాద్ రావు





నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ శ్రీ బెజ్జంకి హరిప్రసాద్ రావు గారు 3 లక్షల విరాళాన్ని సర్పంచ్ పార్శపు శ్రీనివాస్ గారికి అందజేశారు.

ఈ సందర్భంగా హరిప్రసాద్ గారు మాట్లాడుతూ... గతంలో గ్రామానికి వచ్చినప్పుడు పాఠశాల శిధిలావస్థకు చేరుకున్నట్టు గుర్తించానని, రాష్ట్ర మంత్రి కేటీఆర్ గారు ఇచ్చిన 'మన ఊరు.. మన బడి' పిలుపునకు స్పందించి, ఈ కార్యక్రమంలో భాగంగా తన తండ్రి కీ॥శే॥ బెజ్జంకి సురేందర్ రావు స్మారకార్థం సోదరులు హన్మంతరావు, హరీశ్‌రావులతో కలిసి రూ. 3 లక్షలు విరాళం ఇచ్చారు. ❖

# అత్యంత వైభవంగా "డల్లాస్" వెలమ కమ్యూనిటీ "2021 దసరా వేడుకలు"



డల్లాస్ వెలమ కమ్యూనిటీ "దసరా వేడుకలు" 2021 అక్టోబరు 17న టెక్సాస్‌లోని డల్లాస్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. డల్లాస్‌లో నివసించే మన వెలమ కమ్యూనిటీ అంతా ఒకరినొకరు తెలుసుకోవడంతో పాటు, అందరూ కలిసి ఎంతో ఆనందంగా గడపాలనే ఉద్దేశంతో "డల్లాస్ వెలమ కమ్యూనిటీ" వాలంటీర్లు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఈసారి దాదాపు 300 మంది వెలమ కమ్యూనిటీ తరలిరావడంతో ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.

ఈ సంవత్సరం ప్రత్యేకత ఏమిటంటే మునుపటిలా కాకుండా, ఈసారి వేడుకలు టెక్సాస్‌లోని డల్లాస్‌లోని ఒక రాంచ్‌లో నిర్వహించారు. రాంచ్‌లోని గ్రామంలాంటి సెట్టింగ్‌ని అటు పిల్లలు, ఇటు పెద్దలు ఎంతో ఆనందంగా ఆస్వాదించారు. పిల్లలు రకరకాల ఆటలలో పాల్గొంటే, పెద్దలు ఒకరితో ఒకరు సంభాషించుకోవడం మరియు ఫోటోలు తీసుకోవడంతో ఆనందించారు. పిల్లలతో పాటు మహిళలు కూడా ఆరుబయట ఆడుకోవడం, పోనీ రైడ్‌లు మరియు ఇతర వినోద కార్యక్రమాలలో ఎంతో ఆనందించారు.

ఈసారి మొదటిసారిగా అనేక కొత్త కుటుంబాలు ఈ సమావేశానికి తరలిరావటంతో పలు కొత్తపరిచయాలు కూడా ఏర్పడ్డాయి. ఈ సంవత్సరం మరో ప్రత్యేకత ఏమిటంటే సైట్‌లోనే "వంట" చేయడం!. శ్రీ కిరణ్ క్రాంతి మిర్యాల పర్యవేక్షణలో, మనోజ్ ఎనగంటి మరియు ఇతర వాలంటీర్లు హాజరైన వారందరికీ రుచికరమైన వంటలు చేసారు. అందరూ భోజనాన్ని ఎంతో ఆస్వాదించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరు కార్యక్రమం కోసం చేసిన ఏర్పాట్లు, కార్యక్రమం నిర్వహించిన విధానంపట్ల ఎంతో ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఉద్దేశించి దయాకర్ పుస్కూర్ గారు మరియు రవీందర్ కొండపల్లి గారు మాట్లాడారు. "డల్లాస్ వెలమ కమ్యూనిటీ "అన్ని కుటుంబాలు ఒకచోట చేరడంపట్ల వారు ఎంతో ఆనందం, సంతోషం వ్యక్తం చేసారు. వివిధ రంగాలలో పనిచేస్తున్నవారు, ప్రత్యేకించి "ఎంట్రప్రెన్యూర్"లు వారు అందిస్తున్న పలురకాల సేవల గురించి అందరికీ







తెలిసేలా "కమ్యూనిటీ వాట్సాప్ గ్రూప్"లను ఉపయోగించు కోవాల్సిందిగా ప్రోత్సహించారు.

డల్లాస్ ప్రాంతం నుండి నూతన సభ్యులను VANA కమిటీలలోకి చేర్చినట్లు ఆర్గనైజింగ్ టీమ్ ప్రకటించింది. కమ్యూనిటీలోని పేద విద్యార్థులకు అన్ని రకాల సహాయం, మరియు మద్దతు ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు "ఆర్గనైజింగ్ టీమ్" అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, "ఈవెంట్" ఖర్చులను కవర్ చేయడంలో ఉదారంగా ఆర్థిక సహకారం అందించిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. పిల్లల కోసం నిర్వహించిన కార్యక్రమాల కోసం ప్రత్యేక సహకారం అందించినందుకు అనన్య మాధవనేని, సాన్వి తాండ్ర మరియు పిల్లల కోసం ఆటలు నిర్వహణలో పాల్గొన్న స్వప్న తుమ్మపాల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావటం లో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మార్గదర్శకత్వం అందించినందుకు దయాకర్ పుస్కూర్ మరియు రవీందర్ కొండపల్లి గారికి "ఆర్గనైజింగ్ టీమ్" మరియు వాలంటీర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో విశేషంగా కృషి చేసిన ఆర్గనైజింగ్ టీమ్ & వాలంటీర్లు: అనిల్ కుమార్ ఐలేని గడీల, అర్జున్ గోన, చైతన్య తన్నీర్, గౌరవ్ పీచర, జగదీష్ ఐల్నేని, కార్తీక్ జువ్వాడి, కొండల్ మాదారపు, కిరణ్ క్రాంతి మిర్యాల, శృతి మిర్యాల, మధు గోపాల్ తన్నీర్, మధు తక్కలపల్లి, ప్రణయ్ తక్కలపల్లి, రామ్‌గోపాల్ తన్నీర్, రవి తాండ్ర, సాయి తన్నీర్, సందీప్ వెన్నమేని, సౌజన్య వెన్నమేని, శ్రీధర్ మాధవనేని, శ్రీకాంత్ పీచర, శ్రీనివాస్ సురభి, సుమన్ నామ, వెంకట్ గోరుగంటి, విక్రమ్ గుజ్జ, విష్ణు నాయిని. ❖



# తుడి వారి వివాహ మహోత్సవము

చి॥ అనుదీప్

చి॥ సౌ॥ సుమన లను

ఆశీర్వదిస్తున్న పెద్దలు













చి॥ అనుదీప్ చి॥ సౌ॥ సుమన లను ఆశీర్వదిస్తున్న పెద్దలు



# వెలమ సంఘం మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు

**19.** 11.2021, శుక్రవారం నాడు మహబూబ్ నగర్‌లోని శ్రీ ప్రతాప్ కుమార్, న్యాయవాది గారి తోటలో శ్రీమతి మరియు శ్రీ రేవతి, మహేశ్వర్‌రావు గార్ల సౌజన్యంతో కార్తీకమాసం సందర్భంగా వనభోజనాల కార్యక్రమాన్ని వెలమ బంధువుల సమక్షంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.

పెద్దలు భగవంతరావు గారు, ప్రతాప్ కుమార్ గారు మరియు వెలమ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ "కార్తీక సమారాధన"లో సంఘ అధ్యక్షులు సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీహరి రావు, కోశాధికారి నాగేశ్వర రావు, నిరంజన్ రావు, మురళీధర్ రావు, వై.వి.రావు, రవికుమార్ రావు, ఆంజనేయులు, సౌదామిని, కవిత, మాధవి మొదలగువారు పాల్గొన్నారు. ❖





★ Home Loans ★ Mortgage Loans
★ Renovation ★ NRIs Loans
★ NRIs Mortgage Loans
★ NRIs Commercial Purchase Loans
★ Loans for Professionals
(Doctors, Engineers, CAs etc)
LIC of India and Health Insurance
and SBI, PNB HFL, CanFin Homes Ltd.



Vasudeva Rao Surabhi
Cell: 9059901866, 9959647454



శ్రీ కొత్త భూపతి రావు, ఈసీ మెంబర్ కుమార్తె వివాహ కార్యక్రమంలో కమిటీ సభ్యులు

ఫిబ్రవరి 17, గురువారం నాడు నాగర్‌కర్నూల్ జిల్లా జూపల్లిలో బాలమ్మ, వెంకట్రావు కళ్యాణ మండపంలో ఐవా ఈసీ మెంబర్ శ్రీ కొత్త భూపతి రావు గారి ఏకైక కుమార్తె కావ్యశ్రీ వివాహ కార్యక్రమానికి హాజరైన ఐవా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారు మరియు కార్యవర్గ సభ్యులు.

హైద్రాబాద్ ఉప్పల్ వాస్తవ్యులు శ్రీమతి విజ్జిని వరలక్ష్మి, ఈశ్వర రావుల ఏకైక కుమారుడు చి॥ యుగేందర్ రావు తో శ్రీమతి కొత్త సుజాత, కొత్త భూపతి రావు (ఐవా ఈసీ మెంబర్)ల ఏకైక కుమార్తె చి.ల.సౌ. కావ్యశ్రీల వివాహము పెద్దలు నిర్ణయించిన లగ్న పుష్కరాంశ సుముహూర్తమున ఉ॥ 10.55 ని॥ లకు 17.02.2022 (గురువారం) రోజు జరిగినది. వేద బ్రాహ్మణోత్తముల సమక్షంలో నూతన వధూవరులను పెళ్ళికి హాజరయిన బంధుమిత్రులు, ఐవా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారు, కార్యవర్గ సభ్యులు శ్రీ నీలగిరి వెంకటేశ్వర్‌రావు, శ్రీమతి పుల్లూరి పద్మ, శ్రీ సురభి చలపతి రావు, శ్రీ జువ్వాడి అశోక్ కుమార్, ఐల్నేని నరసింహారావు, శ్రీమతి కోట్ల వీణ, వెలమ వైజయంతి ఎడిటర్ శ్రీ అర్రాడి దివాకర్ రావు, నల్గొండ వెలమ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తూముల రవీందర్ రావు, శ్రీ తూముల సోమేశ్వర రావు (అడ్వకేట్) గారలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఆ తర్వాత నాగర్‌కర్నూల్ వెలమ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వేనపెల్లి సంజీవరావు గారు మరియు కార్యవర్గ సభ్యులు ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారిని శాలువాతో సన్మానించారు. ❖

# చలిమెడ లక్ష్మణన్న ఔదార్యం






# మల్కపేట పాఠశాల అభివృద్ధికి రూ. కోటిన్నర విరాళం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "మన ఊరు మన బడి" కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కే.టీ.రామారావు పిలుపునకు కరీంనగర్‌కు చెందిన తెరాస నాయకుడు, చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్ చైర్మన్ శ్రీ చల్మెడ లక్ష్మీనరసింహ రావు (లక్ష్మణ్ ) స్పందించి కోటిన్నర రూపాయలతో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి ముందు కొచ్చారు. తన తండ్రి మాజీ మంత్రి శ్రీ చల్మెడ ఆనందరావు గారి ఆశీస్సులతో సొంత గ్రామమైన మల్కపేట, కొనారావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ విషయాన్ని స్వయంగా లక్ష్మీనరసింహ రావు గారు మంత్రి కేటీఆర్ గారిని కలిసి తన నిర్ణయాన్ని వెల్లడించారు. పాఠశాల సముదాయ నిర్మాణ ప్రణాళికను మంత్రి కెటిఆర్ గారికి వివరించారు. అత్యంత వేగవంతంగా భవన నిర్మాణం పూర్తిచేసి రానున్న విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ప్రభుత్వానికి అందచేస్తామని లక్ష్మీనరసింహరావు (లక్ష్మణ్) రావు గారు చెప్పారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గారు మాట్లాడుతూ పుట్టిన ఊరు (సొంతగ్రామం)పై మమకారంతో లక్ష్మీనరసింహ రావు గారు పాఠశాల నిర్మాణానికి ముందుకు రావడం సంతోషం కలుగుతుందన్నారు.

చల్మెడ లక్ష్మీనరసింహ రావు గారు తీసుకున్న ఈ మంచి నిర్ణయం మన వెలమలందరికి గర్వకారణమని ఐవ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారన్నారు. ఐవా కార్యవర్గ సభ్యులు లక్ష్మీ నరసింహరావు గారు చేపట్టిన ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావాలని కోరుకుంటూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

– అశోక్ కుమార్ జువ్వాడి
ఈసి మెంబర్ ❖

# మహబూబ్‌నగర్‌లో 'సురభి నానీలు' పుస్తకావిష్కరణ



ప్రముఖ విద్యావేత్త సురభి జగపతిరావు రచించిన 'సురభి నానీలు' పుస్తకాన్ని తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఆనందాచారి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవనంలో 20.02.2022 న జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగపతిరావు రచించిన నానీల్లో సమకాలీన సమస్యలను చక్కగా ఆవిష్కరించారన్నారు. కవి అనిపించుకోవాలంటే ఏ ప్రక్రియలో రాసినా, అందులో కవిత్వం తొణికిసలాడాన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కవి జువ్వాడి దేవీప్రసాద్ మాట్లాడుతూ కాలానికి తగ్గట్టు కవిత్వం రాస్తేనే కవి సాహిత్యంలో నిలుస్తారన్నారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాపురం జనార్ధన్ మాట్లాడుతూ జగపతి రావు రాసిన నానీల్లో సమాజంలోని సమస్యల్ని చక్కగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు, పండితుడు బాదేపల్లి వెంకటయ్య చేసిన పుస్తక సమీక్ష అందరినీ ఆకట్టుకున్నది. సభాధ్యక్షులు వి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జగపతిరావు రచించిన నానీల్లో జీవన సారాన్ని వడబోసారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ కటికనేని మదన్ మోహన్ రావు, రచయిత సోదరులు సురభి భూపతిరావు, చలపతిరావు, కవులు కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, డా॥ భీంపల్లి శ్రీకాంత్, తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు నందిగామ కిషోర్, ప్రధాన కార్యదర్శి ఖాజామైనుద్దీన్, అనంతోజు మోహన్‌కృష్ణ, వి.పుష్పలత, తదితరులు పాల్గొన్నారు. ఈ పుస్తక రచయిత సురభి జగపతిరావు మాట్లాడుతూ తనకు 'నానీలంటే' తెలియనినాడు ఒకసారి ఆచార్య గోపి గారు ఒక 'నానీల' కవితా సంకలనాన్ని ఆవిష్కరించడానికి వచ్చినప్పుడు సభలో ఉన్న తాను శ్రద్ధగా విన్నప్పుడు అలాంటివి వ్రాయాలను కున్నట్టు, ఈ 'నానీలు' బయటకు రావడానికి ఆచార్య గోపి గారే తనకు స్ఫూర్తి అని అన్నారు. అంతేకాకుండా ఈ నానీల మొదటి ప్రతి రూపకల్పనకు ప్రోత్సహించిన డా॥ఎన్.గోపీ గారికి అభిమానపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా నానీలు పుస్తక రూపంలో రావడానికి సహకరించిన మిత్ర కవులకు పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు. అంతేకాకుండా అంతకు ముందు తాను వ్రాసిన 'నడిచే బడి', 'జీవనయానం' మరియు ఈనాటి 'సురభి నానీల' ప్రచురణలో తోడ్పడిన మిత్రు లందరికీ రుణ పడి ఉంటానని అభిప్రాయపడ్డారు. చివరగా ఆకస్మిక మరణంతో తనలో అంతర్లీనమైన కవితా హృదయాన్ని తట్టి లేపుతూ ఈ పుస్తకాలు రాయడానికి కారణ భూతురాలైన తన శ్రీమతి సురభి స్వయంప్రభ గారిని గుర్తుచేసుకుంటూ ఈ 'సురభి నానీలు" ఆమెకుఅంకితం చేసినట్టుగా తెలిపారు. ❖





# 'వాన' నార్త్ కరోలినా కార్తీక వనభోజనాల ఉత్సవాలు



అది 2021 నవంబర్ 7వ రోజు ''వెలమ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా' వారి ఆధ్వర్యంలో నార్త్ కరోలినాలో ఒక విహార యాత్ర ఏర్పాటు చేసి, అందులో కార్తీక వనభోజనాల ఉత్సవాలను ఉదయం 11 గం॥ నుండి సా॥ 5 గం॥ల వరకు ఉల్లాసభరితంగా జరిగాయి.

'వాన' ఆధ్వర్యంలో 2019 'ఉగాది'ని తెలుగు సంవత్సర ఆరంభ పండుగగా అందరం కలిసి జరుపుకున్నాము. ఆ తర్వాత కోవిడ్ కారణంగా అన్నింటికీ వాయిదాపడింది. అయితే మళ్ళీ ఎప్పుడు కలుస్తామా? అని ఆతృతతో ఎదురుచూస్తున్న తరుణంలో నార్త్ కరోలినాలో 'వాన' ఈ కార్యక్రమాన్ని నిర్వహించగలిగింది. ఆరోజు దాదాపు 150 బంధువులదాకా ఒకచోట చేరి మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహంగా సరదా ముచ్చట్లతో ఆనందాల్ని పంచుకోగలిగారు.

కార్యక్రమ నిర్వాహకులు కార్యక్రమాన్ని వివిధ భాగాలుగా విభజించి ఒక్కో భాగానికి ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి భాద్యత అప్పగించడం ప్రత్యేకత. అలా చేయడంవలన ఆనాటి కార్యక్రమం






అంతా విజయవంతంగా జరిగింది. ఇందులో వివిధ రకాల ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. భార్యభర్త (జంట)లకు, మహిళలకు, పురుషులకు వేరు వేరుగా 'బ్రహ్మ నందం' పేరున ఒక హాస్యరసం, మరియు పిల్లలకు ప్రత్యేకంగా ఆటల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించారు. అందుకే వచ్చిన వారిలో నూటికి నూరు శాతం ఈ పోటీల్లో పాలుపంచు కున్నట్టయింది.

కార్యక్రమమంతా డి.జె. పాటలతో ఉన్నచోటనే స్టెప్స్ వేసే విధంగా అందరినీ అలరించిది. ఇదులో నైనిక మరియు తనయల నృత్య ప్రదర్శన ఆకర్షణీయగా నిలిచింది. వీరి నాట్య నైపుణ్యతను అందరూ ప్రశంసించారు. ఈ కార్యక్రమం అంతా పరిశీలిస్తే ఎవర్ని పలకరించినా చాలా మంచి కార్యక్రమంలో పాల్గొన్న అనుభవాన్ని పొందినట్టు, ముఖ్యంగా మన ఇంటి భోజనం తిన్నంత తృప్తిగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు మన జాతి అభివృద్ధికి, ఐక్యతకు తోడ్పడతాయని కొనియాడారు.

ఈ ఏర్పాట్లను ఒక ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసి నిర్వహించిన రాజా రంగినేని, భరత్ వెంకన్నగారి, సౌమ్య వెన్నమనేని, ప్రియాంక కలకుంట్ల కీర్తి దన్నమనేని, స్మితా ఎర్రబెల్లి, కృపాకర్ అనుగు, వకుల్ చిటినేని మరియు లక్ష్మణ్ కల్వకుంట్ల గార్లు విజేయులైనారని అనవచ్చు.

వివిధ రకాల ఆహార పదార్థాలతోపాటు, పానీయాలు, స్వీట్స్, పండ్లు మొ॥ వాటితో తృప్తికరమైన భోజనం పెట్టిన వారిని 'అన్నదాతా సుఖీభవ' అంటూ దీవించారు. ఆ దీవెనలు అందుకున్నవారిలోని సభ్యులు: సమత పొట్లపల్లి, దివ్య రంగినేని, సౌమ్య వెన్నమనేని, గౌతిక చెన్నమనేని, శాలిని గుండపనేని, శ్రీదేవి కడారి, డా॥ వైదేహి, వినోదిని గోన, స్వప్న చిట్టినేని, అనిత కోమల్ల, పల్లవి అన్నమనేని, సుస్మిత అన్నుగు, రాధిక కటారి, విజయ పొలసాని, ప్రియాంక కలకుంట్ల, శైలజ బియ్యాల, అనిత దొంతినేని, అరవింద కాసుగంటి, అమిత కొండపల్లి, శాలిని.కె... వీరందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆర్థిక వనరులతో సహకరించిన కృపాల్ అనుగు, రామ్ నీలగిరి, రాఘవేంద్ర గంద్ర, నర్సింహ బల్లకూరి, వేణు కటారి, సతీష్ తక్కళ్ళపల్లి, శ్రీకాంత్ సాగి, భాస్కర్ వేనేపల్లి గార్లకు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అంతేకాకుండా కార్యక్రమంలో మొదట ప్రారంభోపన్యాసము చేసిన డా॥ రవీందర్ రావు అన్నమనేనిగార్కి, డి.జె.ను ఏర్పాటుగావించిన లక్ష్మణ్ కల్వకుంట్ల గార్కి కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే అన్నింటిలో ముందుండి నడిపించిన సంఘ ప్రధాన కార్యదర్శి రాజా రంగినేని గారు కార్యనిర్వహకుల నుండి ప్రత్యేక కృతజ్ఞతలు అందుకున్నారు. ❖

# LUXURY 2 & 3 BR FLATS

## AT MOST HAPPENING PLACE KONDAPUR IN HYDERABAD.




**For details please contact**

**SRINATH PUSKURI - 9866335565**

# వెలమ అసోసియేషన్ ఆఫ్ 'ఆస్ట్రేలియా-'సిడ్నీ' లో జరిగిన వనభోజనాలు



ఆస్ట్రేలియా వెలమ అసోసియేషన్ సిడ్నీ మహా నగరంలో ఉన్న వెలమ బంధువులు ఫిబ్రవరి నెల 27వ తేదిన ఘనంగా వనభోజనాల కార్యక్రమం ఉ॥ 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉత్సాహంగా నిర్వహించారు. వారం రోజులుగా పడుతున్న వర్షాలు కూడా వనభోజనాల కోసమే ఆగినట్లు ఎలాంటి అసౌకర్యం లేకుండా, మంచి ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా జరిగింది. సిడ్నీలోని 'పారామట్ట' పార్క్ వేదికగా ఆస్ట్రేలియాలో అన్ని నగరాల నుండి వచ్చిన దాదాపు 50 మంది వెలమ బంధువుల మధ్య సందడిగా సాగింది. పిల్లలు-పెద్దలు ఆటపాటలతో, మంచి విందు భోజనాలతో సరదాగా రోజంతా గడిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సింగ్ రావు జగ్గన్నగారి, శ్రీనివాస్ రావు తక్కళ్లపల్లి, మాధవ్ రావు కటికనేని, హరికృష్ణ ఐల్నేని, మల్హర్ రావు సాయినేని, రమణ అనుగు, కిషన్ చెప్యాల, వంశీ గొనె, వినయ్ తాండ్ర, సుష్మిత... వచ్చిన అతిధులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ❖

# సమీకృత్ రావు పూస్కూరి విజయ పరంపర

సమీకృత్ రావు పూస్కూరి మన పాఠకులకు సుపరిచితమే. వారి విజయ పరంపరలను ఇదివరకే మనం ప్రచురించడం జరిగింది. సమీకృత్ నేషనల్ లా యూనివర్సిటీ రాయ్‌పూర్ నుండి పట్టా పొందిన తర్వాత వివిధ ప్రఖ్యాత లా ఫర్మ్‌లలో పనిచేసి, ప్రస్తుతం జె.సాగర్ అసోసియేట్స్, న్యూఢిల్లీలో సీనియర్ అసోసియేట్‌గా పనిచేస్తున్నారు. వీరు సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు, విద్యుత్ డిస్కంస్ లిటిగేషన్స్ మరియు సైబర్ లా రంగంలో నిష్ణాతులుగా పేరు గడించారు. వీరు బిజినెస్ వరల్డ్ ప్రఖ్యాత వ్యాపార పక్షపత్రికలో ప్రతి సంవత్సరం నిర్వహించే ELITE BW Legal World & AC 30 Power AISJ 2021లో ఒకరుగా గెలిచి మన జాతి ఖ్యాతిని ఇనుమడింప చేశారు.



వీరి తల్లి డాక్టర్ జానకి శ్రీనాథ్ ప్రముఖ న్యూట్రిషియనిస్ట్ మరియు Institution of Home Science, అగ్రికల్చర్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. వీరి తండ్రి శ్రీ పూస్కూరి శ్రీనాథ్‌రావు గారు మన సంఘ (ఐవా) మాజీ కార్యదర్శి మరియు ఫుడ్ అండ్ బేవరేజెస్, నిర్మాణ రంగంలో, వ్యాపార రంగంలో ఉన్నారు. ఈ చిరంజీవి ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మా ఆకాంక్ష. ❖




# పద్మనాయకులు (వెలమ)

## 1326-1482 : 156 సంవత్సరములు

పద్మనాయక వంశానికి మూలం రేచర్ల రెడ్లు. రేచర్ల నామిరెడ్డి మేనల్లుడైన చెవ్విరెడ్డి (భేతాళరెడ్డి/భేతాళ నాయకుడు) పద్మనాయక వంశానికి మూల పురుషుడు. "వీరి పూర్వులు బేతిరెడ్డి, చెవిరెడ్డి మున్నగు నామముల వారిని రెడ్డి తెగ వారిగా సూచించుచుండగా, మధ్య కాలమందు సేవా నాయకత్వము సూచించు నాయుడు బిరుదమును బట్టి వీరిని వేరుగా లోకము భావించుచున్నది. కానీ వీరును, రెడ్లును దగ్గర సమబంధం కలవారని తోచుచున్నదని వంశస్తులే వైష్ణవ మతాన్ని స్వీ కరించి, సంస్కరణ మార్గములో పయనించి వెలమలై, రేచర్ల పద్మనాయకులైనారని, ఈ తెగలోనివారే పిఠాపురం, బొబ్బిలి, బట్టిప్రోలు, వెంకటగిరి సంస్థానాధిపతులు. కాకతీయ సామంత మాండలికులలో చివరిదాకా అత్యంత విశ్వాసపాత్రులుగా ఉ న్నవారు రేచర్ల పద్మనాయకులు. వీరు నల్లగొండ జిల్లాలోని పిల్లలమర్రి, నాగులపాడు ప్రాంతాలను మహా సామంతులుగా పాలించినారు.

కాకతీయ సామ్రాజ్య పతనానంతరం, ఢిల్లీ సుల్తానులను, బహమనీ సుల్తానులను అరికట్టి, తెలంగాణను పాలించినవారు రేచర్ల పద్మనాయకులు. వీరు కొన్ని సందర్భాలలో తెలంగాణేతర ప్రాంతాలను జయించినా, కొంతకాలం తరువాత కోల్పోయేవారు. అదేవిధంగా ఇతరులు కూడా తెలంగాణా ప్రాంతాలను ఆక్రమించినా, వీరు తిరిగి పొందగలిగేవారు.

మిరియాలగూడా తాలూకాలోని ఆమనగల్లు వీరి జన్మస్థలం. రేచర్ల రెడ్ల ఆడబిడ్డ సంతతి ఈ పద్మనాయక వంశం. పద్మనాయకుల వంశోత్పత్తి గురించి భిన్న అభిరపాయాలు ఉ న్నవి. వీరికి ముందు ఆమనగల్లు రేచర్ల రెడ్లకు కందూరి చోడులకు రాజధాని. ఈ వంశానికి మూలపురుషుడైన భేతాళ నాయకుడి (చెవ్విరెడ్డి) 1225-1265). కాకతి గణపతిదేవుడు ఆమనగంటి పాలకుడిగా నియమించినాడు(ఈ రాజ్యం ఇతని కొడుకుల కాములో వచ్చిందనేది మరొక అభిప్రాయం). ఇతడు రాజ కొలువులోనూ ఉన్నాడు. భేతాళ నాయకుడికి నలుగురు కుమారులు. వారిలో దామా నాయుడు, ప్రసాదిత్య నాయుడు (1235-65) తండ్రి రాజ్యాన్ని పాలిస్తూ (గణపతి దేవుని సేనానిగా రుద్రమదేవి సేనానులుగా కాకతీయ రాజ్యములో ప్రముఖ స్థానాన్ని పొందినారు. రుద్రమదేవి అధికారంలోకి రాగానే ఒక స్త్రీ రాజు కావడం సహించక ఒకవైపు బంధువర్గం తిరుగుబాటు చేసింది. మరోవైపు యాదవ రాజులు ఓరుగల్లుపై దండెత్తినారు. ప్రసాదిత్య నాయుడు ఈ చిక్కులన్నీ తొలగించి ఆమె అధికారాన్ని నిలబెట్టడంలో ప్రముఖ పాత్రని పోషించాడు. "కాకతీయ రాజ్య స్థాపనాచార్య రాయ పితామహాంకి" అనే ఇతని బిరుదు ఈ విషయాన్ని నిర్ధారిస్తున్నది. కాకతీయ సామ్రాజ్య పరిరక్షణలో భాగంగా "నాయంకర" వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత ఇతనిదేనని "వెలుగోటి వారి వంశావళి"ని బట్టి తెలుస్తున్నది. విసునూరు ప్రాంతాన్ని "నాయంకర" హెూదాలో పాలించిన బిబ్బి నాయకుడి తండ్రి రుద్ర నాయకుడు

ప్రసాదిత్య నాయకుడి తమ్ముడు కావచ్చునని బిబ్బి నాయకుడికి కూడా "కాకతి రాజ్య స్థాపనాచార్య" బిరుదు ఉందని పరబ్రహ్మ శాస్త్రి గారు రాసిన దానినిబట్టి కాకతీయ రాజ్యాన్ని నిలబెట్టడంలో ప్రసాదిత్య నాయకుడితో పాటు, ఇతరులు కూడా దోహదం చేసినట్లు తెలుస్తుంది.

ప్రసాదిత్య కుమారుడు వెన్నమ నాయుకుడు (1265-1303). ప్రసాదిత్య నాయకుడి ఏడుగురు కొడుకుల్లో సబ్బి నాయుకునితోపాటు ఇతడూ ఒకడని తేరాల సత్యనారాయణ శర్మ అభిప్రాయం. ప్రతాపరుద్రుడి సేనానిగా ప్రసిద్ధుడు. క్రీ.శ. 1303లో అల్లాఉద్దీన్ ఖిల్జి కాకతీయ రాజ్యముపై చేసిన దండయాత్రను తిప్పికొట్టినవారిలో ఇతడు ప్రథముడు. వెన్నమ నాయకుని కొడుకు ఎరదాచా నాయుడు (క్రీ.శ. 1289-1323) సబ్బి నాయని కొడుకు నలదాచా నాయకుడు కూడా ప్రతాపరుద్రుని సేనానులే. కాకతీయులకు పాండ్యరాజుల (1316)తో, హొయసాల రాజులతో జరిగిన యుద్ధాలలో మిగతా సేనానులతోపాటు ఎరదాచా నాయకుడు కీలక పాత్ర వహించాడు. ఇతని పరాక్రమానికి మెచ్చి ఇతనికి ప్రతాపరుద్రుడు "పంచపాండ్య దళ విభాగ పాండ్య గజకేసరి" అనే బిరుదులిచ్చాడు.

ఎరదాచా నాయకుడికి 1వ సింగమ నాయకుడు, వెన్నమ నాయకుడు, ఏచమ నాయకుడు అని ముగ్గురు కొడుకులు. వీరిలో సింగమ నాయకుడు(126-1361) ప్రసిద్ధుడు. తండ్రితోపాటు పాండ్య యుద్ధములో పాల్గొని చిన్నతనంలోనే పరాక్రమం చూపించి "కంపిలి రాజ్యంతో జరిగిన యుద్ధం (1320)లో కూడా విజయం సాధించి ప్రతాపరుద్రుని ప్రశంసకు పాత్రుడైనాడు.

ఢిల్లీ సుల్తానుల దాడిలో ప్రతాపరుద్రుడు బందీ అయిన తర్వాత సుల్తానులు "మాలకీ'ను ఓరుగల్లులో నియమించినారు. ముసునూరి ప్రోలయ నాయకుడు, సింగమ నాయకుడు, వేమారెడ్డి ముస్లింలను ఎదిరించి స్వతంత్ర రాజ్య స్థాపనకు పూనుకున్నారు. ముసునూరి ప్రోలయ నాయకుడు తీరాంధ్ర నుంచి తురుష్కులను వెడలగొట్టినాడు. ఇతని తర్వాత పినతండ్రి కుమారుడు కాపయ నాయకుడు రాజయ్యాడు. కాపయ నాయకుని నాయకత్వంలో సింగమ నాయకుడు, వేమారెడ్డి తదితరులు ఏకమై 1330లో ఓరుగల్లును ఆక్రమించినారు. కాపయ ఓరుగల్లు పాలకుడైనాడు. సింగమ నాయకుడు వారసత్వంగా వచ్చిన ఇమనగంటి రాజ్యంలో స్వతంత్రించినాడు. అంతేకాక ఈ సమయములో సింగమ నాయకుడు తన కొడుకులతో కలిసి మహబూబ్‌నగర్ ప్రాంతము, కృష్ణా, తుంగభద్రా నడిమి ప్రాంతాన్ని జయించి తన రాజ్యములో కలుపుకున్నాడు. చక్రవర్తి కాదలచిన కాపయ నాయకుడు సింగమనేని పాలిస్తున్న ఆమనగంటి రాజ్యాన్ని ఆక్రమించి ఎరబోతురెంకను నియమించినాడు. కాపయ ఆక్రమించిన ఆమనగల్లు, పిల్లలమర్రి ప్రాంతాన్ని సింగమనీడు 1360 ప్రాంతంలో తిరిగి జయించినాడు.

బహుశా ఈ చర్యను ఆగ్రహించి, సింగమనేని బావమరిది పోతుగంటి మైలి వంశీయుడైన చింతపల్లి సింగమ నాయుడుని కాపయ సామంతులను స్నేహితులు అయిన క్షత్రియులు ఓరుగల్లు మండలంలోని "జల్లపల్లి" కోటలో బంధించినారు. సింగమనీడు ఈ "జల్లపల్లి" కోటను ముట్టడించినాడు. వాళ్ళు సంధి పేరుతో తంబళ్ళ బ్రహ్మజీవి రాయబారిగా పంపి సింగమును చంపించినారు. అతని కొడుకులు అనపోతా నాయకుడు (1361-1384) మాదా నాయుడు రాజులై జల్లపల్లి, ఐనకుర్తి కోటలను ముట్టడించి క్షత్రియులను చంపి పగతీర్చుకున్నారు. కొందరు క్షత్రియులు హుజూరాబాద్, మొలంగూరు కోటలలో తలదాచుకోగా, కరీంనగర్ జిల్లాలో మొలంగూరు చేరువలో ఉన్న చెంజర్ల సమీపమలో 1361లో వారితో తలపడ్డారు. ఆ సోమ వంశ క్షత్రియులందరినీ సంహరించినారు. ఈ సమయములో కాపయ ప్రోత్సాహంతో సహాయంగా రెడ్డి రాజులను మాదా నాయకుడు, నాగానీడు, చేజర్ల, మొగళ్ళూరు ప్రాంతంలో యుద్ధం చేసి తరిమినారు. శ్రీశైల ప్రాంత పర్యంతం జయించి తమ రాజ్యంలో కలుపుకున్నారు. తర్వాత రెడ్డి రాజ్యభాగమైన ధరణి కోటను ముట్టడించి అనపోతారెడ్డిని ఓడించినారు. ఈ యుద్ధం 1361లో చెంజర్ల యుద్ధానంతరం జరిగింది. ఈ యుద్ధంతో మొదలైన రెడ్డి, వెలమ రాజ్యాల వైరం ఈ రాజ్యాల పతనం దాకా కొనసాగింది.

క్షత్రియులలో కొందరు భువనగిరి ప్రాంతము చేరి అనపోతా నాయకుని శత్రువులను కలుపుకుని యుద్ధానికి సిద్ధంకాగా, అనపోతా నాయకుడు భువనగిరి సమీపంలోని మూసీనది తీరంలో 'ఇంద్యాల" వద్ద ఎదుర్కొని జయించినాడు. ఇదికూడా జల్లపల్లి యుద్ధానంతరం 1361లోనే జరిగింది. భువనగిరి కోట వశమయింది.

ఈ విజయాల అనంతరం రాజధానిని ఆమనగంటి నుండి తండ్రి మొదలుపెట్టిన రాచకొండకు మార్చినాడు. రాచకొండ దుర్గానికి రాజాద్రి, రాజగిరి, రాజాచలమనే

పేర్లుకూడా ఉన్నవి. దుర్గమారణ్యాలు అనేక పర్వతపంక్తుల మధ్య ఉన్న ఈ దుర్గం అభేద్యం. అక్కడి శాసనాలను బట్టి 1365కి ముందే రాజధాని మార్పు జరిగినట్లు తెలుస్తుంది. రాజధానిని పటిష్టం చేసుకున్న తర్వాత 1368లో ఓరుగల్లుని ముట్టడించినాడు. అనుమకొండ సమీపంలో భీమవరం వద్ద యుద్ధం జరిగింది. కాపయ నాయకుడిని సంహరించినాడు. ఇరు రాజ్యాల ఆధిపత్య పోరే ఈ యుద్ధానికి కారణం.

'ఆంధ్ర దేశాధీశ్వరుల"మని ఇరువురు చెప్పుకోవడం అందుకు నిదర్శనం. ఈ యుద్ధం 1369లో ముగిసింది. ఓరుగల్లు ప్రాంతం పద్మనాయకుల వశమైంది. ముసునూరి వంశం అంతమయింది. అనపోతా నాయకుడికి ఓరుగల్లు, భువనగిరి, సింగవరం మొదలైన ప్రాంతాలు స్వాధీనమైనవి. ఈ సందర్భముగా సింగమనాయకుడి మీద, అనపోతా నాయకుడి మీద ఆంధ్ర చరిత్రకారులు చేసిన ఆరోపణలను గురించి చర్చించడం అవసరం. విజ్ఞాన సర్వస్వం (సం.3 పుట:294, 95, 96, 305) రెడ్డి సంచిక (1947, పుట: 21, 36, 47) సమగ్రాంధ్ర సాహిత్యం (సం.3 ఉపోద్ఘాతం) ఎఫర్ గా టున్ చాప్టర్ ఆఫ్ ఆంధ్ర హిస్టరీ (1945, పే.933 హిస్టరీ ఆఫ్ ది రెడ్డి కింగ్‌డం అనే గ్రంథాలలో అనపోతనేని మీద ఆరోపణలు చేసినారు. వీటికి సమర్థవంతంగా సమాధానాలు చెప్పినారు తేరాల సత్యనారాయణ.

అవి:

1. అనపోతా నాయకుడు కాపయ నాయకుని జయించటములో రహ్యంగా బహుమనీలతో సంబంధం పెట్టుకున్నాడేమో.

   **సమాధానం:** ఈ యుద్ధం జరిగేవరకూ బహుమనీయులకు, పద్మనాయకులకు ఏ సంబంధం లేదు. పైగా కాపయ నాయకునికే బహుమనీయులతో సంబంధం ఉంది.

2. పద్మనాయకులకు హిందూ రాజ్య వ్యతిరేకత ఉన్నదేమో.

   **సమాధానం:** అది నిరాధారం.

3. పద్మనాయకుల రణ వ్యాపారం (రణముగడుపుట) గురించి రాస్తూ ఈ యాచారం తెలంగాణలోనే రేచర్ల వంశీయులతోనే ఉన్నది.

   **సమాధానం:** తెలంగాణలోనే వీరిలోనే ఈ ఆచారముండెనని ఆరోపణ చేయుటలో ఒక ప్రాంతమును ఎన్నికచేసి చెప్పడం జరుగుతున్నది. కాని కారంపూడి ప్రాంతంలో కూడా ఈ ఆచారం ఉన్నది.

4. ఆంధ్ర దేశాధీశ్వర అనే బిరుదు కాపయ నాయకునికి తప్ప అనపోతా నాయకునికి తప్ప అనపోతా నాయకుడికి లేదు. కనీసం కాపయనాయకుడి కంటే ముందులేదు.

**సమాధానం:** 1365 నాడు అయిదు శాసనాలలో అనపోత నాయకునికి ఈ బిరుదు ఉన్నట్లు ప్రస్తావన ఉన్నది. 1365కు ముందు కూడా వాడుకలో ఉండవచ్చు.

పైన పేర్కొన్న మొదటి రెండు ఆరోపణల్లాంటివి చదివి "బహుమని" రాజులతో కాపయ నాయకుడు నిరంతర యుద్ధాలు చేస్తుండగా రేచర్ల సింగమ నాయకుడు రాజ్యాన్ని విస్తరించుకోసాగాడు అని దగ్గుబాటి వెంకటేశ్వరరావు మరొక ఆరోపణ చేశాడు. కోస్తా రాజు కాపయ నాయకుడు త్యాగ గుణంతో ముస్లిం రాజులనెదుర్కొనగా, తెలంగాణ రాజు సింగమ నాయకుడు స్వార్థంతో రాజ్య విస్తరణ చేసుకున్నాడనేది ఈ ఆరోపణ సారాంశం. నిజానికి పైన పేర్కొన్న విధంగా కాపయ నాయకుడే బహుమనులతో మొదట సంబంధం పెట్టుకున్నాడు. బహుమనులు స్వతంత్రించిన సందర్భంలో వారికి సహాయం చేసి పక్కలో బల్లెంలాగా బహమనీ రాజ్య స్థాపనకు కారణమయ్యాడు. ఇది తప్పుడు చర్య అని చరిత్రకారులందరూ కోడై కూసినారు. అంతకు ముందు ఢిల్లీ సుల్తానులను ఎదిరించడంలో సింగమ నాయకుడి తోడ్పాటును మరచి చక్రవర్తి కావాలనే దురాశతో (కాపయ నాయక బికమ్ ఏంబిషన్స్ అండ్ ప్లేన్డ్ టు రూల్ ద ఎంటైర్ కాకతీయ టెరిటోరీస్) సింగమ నాయకుడి ఆమనగంటి రాజ్యాన్ని ఆక్రమించాడు. తన రాజ్యం పోయినందువల్లే సింగమ నాయకుడు దక్షిణ తెలంగాణకు విస్తరించినాడు. తండ్రి రాజ్యాన్ని ఆక్రమించి ఆ తరువాత తండ్రిని చంపించిన పగతోనే అనపోతా నాయకుడు, కాపయ నాయకుడితో యుద్ధం చేసి సంహరించినాడు.

ఈ చరిత్ర తెలియకుండా దగ్గుబాటి అట్లా వక్రీకరించి రాయడం తెలంగాణా చరిత్రను కించపరచడమే. సరే, అది అట్లా ఉంచి ఓరుగంటి స్వాధీనం తర్వాత మొత్తం ఆంధ్ర దేశాన్ని జయించాలనే ఉద్దేశంతో అనపోతా నాయకుడు కళింగ మీద దండెత్తినాడు. వీరనరసింహ దేవుడు (1378-1424) ఓడిపోయి, తన కూతురు కనకలక్ష్మీ దేవిని అనపోతా నాయకుడి మనుమడైన రెండవ అనపోతనకిచ్చి సంధి చేసుకున్నాడు. ఇది 1380కి పూర్వం జరిగింది. అప్పటికి పద్మనాయక రాజ్యం

ఉత్తరాన గోదావరి వరకు, దక్షిణాన శ్రీశైలం, తూర్పున కొండవీటి రాజ్యం, పడమర బహమనీ రాజ్యం సరిహద్దులుగా ఉంది. అంటే తెలంగాణ ప్రాంతమంతా పద్మనాయకుల పాలనలోకి వచ్చింది. నాడు మొదలు ఒక శతాబ్దం కాలం పద్మనాయకుల చరిత్రయే తెలంగాణ చరిత్ర అని చరిత్రకారులన్నది నిజం.

పై విజయాలు పూర్తిఅయిన తర్వాత రాజ్య విస్తీర్ణాన్ని పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దేవరకొండ ప్రాంతాన్ని తన సోదరుడైన మాదా నాయకుడిని అధిపతి చేసినాడు. అప్పటి నుండి రాచకొండ రాజ్యములోని దక్షిణ భాగాన్ని మాదా నాయకుని సంతతి పరిపాలించింది. రెండు రాజ్య కేంద్రాలు ఏర్పడినప్పటికీ, రెండు కుటుంబాల మధ్య ఎన్నడూ పొరపచ్చాలు రాకపోవడం చరిత్రలో అరుదైన విషయం.

అనపోతా నాయకునికి రెండవ సింగభూపాలుడు, ధర్మానాయకుడు, మాదానాయకునికి వేదగిరినాయకుడనే కొడుకులు కలిగినారు.

అనపోతానాయకుని తర్వాత 2వ సింగభూపాలుడు (1384-1399) 1384లో రాచకొండలో సింహాసనం అధిష్టించగా, అదే సంవత్సరము అటు దేవరకొండలో పెదవేదగిరి నాయకుడు (1384-1410) అధికారంలోకి వచ్చినాడు. సింగభూపాలుడి రాజ్యారంభ కాలములో విజయనగర రాజు 2వ హరిహర రాయలు రాచకొండ రాజ్యంలోని కొత్తకొండ (మహబూబ్‌నగర్)పై దండెత్తినాడు. సింగభూపాలుడు యువరాజుగా ఉన్నప్పుడే కల్యాణి (గుల్బర్గా) దుర్గాన్ని ఆక్రమించి యుద్ధ విద్యలో సాధించిన నైపుణ్యంతో విజయనగర సైన్యాలను ఓడించినాడు. అనంతరం సింగభూపాలుడు కళింగ దేశాన్ని జయించటానికి వెళ్ళి గోదావరి జిల్లాలో ఉన్న బెండపూడి, వేములకొండ ప్రాంతాల్ని జయించి, 1387లో సింహాచల క్షేత్రములో శాసనం వేయించాడు.

1397లో 2వ బుక్కరాయలు పాత పగతో మహబూబ్‌నగర్ జిల్లా కొల్హాపూర్‌లోని పానుగల్లు కోటను 2 సంవత్సరాల యుద్ధానంతరం స్వాధీనం చేసుకున్నాడు. ఈ సమయములోనే మరోవైపువెళ్ళే దేవరకొండ మీద దండెత్తగా పెదవేదగిరి నాయకుడు తన కుమారుడైన 3వ మాదానీడును పంపి ఓడించినాడు. విజయనగర సైన్యాధ్యక్షుడైన గుండు దండాధీశున్ని సంహరించి ఓరుగల్లును ఆక్రమించినాడని వెలుగోటి వంశావళి చెప్పడాన్ని బట్టి విజయనగర సైన్యం బహుశా పడమటి దిశ నుండి దండెత్తి ఓరుగల్లును ఆక్రమిస్తే, పెదవేదగిరి వారిని తరిమేశాడని భావించాలి. ఇది 1404లో జరిగింది. రెండవ సింగభూపాలుడికి ఆరుగురు కొడుకులు. వారిలో పెద్ద కొడుకైన రెండవ అనపోతానాయకుడు (1400-1420) సింగభూపాలుడి ఆనంతరం రాజ్యానికి వచ్చినాడు. వచ్చిన వెంటనే ముందుగా మెదక్ దుర్గాన్ని ఆక్రమించిన విజయనగర సైన్యాల్ని తరిమివేసి దుర్గాన్ని స్వాధీనం చేసుకున్నాడు.

రెండవ హరిహర నాయకుల మరణానంతరము వారసులు తగువులాడుకునే అదును చూసి కొమడవీటి రెడ్డి రాజ్యంలో కుమారగిరి రెడ్డి పెద కోమటి వేమారెడ్లు కలహించుకుంటున్న సమయం చూసి అనపోతానాయుడు విజయనగర రాజ్య సీమలపై పడి చెన్నపట్టణం వరకు గల భూభాగాన్ని ఆక్రమించినాడు. కొండవీటి రెడ్లు వాడపల్లి, చిలుకూరు, వేదాదులను జయించినాడు. కొండవీటి రాజులు బహమని ఫిరోజ్‌తో పాటు ఒక్కటి కావడంతో విజయనగర రాజులతో మైత్రిని చేసి పానగల్లు (మహబుబ్‌నగర్) మీద దాడి చేసిన ఫిరోజ్‌షా సైన్యాలను, విజయనగర సైన్యాల అండతో ఎదుర్కొని ఓడించి తమ పూర్వ రాజ్య భాగమైన పానగల్లును స్వాధీనపరుచుకున్నారు.

ఇదే సమయంలో దేవరకొండ రాజ్యంపై కొండవీటి రాజు పెదకోమటి వేమారెడ్డి దండెత్తి వినవేదగిరిని సంహరించినాడు. ప్రతీకారంతో అనపోతానాయకుడు 1420 ప్రాంతంలో కొండవీడును విజయనగర సహాయంతో ముట్టడించి వేమారెడ్డిని సంహరించినాడు. కొండవీడు రాజ్యాన్ని పద్మనాయకులు, విజయనగరాధీశులు, గణపతులు ఆక్రమించుకున్నారు. (మిగిలిన కొద్ది భాగాన్ని పాలించిన రాచ వేమారెడ్డితో కొండవీటి రాజ్యమంతరించింది.) పద్మనాయకుల ప్రతిష్టను ఇనుమడింపజేసిన గొప్ప పరాక్రమవంతుడు అనపోతానాయుడు. ఇతడు విజయనగర రాజులతో మైత్రిని చేసినందువల్ల బహమనీయులు శత్రుభావం పెంచుకున్నారు. అందువల్ల పద్మనాయక రాజ్యానికి ముప్పు మొదలయ్యింది.

రెండవ అనపోతానాయుడి అనంతరం అతని కొడుకులు చిన్నవారైనందున చినతమ్ముడు రావు మాదానాయుడు (1421-130)రాజైనాడు. దేవరకొండ రాజ్యంతో అంతకుముందే పెదవేదగిరి మూడో మనుమడు మూడవ మాదా నాయకుని చిన్న కొడుకు అయిన లింగమనీడు

(1420-1482) రాజ్యానికొచ్చినాడు. బహమని ఫిరోజ్ షా కొడుకు అహమద్‌షా పానగల్లులో జరిగిన యుద్ధంలో అవమానానికి ప్రతీకగా విజయనగరంపై దండెత్తగా పూర్వ మైత్రితో మాద్యాడు లింగమనీడులు తమ సైన్యానికి నాయకత్వం వహించి విజయనగరం పక్షాన నిలబడినారు. ఇరు సైన్యాల ధాటికి తట్టుకోలేక అహమద్‌షా లొంగిపోయి విజయనగరంతో సంధి చేసుకున్నాడు (1422).

ఈ యుద్ధంలో మాద్యా నాయుడు విజయనగర పక్షం వహించినందుకు బహమనీయులు (అహమద్‌షా) పద్మనాయకులపై పగ పెంచుకున్నారు. తమ ఇరువురి మధ్య జరిగిన సంధి వల్ల విజయనగర రాజులు పద్మనాయకులకు దూరమైనారు. దీనితో పద్మనాయకుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడి అయ్యింది. ఇదే అదనుగా అహమద్‌షా ఓరుగంటి మీద దాడి చేసినాడు. అప్పటికి ఎదిగివచ్చిన మూడవ సింగభూపాలుడు తన పినతండ్రి అయిన రావు మాదానేని, లింగమనేనిలను తీసుకుని ఆజమ్‌ఖాను లాంటి సర్దారులను ఓడించి ఓరుగల్లును 1425లో స్వాధీనం చేసుకున్నారు. రెండవ అనపోతానేని కొడుకైన ఈ సంగభుపాలుడు (1425-1475) ఈ విజయానికి అటు ఇటుగా రావు మాదానేని ఉండగానే సింహాసనాన్ని అధిష్టించినాడు. సింగమనాయకుడు సుముఖముగా పరిపాలించింది పది సంవత్సరాలే. ఈ కాలంలోనే పోతనను, శ్రీనాథుడిని ఆదరించి కవి పండిత పోషకుడిగా పేరుగాంచినాడు. శ్రీనాథుడంతటివారు ఎటుల మెప్పించగలనో అని అనుకునేంతటి సర్వజ్ఞుడిగా ప్రఖ్యాతిగాంచినాడు. ఈలోగా మాళవ గుజరాత్ దేశాలతో పోరాడుతున్న అహమద్ పాషా వారితో సంధి గావించుకుని తిరిగి ఓరుగంటిపై దండెత్తినాడు. కళాపోషకుడు ఆయిన సింగమ నాయకుడు సహజంగానే యుద్ధ విముఖుడు కాబట్టి అహమద్‌షాను ఎదుర్కొనకుండానే సంధి చేసుకుని 'భువనగిరి'ని వదులుకున్నాడు. పైన సంధికి అంగీకరించి తన స్వాధీనమైన 'భువనగిరి'లో సంజద్‌ఖాన్‌ను నియమించి అహమద్‌షా వెళ్ళిపోయాడు. కానీ వెళ్ళిపోతూ తెలంగాణ నంతటినీ జయించమని 'సంజద్‌ఖాన్'ను ఆదేశించాడు. ఆ ప్రకారమే సంజద్‌ఖాన్ 1436లో ఓరుగంటిని ఆక్రమించినాడు.

దేవరకొండ మినహా, తెలంగాణా అంతా బహమనీయుల వశమయింది. బహమని రాకుమారుడు దాసూర్‌ఖాన్ రాచకొండకు ప్రతినిధి అయినాడు. ఆ తర్వాత సింగనాయకుని చరిత్రని, పద్మనాయక చరిత్ర లింగమనేని చరిత్రతో కలిసిపోయి ఉన్నది. పైన పేర్కొన్నట్లు 1420లో దేవరకొండ శాఖలో రాజ్యానికి వచ్చిన లింగమనీడు పద్మనాయక రాజులలో మరో గొప్ప పరాక్రమవంతుడు. లింగమనీడు ఏకధాటిగా 32 దుర్గాలను జయించడం అందుకు నిదర్శనం. అహమద్‌షా ఆక్రమించిన ఓరుగంటిని సింగమ నాయకునితో కలిసి 1425లో జయించిన తరువాత 1428 నాటికి తూర్పు దండయాత్రలతో అల్లయ వేమారెడ్డిని, వీరభద్రారెడ్డిని ఓడించి రాజమండ్రిని, సింహాచలాన్ని జయించినాడు.

ఆ తర్వాత వేములకొండ, మామిడాల, సప్తమాడియాలు, ఆవంచ, గంగవరాలను ఆక్రమించినాడు. ఇంతలో కళింగ గంగ రాజైన నాలుగవ భానుదేవున్ని తొలగించి కపిలేశ్వర గణపతి కళింగ సింహాసనాన్ని అధిష్టించినాడు. వచ్చీరాగానే రెడ్డి రాజ్య భాగాల్లో ప్రవేసించినాడు. ఈ ఆక్రమణను, లింగమనీడి విజృంభణను సహించని విజయనగర దేవరాయలు తెలంగ రాయలను సింహాచలం పైకి పంపినాడు. దీనితో అటు గజపతులు, ఇటు లింగమనీడు వెనక్కి మరలాల్సివచ్చింది. ఈ పరిస్థితి వీరిద్దరూ చేయి కలపడానికి దారితీసింది. అట్లా కపిలేశ్వర గజపతి సహాయంతో మొదట కొండవీడు ప్రాంతాల్ని జయించినాడు. శ్రీశైలాన్ని ఆక్రించాడు. అనంతరం విజయనగర రాజ్య భాగాలైన కర్నూలును, నెల్లురుతో సహా పరిసర దుర్గాలను ఆక్రమించి చివరగా కంచిని(1437) ఆక్రమించినాడు. ఈ సమయంలో సింగమ నాయకుడు తోడ్పడినాడు. ఈ యుద్ధాలలో పడి తమ రాజ్య ఉత్తర భాగాన్ని బహమనీయులు ఆక్రమించుకోవడాన్ని పట్టించుకొనలేదు. ఇప్పుడు అటువేపు దృష్టి సారించాడు. సరిగ్గా ఈ సమయంలో జరిగిన బహమనీల అంత: కలహాలను ఉపయోగించుకునే ప్రయత్నం చేసినాడు. అప్పుడు అహమద్‌షా అనంతరం రెండవ (అలాఉద్దీన్) అహమద్‌షా (1436-1458) బహమని రాజైనాడు. ఇతని సోదరుడైన మహమద్‌ఖాన్ తిరుగుబాటు చేసి రాయచూర్, షోరాపుర్, బీజాపూర్ దుర్గాలను ఆక్రమించి

*లింగమనీడు వేములకొండ, మామిడాల, సప్తమాడియాలు, ఆవంచ, గంగవరాలను ఆక్రమించి నాడు. ఇంతలో కళింగ గంగ రాజైన నాలుగవ భానుదేవున్ని తొలగించి కపిలేశ్వర గణపతి కళింగ సింహాస నాన్ని అధిష్టించినాడు. వచ్చీరాగానే రెడ్డి రాజ్య భాగాల్లో ప్రవేసించినాడు.*

స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాడు. నిజామాబాదు జిల్లాలోని బాలకొండ సామంతుడు సికిందర్‌ఖాన్‌కు కూడా అదేపని చేసినాడు. మహమ్మద్‌ఖాన్‌తో కలిసి సబ్బి రాష్ట్రాన్ని (కరీంనగర్), భువనగిరి ప్రాంతాన్ని ఆక్రమించుకున్నాడు.

ఈ తిరుగుబాట్లను అణచి, సుల్తాను మెప్పు పొంది తమ రాజ్యాన్ని పొందవచ్చుననే ఉద్దేశంతో సుల్తాను పక్షం వహించి సికిందర్‌ఖాన్‌ను ఓడించి భువనగిరిని జయించినాడు. కానీ సుల్తాన్ ప్రత్యుపకారమేదీ చేయలేదు. కొన్ని చరిత్ర గ్రంథాల ప్రకారము సింగమనాయకుడు కపిలేశ్వర గణపతి సహాయంతో రాచకొండ రాజ్యాన్ని తిరిగి ఆక్రమించిడానికి 1444లో ప్రయత్నించి విఫలమయినాడు. ఈ సమయములో లింగమనాయుడు ఏమయ్యిందీ తెలియడం లేదు. రెండవ అహమద్‌షా అనంతరం హుమయూన్ రాజ్యాని కొచ్చిన (1457) సందర్భంలో సికిందర్‌ఖాన్ చేసిన తిరుగుబాటు ఆసరా చేసుకొని తెలంగాణను తిరిగి జయించ డానికి పద్మనాయకులు ప్రయత్నించి నారు. దీనికి ప్రతిగా హుమయూన్ సికిందర్‌ఖాన్‌ను సంహరించి దేవరకొండ పైకి నిజాముల్ ముల్క్, ఖ్వాజ జహాన్ అనే సేనానులను పంపి తాను ఓరుగల్లు పైకి దండెత్తినాడు. లింగమనీడు, సింగమనాయకుడు కపిలేశ్వర గజపతి కుమారుడైన హరివీరుని సహాయంతో వారిని ఓడించినారు. ఖమ్మం, భువనగిరి, ఓరుగల్లులను జయించినారు. ఈ విజయాల అనంతరం సింగమనాయకుని తమ్ముడు ధర్మానాయకుడు (1462-64) నాటి శాయంపేట శాసనాన్ని బట్టి ఓరుగల్లు పాలకుడైనాడు. నిజాం షా (1461-63) కాలములో బహమనీలు తెలంగాణను జయించడానికి మళ్ళీ ప్రయత్నించారు. ఈసారి కూడా గజపతుల సహాయంతో పద్మనాయకులు వారిని ఓడించి తరిమివేశారు.

1468లో కపిలేశ్వర గణపతి మరణించగా అతని కొడుకులు హంపీరుడు, పురుషోత్తమ గణపతుల వారసత్వ పోరాటం వల్ల తెలంగాణకు, పద్మనాయకులకు మళ్ళీ కష్టాలొచ్చినవి. తనకు సహాయం చేస్తే, తన సహాయంతో జయించిన తెలంగాణను స్వాధీనం చేస్తానని హంపీరుడు మూడవ మహమ్మద్‌షా (1463-1482)కు కబురు పంపడంతో దీనిని అదనుగా తీసుకుని సుల్తాన్ తెలంగాణను ఆక్రమించడానికి నిజాం ముల్‌ముల్క్ బహమనీని పంపినాడు. ఈ సమయములో పద్మనాయకులు అటు గజపతులతోనూ, ఇటు బహమనీలతోనూ పోరాడాల్సి వచ్చింది. గజపతుల సంక్షోభమట్లుండగా తెలంగాణ మొత్తము 1475 నాటికి బహమనీల వశమైంది. పద్మనాయక రాజ్యం అంతరించిమది. పద్మనాయకుల విజయనగర రాజుల కొలువులో చేరినారు. ఈ కాలములో విజయనగర, గజపతుల, బహమనుల సామ్రాజ్య దాహంతో తెలంగాణ తల్లడిల్లింది. 1481 నాటికి తెలంగాణకు నిజాముల్ ముల్క్ బహీని, ఆజంఖానులు బహమనీల రాజ ప్రతినిధులు అయినారు. సింగమనాయకుడు లింగమనీడుల అనంతరం లింగమనీడి కొడుకు దేవరకొండకు నామమాత్ర పాలకుడిగా మిగిలినాడు. ఆ తర్వాత వీరి సంతతి 16వ శతాబ్దం చివరి వరకు దేవరకొండను పాలించినట్లు తెలుస్తున్నది. కుముదవల్లీ విలాసం రచించిన పునుగోటి జగన్నాథ రాయలు (1650-దేవరకొండ దుర్గాధ్యక్షుడుగా పేర్కొనబడినందువల్ల) ఈ వంశస్తుడే కావచ్చు.

*1468లో కపిలేశ్వర గణపతి మరణించగా అతని కొడుకులు హంపీరుడు, పురుషోత్తమ గణపతుల వారసత్వ పోరాటం వల్ల తెలంగాణకు, పద్మనాయకులకు మళ్ళీ కష్టాలొచ్చినవి. తనకు సహాయం చేస్తే, తన సహాయంతో జయించిన తెలంగాణను స్వాధీనం చేస్తానని హంపీరుడు మూడవ మహమ్మద్‌షా (1463-1482)కు కబురు పంపడంతో దీనిని అదనుగా తీసుకుని సుల్తాన్ తెలంగాణను ఆక్రమించడానికి నిజాం ముల్‌ముల్క్ బహమనీని పంపినాడు.*

లింగమనీడు జరిపిన కళింగ, విజయనగర దండయాత్రల సందర్భంగా బహుశా అతనివెంట వెళ్ళిన పద్మనాయకులు ఆ తర్వాతి కాలములో బొబ్బిలి, పిఠాపురం, వెంకటగిరి, పాల్వంచ సంస్థానాలను స్థాపించినట్లు కనబడుతున్నది. విజయనగర ప్రాంతాలకు వెళ్ళినవాళ్ళు తెలంగాణకు తిరిగివచ్చి మహబూబ్‌నగర్ జిల్లాలోని బదిగ్రోలు(కొల్లాపురం)న సంస్థానాన్ని స్థాపించినట్లు కనబడుతున్నది.

ఈ సత్యాసత్యాలు ఏమైనా, బహమనీలు ఒక శతాబ్దం పాటు తెలంగాణను దాటకుండా అడ్డుకట్టగా నిలిచిన వారు పద్మనాయకులు. వీరి పతనం తర్వాతే మిగితా తెలుగు ప్రాంతం కూడా బహమనీల వశం కావడం సాధ్యమైంది.

*(డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి - తెలంగాణ చరిత్ర నుండి)*

**-సేకరణ: రా.రా.జు** ❖

# అఖిల భారత వెలమ సంఘంలో నూతనంగా సభ్యత్వం తీసుకున్నవారి జాబితా

| LM No. | పేరు & తండ్రి / భర్త పేరు | జిల్లా |
|---|---|---|
| 9240 | బల్మూరి యుగంధర్ రావు S/o రామారావు | హైదరాబాద్ |
| 9241 | బల్మూరి లక్ష్మి W/o యుగంధర్ రావు | హైదరాబాద్ |
| 9242 | బల్మూరి శశివర్ధన్ రావు S/o యుగంధర్ రావు | హైదరాబాద్ |
| 9243 | బొమ్మెన అశోక్ రావు S/o నారాయణ్ రావు | బెంగుళూరు |
| 9244 | బొమ్మెన శ్రీదేవి W/o అశోక్ రావు | బెంగుళూరు |
| 9245 | పిన్నింటి వంశీ S/o రాజేష్ రావు | హైదరాబాద్ |
| 9246 | ఎనగంటి వినోద్ S/o రాధా కిషన్ రావు | కరీంనగర్ |
| 9247 | మేడవరం ప్రతాప్ వర్మ S/o రామారావు | హైదరాబాద్ |
| 9248 | మేడవరం విజయలక్ష్మి W/o ప్రతాప్ వర్మ | హైదరాబాద్ |
| 9249 | యాదగిరి నరేష్ రావు S/o ఆండాల్ రావు | హైదరాబాద్ |
| 9250 | యాదగిరి ఉమ W/o నరేష్ రావు | హైదరాబాద్ |
| 9251 | గుజ్జ సాహిత్ రావు S/o అశోక్ రావు | హైదరాబాద్ |
| 9252 | పుల్లూరి శ్రీనివాస రావు S/o రాజేశ్వర్ రావు | హైదరాబాద్ |
| 9253 | పుల్లూరి సరిత W/o శ్రీనివాస రావు | హైదరాబాద్ |
| 9254 | కటారి అరవిందరావు S/o లేట్ విద్యాసాగర్‌రావు | హైదరాబాద్ |
| 9255 | కటారి ఆముక్త W/o అరవిందరావు | హైదరాబాద్ |
| 9256 | మేచినేని భూమ్ రావు S/o రాజేశ్వర్ రావు | పెద్దపల్లి |
| 9257 | వర్ధినేని సాగర్ రావు S/o వెంకట రావు | పెద్దపల్లి |
| 9258 | అన్నమనేని సతీష్ రావు S/o మాధవరావు | పెద్దపల్లి |
| 9259 | అన్నమనేని మనోహర్ రావు S/o మాధవరావు | పెద్దపల్లి |
| 9260 | అన్నమనేని మాధవరావు S/o గోపాల్ రావు | పెద్దపల్లి |
| 9261 | అన్నమనేని మధుసూదన్ రావు S/o లింగారావు | పెద్దపల్లి |
| 9262 | పెండ్యాల తిరుపతి రావు S/o వెంకట్‌రావు | హైదరాబాద్ |
| 9263 | పెండ్యాల ప్రవీణ W/o తిరుపతి రావు | హైదరాబాద్ |
| 9264 | దొడ భాస్కర్ రావు S/o కృష్ణారావు | హైదరాబాద్ |
| 9265 | దొడ పద్మ S/o భాస్కర్ రావు | హైదరాబాద్ |
| 9266 | నడిపల్లి సత్యనారాయణ S/o అచ్యుత రావు | పెద్దపల్లి |
| 9267 | నడిపల్లి పావని సత్యనారాయణ రావు | పెద్దపల్లి |
| 9268 | జువ్వాడి విజయశ్రీ W/o సత్యనారాయణ రావు | హైదరాబాద్ |
| 9269 | జువ్వాడి మనోభిరామ్ S/o సత్యనారాయణ రావు | హైదరాబాద్ |
| 9270 | తక్కెళ్ళపల్లి శ్యాంసుందర్‌రావుS/oవెంకటేశ్వరరావు | వరంగల్ |
| 9271 | తక్కెళ్ళపల్లి సుజనీదేవి W/o శ్యాంసుందర్ రావు | వరంగల్ |
| 9272 | మట్టపల్లి సంపత్ రావు S/o వెంకటరామా రావు | వరంగల్ |
| 9273 | మట్టపల్లి సుమన్ రావు S/o సంపత్ రావు | వరంగల్ |
| 9274 | లింగంపల్లి వీరరాఘవ రావు S/o చెంద్రయ్య | వరంగల్ |
| 9275 | లింగంపల్లి సునీత W/o వీరరాఘవ రావు | వరంగల్ |
| 9276 | బోయినపల్లి సురేష్‌కుమార్ S/oలక్ష్మీనరసింహారావు | వరంగల్ |
| 9277 | బోయినపల్లి మమత W/o సురేష్ కుమార్ | వరంగల్ |
| 9278 | బోయినపల్లి రవీందర్‌రావుS/o లక్ష్మీనరసింహారావు | హన్మకొండ |
| 9279 | బోయినపల్లి లక్ష్మి W/o రవీందర్ రావు | హన్మకొండ |
| 9280 | అన్నమనేని శ్రీనివాస రావు S/o కిషన్ రావు | హన్మకొండ |
| 9281 | కంజర్ల రాజేశ్వర రావు S/o రంగారావు | వరంగల్ |
| 9282 | ఎర్రమెల్లి దేవేందర్ S/o నర్సయ్య | వరంగల్ |
| 9283 | లింగంపల్లి సత్యనారాయణ రావు S/o చంద్రయ్య | వరంగల్ |
| 9284 | లింగంపల్లి శ్రీలత S/o సత్యనారాయణ రావు | వరంగల్ |
| 9285 | మట్టపల్కి కిషోర్ కుమార్ S/o మాధవరావు | వరంగల్ |
| 9286 | గుడుపూరి సుధారాణి కిషోర్ కుమార్ | వరంగల్ |
| 9287 | కోదాటి కిషోర్ రావు S/o నరసింగ రావు | వరంగల్ |
| 9288 | కోదాటి పావని W/o కిషోర్ రావు | వరంగల్ |
| 9289 | బోయినపల్లి సోమేశ్వరరావు S/o వెంకట్‌రాంరావు | వరంగల్ |
| 9290 | బోయినపల్లి రాము S/o సోమేశ్వర రావు | వరంగల్ |
| 9291 | జూలపల్లి మాధవ రావుS/o హనుమంతరావు | వరంగల్ |
| 9292 | మట్టపల్లి మోహన్ రావు S/o లేట్ రామారావు | హన్మకొండ |
| 9293 | తక్కెళ్ళపల్లి నారాయణ రావు S/o నరసింగరావు | వరంగల్ |
| 9294 | మట్టపల్లి రవీందర్ రావు S/o వెంకట్ రావు | వరంగల్ |
| 9295 | వర్ధినేని లక్ష్మణ్ రావు S/o చలపతి రావు | వరంగల్ |
| 9296 | మట్టపల్లి ప్రభాకర్ రావు S/o వెంకట్రామా రావు | వరంగల్ |
| 9297 | దుగ్యాల మాధవ రావు S/o రామారావు | వరంగల్ |
| 9298 | బలుగూరి దేవేందర్ రావు S/o నారాయణరావు | వరంగల్ |
| 9299 | పూస్నూరి శ్రీనివాస రావు S/o సుదర్శన్ రావు | హన్మకొండ |
| 9300 | మార్నేని లక్ష్మణ్ రావు S/o నర్సింహారావు | హన్మకొండ |
| 9301 | పిన్నింటి వేణుగోపాల్‌రావు S/o బుచ్చి రామారావు | హన్మకొండ |
| 9302 | కోదాటి మధుపాల్ రావు S/o అప్పారావు | హన్మకొండ |
| 9303 | కోదాటి మాధవి W/o మధుపాల్ రావు | హన్మకొండ |
| 9304 | మట్టపల్లి సంపత్ రావు S/o శ్రీనివాస రావు | హన్మకొండ |
| 9305 | ఎర్రబెల్లి రమేష్ రావు S/o నర్సింహా రావు | హన్మకొండ |
| 9306 | మట్టపల్లి దుర్గారావు S/o చొక్కారావు | హన్మకొండ |
| 9307 | సూరినేని శ్రీనివాస రావు S/o పాపారావు | హన్మకొండ |

| LM No. | పేరు & తండ్రి / భర్త పేరు | జిల్లా |
|---|---|---|
| 9308 | జూలపెల్లి భగవంత రావు S/o ఉపేందర్ రావు | హన్మకొండ |
| 9309 | సూదాటి దేవేందర్ రావు S/o నర్సింహా రావు | వరంగల్ |
| 9310 | పిన్నింటి సంతోష్ రావు S/o చలపతి రావు | వరంగల్ |
| 9311 | గుండారపు జగపతి రావు S/o కమలాకార్ రావు | వరంగల్ |
| 9312 | గుండారపు యాదగిరిరావు S/o కమలాకర్‌రావు | వరంగల్ |
| 9313 | మట్టపల్లి రమేష్ రావు S/o గోపాల్ రావు | హన్మకొండ |
| 9314 | మట్టపెల్లి దేవేందర్ రావు S/o నర్సింగరావు | వరంగల్ |
| 9315 | పిన్నింటి ప్రకాశ్‌రావు S/o నారాయణ రావు | వరంగల్ |
| 9316 | పిన్నింటి వెంకటేశ్వరరావు S/o వీర రాఘవరావు | వరంగల్ |
| 9317 | దేశినేని రాంగోపాల్‌రావు – వెంకట్ రావు | వరంగల్ |
| 9318 | పొనుగోటి అశోక్‌కుమార్ S/o రాంచందర్ రావు | హన్మకొండ |
| 9319 | కంజర్ల శ్రీనివాసరావు S/o లక్ష్మణ్ రావు | వరంగల్ |
| 9320 | పొనుగోటి భాస్కర్ రావు S/o వెంకట్రావు | వరంగల్ |
| 9321 | గుజ్జా గోపాల్ రావు S/o రంగయ్య | వరంగల్ |
| 9322 | గుజ్జా ప్రదీప్ కుమార్ S/o ప్రభాకర్ రావు | వరంగల్ |
| 9323 | కోదాటి దేవేందర్ రావు S/o కొండల్ రావు | హన్మకొండ |
| 9324 | మట్టపల్లి మోహన్‌రావు S/o శ్రీనివాసరావు | హైదరాబాద్ |
| 9325 | పల్లెపాటి బాలకిషన్ రావు S/o నారాయణరావు | వరంగల్ |
| 9326 | పల్లెపాటి జ్యోతి W/o బాలకిషన్ రావు | వరంగల్ |
| 9327 | తక్కెళ్ళపల్లి దుర్గారావు S/o వీరయ్య | హన్మకొండ |
| 9328 | వొద్దినేని సురేష్ కుమార్ S/o జనార్ధన్‌రావు | హన్మకొండ |
| 9329 | బొమ్మెన లక్ష్మీ ప్రసూన W/o సురేష్ కుమార్ | హన్మకొండ |
| 9330 | డీకొండ నర్సింహారావు S/o సోమేశ్వర రావు | వరంగల్ |
| 9331 | డీకొండ సుజాత W/o నర్సింహారావు | వరంగల్ |
| 9332 | తక్కెళ్ళపల్లి రవీందర్ రావు S/o ఆగారావు | నర్సన్నపేట |
| 9333 | అన్నమనేని జగన్‌మోహన్‌రావు S/o కమలాకర్‌రావు | హన్మకొండ |
| 9334 | సిద్దూరి స్వామిరావు S/o రామారావు | వరంగల్ |
| 9335 | కంజర్ల రామారావు S/o చంద్రయ్య | వరంగల్ |
| 9336 | కంజర్ల అశోక్‌రావు S/o చంద్రశేకర్ రావు | వరంగల్ |
| 9337 | తాటిపర్తి రాజు S/o జగ్గారావు | వరంగల్ |
| 9338 | తక్కెళ్ళపల్లి దుర్గారావు S/o ఐలయ్య | హన్మకొండ |
| 9339 | మట్టపల్లి సునీల్‌కుమార్ S/o మాధవరావు | హన్మకొండ |
| 9340 | మట్టపల్లి భాగ్యలక్ష్మి W/o సునీల్‌కుమార్ | హన్మకొండ |
| 9341 | వీరమనేని రఘుబాబు S/o దేవేందర్ రావు | హన్మకొండ |
| 9342 | అడ్డగట్ల రాజేంద్రప్రసాద్ S/o రాజేశ్వరరావు | హన్మకొండ |
| 9343 | అడ్డగట్ల అరుణ W/o రాజేంద్రప్రసాద్ | హన్మకొండ |

| LM No. | పేరు & తండ్రి / భర్త పేరు | జిల్లా |
|---|---|---|
| 9344 | కళ్ళెపు రఘుపతిరావు S/o లింగారావు | హన్మకొండ |
| 9345 | కళ్ళెపు శోభ W/o రఘుపతిరావు | హన్మకొండ |
| 9346 | మేచినేని రామారావు S/o కొండల్ రావు | వరంగల్ |
| 9347 | పొట్లపల్లి రవివర్ధన్ రావు S/o రాంచందర్‌రావు | హన్మకొండ |
| 9348 | పొట్లపల్లి శ్యాంకుమార్ S/o రాఘవరావు | హన్మకొండ |
| 9349 | గుజ్జా సంపత్‌రావు S/o కనకారావు | హన్మకొండ |
| 9350 | సంపెల్లి మురళీధర రావు S/o నారాయణ రావు | హన్మకొండ |
| 9351 | వీరమనేని లక్ష్మణ్ రావు S/o కిషన్ రావు | వడ్డేపల్లి |
| 9352 | పోలాడి ప్రమోద్ కుమార్ S/o ప్రకాష్‌రావు | హన్మకొండ |
| 9353 | పూస్కూరి రాజేశ్వర రావు S/o సీతారాం రావు | జనగాం |
| 9354 | గన్నమనేని లక్ష్మీకాంతా రావు S/o తిరుపతి రావు | మేడ్చల్ |
| 9355 | గన్నమనేని లావణ్య S/o లక్ష్మీ కాంతారావు | మేడ్చల్ |
| 9356 | చిట్నేని రమాపతిరావు S/o లేట్ హనుమంతరావు | హైదరాబాద్ |
| 9357 | ఎర్రవెల్లి మనోహర్‌రావు S/o శేషగిరిరావు | సికింద్రాబాద్ |
| 9358 | ఎర్రవెల్లి చంద్రమతి W/o మనోహర్ రావు | సికింద్రాబాద్ |
| 9359 | చిట్నేని సరిత W/o రమాపాతి రావు | హైదరాబాద్ |
| 9360 | దామర్ల రామేశ్వర రావు S/o పట్టాభి రామారావు | హైదరాబాద్ |
| 9361 | సంకినేని రాంమోహన్‌రావు S/o జగన్‌మోహన్‌రావు | సిరిసిల్ల |
| 9362 | సంకినేని సుష్మ S/o రాంమోహన్ రావు | సిరిసిల్ల |
| 9363 | తంగెడ గోపాల్‌రావు S/o వెంకట నరసింహారావు | హైదరాబాద్ |
| 9364 | కోట్ల దేవేందర్ రావు S/o హనుమంత రావు | నాగర్‌కర్నూల్ |
| 9365 | కోట్ల లలితమ్మ W/o దేవేందర్ రావు | నాగర్‌కర్నూల్ |
| 9366 | కోట్ల రాహుల్ S/o దేవేందర్ రావు | నాగర్‌కర్నూల్ |
| 9367 | కోట్ల అనూష W/o రాహుల్ | నాగర్‌కర్నూల్ |
| 9368 | కోట్ల గౌతమ్ S/o దేవేందర్ రావు | నాగర్‌కర్నూల్ |
| 9369 | బోయినపల్లి జనార్ధనరావు S/o సూర్యారావు | కరీంనగర్ |
| 9370 | చిట్నేని సుధీర్ రావు వెంకట్ రావు | కరీంనగర్ |
| 9371 | చిట్నేని అనిత W/o సుధీర్ రావు | కరీంనగర్ |
| 9372 | అయిల్నేని సురేందర్ రావు S/o విష్ణువర్ధన్‌రావు | హైదరాబాద్ |
| 9373 | మాధవరం రాజేశ్వరి W/o గిరిబాబు | హైదరాబాద్ |
| 9374 | వెనెపల్లి ప్రదీప్ కుమార్ S/o ప్రభాకర్ రావు | హైదరాబాద్ |
| 9375 | సంకర్‌నేని ప్రకాశ్‌రావు S/o నారాయణరావు | హైదరాబాద్ |
| 9376 | పొన్నమనేని విజయలక్ష్మి W/o శ్రీనివాస రావు | హైదరాబాద్ |
| 9377 | చీటి ఆనందరావు S/o తుక్కారావు | హైదరాబాద్ |

| LM No. | పేరు & తండ్రి / భర్త పేరు | జిల్లా |
|---|---|---|
| 9378 | రంగినేని పవన్ రావు S/o రామారావు | ఆదిలాబాద్ |
| 9379 | రంగినేని మనీషా W/o పవన్ రావు | ఆదిలాబాద్ |
| 9380 | నడిపెల్లి రాంమోహన్‌రావు S/o అచ్యుతరావు | రామగిరి |
| 9381 | తాటిపెల్లి గంగాధర్‌రావు S/o గోపాల్ రావు | ఆదిలాబాద్ |
| 9382 | తాటిపెల్లి లావణ్య W/o గంగాధర్ రావు | ఆదిలాబాద్ |
| 9383 | కోటగిరి నారాయణరావు S/o కాంతయ్యరావు | కామవరపుకోట |
| 9384 | గునుగంటి లక్ష్మణ్‌రావు S/o రామారావు | హైదరాబాద్ |
| 9385 | గునుగంటి అనూష W/o లక్ష్మణ్‌రావు | హైదరాబాద్ |
| 9386 | పులకొంటి శ్రీనివాసరావు S/o బుచ్చారావు | హైదరాబాద్ |
| 9387 | పులకొంటి మంజుల W/o శ్రీనివాసరావు | హైదరాబాద్ |
| 9388 | మెట్‌పల్లి వెంకట రామారావు S/o కిషన్ రావు | హైదరాబాద్ |
| 9389 | మెట్‌పల్లి శ్రీలత W/o కిషన్ రావు | హైదరాబాద్ |
| 9390 | మాదారపు సుష్మ W/o పి. హరీష్ బాబు | హైదరాబాద్ |
| 9391 | ముత్తినేని వెంకట్‌రావు S/o మాధవ రావు | హైదరాబాద్ |
| 9392 | ముత్తినేని ప్రభావతి S/o వెంకట్ రావు | హైదరాబాద్ |
| 9393 | బొమ్మెన దిలీప్ రావు S/o అశోక్ రావు | సిరిసిల్ల |
| 9394 | జూకంటి అమృత్ రావు S/o సుధాకర్ రావు | హైదరాబాద్ |
| 9395 | తన్నీరు స్రవంతి W/o జూకంటి అమృత్ రావు | హైదరాబాద్ |
| 9396 | బోయినపల్లి రామేశ్వరరావు S/o మాధవరావు | హైదరాబాద్ |
| 9397 | బోయినపల్లి భారతి W/o రామేశ్వర రావు | హైదరాబాద్ |
| 9398 | మావిళ్ళపల్లి శ్రీనివాసరావు S/o నరసింహా రావు | హైదరాబాద్ |
| 9399 | జలగం తిరుపతిరావు S/o లేట్ నాగవేంద్రరావు | నిజామాబాద్ |
| 9400 | జలగం సరిత W/o తిరుపతి రావు | నిజామాబాద్ |
| 9401 | పడకంటి శ్రీనివాసరావు S/o భూంరావు | నిజామాబాద్ |
| 9402 | పడకంటి రమ W/o శ్రీనివాసరావు | నిజామాబాద్ |
| 9403 | గౌరినేని రాంకిషన్ రావు S/o కమలాకర్ రావు | హైదరాబాద్ |
| 9404 | గౌరినేని పావని W/o రాంకిషన్ రావు | హైదరాబాద్ |
| 9405 | అల్లోల రాంచందర్ రావు S/o గంగారావు | హైదరాబాద్ |
| 9406 | జూపల్లి సమత W/o అల్లోల రాంచందర్ రావు | హైదరాబాద్ |
| 9407 | పర్వతనేని నర్సింగరావు S/o విఠల్ రావు | హైదరాబాద్ |
| 9408 | పర్వతనేని సునంద S/o నర్సింగరావు | హైదరాబాద్ |
| 9409 | కొట్టాల సందీప్‌కుమార్ S/o లింగారావు | హైదరాబాద్ |
| 9410 | జోగినపల్లి శృతి W/o సందీప్ కుమార్ | హైదరాబాద్ |
| 9411 | గంటన్నకారి అశోక్‌రావు S/o నర్సింగరావు | నిజామాబాద్ |
| 9412 | ధమ్మన్నగారి వెంకట్ నర్సింగరావు S/o ధర్మన్న | నిజామాబాద్ |
| 9413 | యాసల లక్ష్మి W/o కమలాకర్‌రావు | సూర్యాపేట్ |
| 9414 | నేలవెల్లి మదన్‌మోహన్‌రావు S/o వెంకట్రామయ్య | సూర్యాపేట్ |

| LM No. | పేరు & తండ్రి / భర్త పేరు | జిల్లా |
|---|---|---|
| 9415 | పగిడిమర్రి మదన్‌మోహన్‌రావు S/o లక్ష్మీనరసింహారావు | సూర్యాపేట్ |
| 9416 | వేనేపల్లి యాదగిరి రావు S/o రాఘవరావు | సూర్యాపేట్ |
| 9417 | తాండ్ర శరత్‌కుమార్‌రావు S/o రాంచందర్‌రావు | కరీంనగర్ |
| 9418 | తాండ్ర పల్లవి W/o శరత్‌కుమార్ | కరీంనగర్ |
| 9419 | నాయిని సాయి వేణుగోపాల క్రిష్ణ ప్రసాద్ రావు S/o విద్యాసాగర్ రావు | జగిత్యాల్ |
| 9420 | అల్లాల సరిత W/o రమేష్ రావు | జగిత్యాల |
| 9421 | బియ్యాల దీపిక W/o మహేందర్ రావు | జగిత్యాల |
| 9422 | గన్నమనేని వెంకట్ రావు నారాయణ రావు | కామారెడ్డి |
| 9423 | చిట్టినేని శ్రీనివాస రావు S/o బాలకిషన్ రావు | హైదరాబాద్ |
| 9424 | చిట్టినేని అనితా రావు W/o శ్రీనివాస రావు | హైదరాబాద్ |
| 9425 | శంకరనేని కావేరి @ సరిత W/o ప్రకాశ్‌రావు | హైదరాబాద్ |
| 9426 | వేనేపల్లి కార్తీక్ రావు S/o భగవంతరావు | హైదరాబాద్ |
| 9427 | లింగాల శ్రీధర్ రావు S/o లేట్ శ్రీధర్ రావు | హైదరాబాద్ |
| 9428 | గడీల వెంకట్ రావు S/o రాజేశ్వర రావు | హైదరాబాద్ |
| 9429 | దడిగెల పూర్ణిమ D/o ప్రభాకర్ రావు | హైదరాబాద్ |
| 9430 | జూకంటి రాజేశ్వర్ రావు S/o రాంచందర్ రావు | హైదరాబాద్ |
| 9431 | వెన్నమనేని(జూకంటి) రేష్మ D/o రాంచందర్‌రావు | హైదరాబాద్ |
| 9432 | మారినేని రోహిత్ S/o వెంకటేశ్వర రావు | హైదరాబాద్ |
| 9433 | బల్మూరి వంశీ కృష్ణ S/o నర్సింగరావు | మంచిర్యాల |
| 9434 | వెలిచాల సుమంత్ రావు S/o వెంకటరామారావు | కరీంనగర్ |
| 9435 | చింతపట్ల వెంకటేశ్వర రావు తిరుమలరావు | హైదరాబాద్ |
| 9436 | చీటి క్రాంతి స్వరుప్ S/o రవీందర్ రావు | హైదరాబాద్ |
| 9437 | చీటి మధుబాల W/o క్రాంతి స్వరూప్ | హైదరాబాద్ |
| 9438 | పర్వతనేని నాగేందర్ రావు S/o విఠల్ రావు | హైదరాబాద్ |
| 9439 | పర్వతనేని రాహుల్ కుమార్ S/o నాగేందర్‌రావు | హైదరాబాద్ |
| 9440 | పర్వతనేని సాకేత W/o రాహుల్ కుమార్ | హైదరాబాద్ |
| 9441 | కచ్చవరపు చందర్ రావు S/o కిష్టయ్య | సూర్యాపేట్ |
| 9442 | కదరి ప్రవీణ్ రావు S/o సత్యనారాయణ రావు | జగిత్యాల |
| 9443 | వొద్దినేని శరత్ చందర్ S/o గంగారావు | జగిత్యాల |
| 9444 | వక్రాల సురేష్ రావు S/o భూమారావు | జగిత్యాల |
| 9445 | వక్రాల సంధ్య W/o సురేష్ రావు | జగిత్యాల |
| 9446 | అయిల్నేని రత్నాకర్ రావు S/o కిషన్ రావు | జగిత్యాల |
| 9447 | సందెల మల్హల్ రావు S/o లింగా రావు | జగిత్యాల |
| 9448 | మిట్టపల్లి రాజేందర్ రావు S/o ఆనందరావు | జగిత్యాల |
| 9449 | అయిల్నేని అజయ్ రావు S/o ప్రభాకర్ రావు | జగిత్యాల |

చిరుదరహాసంతో చురకలు వేసే వాక్పటిమతో చూపరులను కట్టిపడేసే చతురత కలిగిన,

చక్రవర్తియైన రైతుబాంధవుడు, చంద్రశేఖరుడు నిండు నూరేళ్ళు వర్థిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ

ప్రియతమ ముఖ్యమంత్రి **శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి**



## జన్మదిన శుభాకాంక్షలతో....





## కార్యవర్గ సభ్యులు

## ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్

# AYATI
JUNIOR COLLEGE

College Code : 59203

An Initiative By IIT Alumni

Recognised by Board of Intermediate, T.S

Courses Offered :
MPC (JEE Mains & Advanced)
BiPC (NEET & AIIMS)
MEC (CLAT, CA, CS ,CMA foundation)

## IIT & NEET CAMPUS

Day Scholar | Semi Residential | Residential

A/C Campus - Separate Campus for Boys & Girls

# AT KOMPALLY
# (BEHIND CINE PLANET)

Courses Offered : MPC (JEE Mains & Adv.)
BiPC (NEET-AIIMS)



## Integrated Training Programs

(Exclusively for Intermediate 1st & 2nd Year)

**Engineering / Architecture / Design**
State Board + JEE Mains & Advanced

**Medical Stream**
State Board + NEET / AIIMS

**Other Competitive Exams**
EAMCET / BITSAT & Other Deemed Universities



**Kiran Jupally**
M.Tech, (IIT, Delhi)
Director



**Santosh Deverneni**
MBA University of Akron, USA
Director

## OUR FACILITIES



A/c Campus



CC Cameras



Library



Science Labs



Computer Lab



Yoga Class



Indoor Games



Digital Class Rooms




#172, Mayukha Properties,
Behind Cine Planet,
Jayabhery Colony,
KOMPALLY, Hyderabad - 14

www.ayatijuniorcolleges.com

ayatijuniorcolleges@gmail.com

## ADMISSIONS ARE IN PROGRESS

9494 150 108, 9494 160 108




RNI NO. APTEL/2002/8960

PRINTED MATTER

If Undelivered Please Return to :
VELAMA VAIJAYANTHI
ALL INDIA VELAMA ASSOCIATION
3-6-432, Himayathnagar,
Hyderabad - 500 029
Ph : 040-2763 7694